వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 07 జూన్, 2025 16 పేజీలు







నేడే బక్రీద్ పండుగ

# త్యాగానికి ప్రతీక బక్రీద్

2 లో..

**ముస్లింల ప్రధాన పండగలు రెండు ఒకటి రంజాన్ రెండవది బక్రీద్. ఈ పండుగకు ఈద్‌ఉల్‌అజహా, ఈదుజ్జహా, లేక బక్రీద్ అని కూడా అంటారు. ఇస్లామ్ క్యాలెండర్ ప్రకారం 12వ నెల జిల్ హజ్ 10వ తేదీన బక్రీద్ పండుగను ముస్లింలు జరుపుకుంటారు. ఇస్లాం మతంలోని ఐదు ప్రధాన సూత్రాలలో ఒకటైన హజ్ తీర్థయాత్రను ఈనెలలో ముస్లింలు చేయవలసి ఉంటుంది.**

ఈ మాసం ప్రారంభంలోనే ముస్లిం ప్రజలు భక్తి ప్రవత్తులతో హజ్ తీర్థయాత్రకు బయలుదేరతారు... బక్రీద్ పండగను ఎందుకు జరుపుకుంటారు..? హజ్ యాత్ర కొరకు అరబ్ దేశమైన సౌదీ అరేబియాలోని మక్కా నగరానికి చేరుకుని మసీద్ లో ఉన్న కాబా చుట్టూ ఏడు ప్రదక్షిణలు చేసి అక్కడ ప్రార్థనలు చేస్తారు. ఈ మసీద్ కాబా గృహం చుట్టూ ఉంది. ప్రపంచంలోని ముస్లింలందరూ కాబా వైపు తిరిగి నమాజ్ ( ప్రార్థనలు ) చేస్తారు. దీనినే ఖిబ్లా అని కూడా అంటారు. హజ్ తీర్థయాత్రకు వెళ్ళినవారు మక్కా నుండి మదీనా (ముహమ్మద్ ప్రవక్త గోరీ ఉన్ననగరం) ను సందర్శిస్తారు. అల్లాహ్ ఆదేశానుసారం ఇబ్రహీం తన ఏకైక పుత్రుడైన ఇస్మాయిల్‌ను బలి ఇవ్వడానికి సిద్ధమోతాడు. ఆ సంప్రదాయాన్ని స్మరిస్తూ ముస్లింలు ఈ బక్రీద్ పండుగను జరుపుకుంటారు.

**ములుగు బ్యూరో, ప్రభాతవార్త**

## బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో..

# ఆడెల్లు హతం..

- మొయిలారపు అడేల్లు ఆలియాస్ భాస్కర్ మృతి
- నిన్న కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్..
- నేడు రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆడెల్లు..

2 లో..





ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త : చత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ నేషనల్ పార్క్ దండకారణ్యంలో బుధవారం రాత్రి నుండి మావోయి స్టులకు, పోలీ సులకు మధ్య వరుసగా ఎదురుకాల్పులు జరుగుతూనే ఉన్నాయి. గురువారం మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు టెంటు లక్ష్మీనర్సింహాచలం అలియాస్ సుధాకర్ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందగా, 24గంటలు గడవకముందే నేషనల్ అటవి ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొమురం భీం జిల్లా మంచిర్యాల ఏరియా కమిటీ కార్యదర్శి మైలారపు ఆడెల్లు అలియాస్ భాస్కర్ మరణించినట్లుగా పోలీస్ వర్గాలు శుక్రవారం వెల్లడించాయి.

## మంగపేట మండలంలో

# వసూలు రాజాలు



- ఒక్కో ఇంటికి 2వేల నుండి 70వేల వరకు?
- డబ్బులు ఇస్తేనే ఇందిరమ్మ ఇల్లు వస్తాయని బెదిరింపులు
- ఇందిరమ్మ ఇళ్లలో నాయకుల ఇష్టారాజ్యం

2 లో..

మంగపేట జూన్6, ప్రబాతవార్త : తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ పేదవాని కల సొంత ఇల్లు ఉండాలనేది, వారి కళను సాకారం చేసేదిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంటే స్థానిక నాయకులు ప్రతిష్మాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని నిరుపేదల వద్ద నుండి బలవంతంగా డబ్బులు వసూళ్ళు చేస్తూ ఆపధకాన్ని నీరు కారుస్తున్నారు.

వార్త దినపత్రికకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అక్షరమే ఆయుధంగా ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ అనేక కథనాలతో సామాన్య ప్రజల పక్షాన ఉంటున్న వార్త జాతీయ తెలుగు దినపత్రిక 29వ వార్షికోత్సవం సందర్భంగా మిత్రులకు, శ్రేయోభిలాషులకు యాజమాన్యానికి, పాత్రికేయులకు మా యొక్క హార్థిక శుభాకాంక్షలు

చెన్నారావుపేట మండల ప్రజలు

చెన్నారావుపేట మండలం, వరంగల్ జిల్లా

# మంగపేట మండలంలో వసూలు రాజాలు

## ఒక్కో ఇంటికి 2వేల నుండి 70వేల వరకు?

## డబ్బులు ఇస్తేనే ఇందిరమ్మ ఇల్లు వస్తాయని బెదిరింపులు

## ఇందిరమ్మ ఇళ్ళలో నాయకుల ఇష్టారాజ్యం

**మంగపేట జూన్6, ప్రబాతవార్త :** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ పేదవాని కల సొంత ఇల్లు ఉండాలనేది, వారి కళను సాకారం చేసేదిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంటే స్థానిక నాయకులు ప్రతిష్మాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని నిరుపేదల వద్ద నుండి బలవంతంగా డబ్బులు వసూళ్ళు చేస్తూ ఆపధకాన్ని నీరు కారుస్తున్నారు. ఇదంతా స్థానిక మంత్రి, జిల్లా నాయకులు, ప్రభుత్వంపై ప్రభావం చూపనుంది. మంగపేట మండలంలో ఎక్కడ చూసినా, ఏగ్రామంలో చూసినా ఇదే పరిస్థితి నెలకొంది. ఇందిరమ్మ ఇళ్ళ జాబితాలో పేరు వచ్చిందా అయితే రూపాయలు 2వేల నుండి 70వేల వరకు ఇవ్వాలని స్థానిక అధికార పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.
ఇందిరమ్మ ఇల్లు కావాలా అయితే డబ్బులు ఇవ్వాల్సిందే అంటున్నారు కొందరు అధికార పార్టీ నాయకులు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం ఏదైనా మాకు డబ్బులు ఇవ్వాల్సిందే ఇస్తేనే ఇందిరమ్మ ఇల్లు వస్తాయని లేకుంటే మీపేరు జాబితాలో లేకుండా చేస్తామంటున్నారని బెదిరింపులకు దిగుతున్నారని లబ్ధిదారులు వాపోతున్నారు. మంగపేట మండలంలో ఒక ప్రముఖ నాయకుడు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో వారు డబ్బులు వసూళ్ళు చేయలేదా మనకీ ఖర్చులు ఉంటాయిగా అంటున్నారని వారే ఈవిధంగా మిగతా వారు ఏవిధంగా ఉంటారో అర్ధమవుతుందని బాదితులు తెలుపుతున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీని బలోపేతం చేయాలని తమ నాయకులకు మంచి పేరు తేవాలని చూస్తారు. మంగపేట మండలంలో మాత్రం దానికి విరుద్ధంగా ఉంది ఇక్కడి కొందరి నాయకుల పరిస్థితి. పార్టీ పరువు పోయినా పర్వాలేదు మాకు మాత్రం డబ్బులు కావాలంటున్నారు. దేశ వ్యాప్తంగా మంత్రి సీతక్క చేస్తున్న సేవను, ఆమె పని తనాన్ని, పేరు చెప్పుకుంటుంటే ఇక్కడి నాయకులకు మాత్రం ఆమెను, పార్టీని బదనాం చేసేపనిలో ఉన్నారు. గతంలో మంత్రి కుమారుడు సూర్య స్వయంగా మంగపేటకు వచ్చి మండలంలో పార్టీ కార్యకర్తలను, నాయకులను పిలిచి సమావేశం ఏర్పాటు చేసి బహిరంగంగా హెచ్చరించారు. మంత్రిని, పార్టీని బదనాం చేయవద్దని చేస్తే చర్యలుంటాయని హెచ్చరించారు. అయినా అది వారికి ఎక్క లేదు. ఉండటానికి ఇల్లు లేక, కట్టుకునే స్తోమత లేకనే ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలని ఎంతో కొంత అప్పు చేయాల్సి వస్తుందని ప్రభుత్వం ఇచ్చే డబ్బులతో ఇల్లు పూర్తి కాదని ఎక్కడా రూపాయి పుట్టడం లేదని, గత రెండు, మూడు సంవత్సరాలుగా వ్యవసాయంలో నష్టాలే మిగులుతున్నాయని ఇప్పటికే అప్పుల పాలయ్యామని ఇప్పుడు ఇల్లు ఇప్పిస్తామని నాయకులు డబ్బులు అడుగుతున్నారని సాయం చేసేవాడే నాయకుడు పేదల దగ్గర డబ్బులు తీసుకునే వాడు నాయకుడా అని ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాయకులకు కొందరికి డబ్బులు ఇచ్చిన ఆధారాలు ఉన్నాయని వాటిని నేరుగా మంత్రి సీతక్కకు అందిస్తామని అప్పుడే వసూళ్ళు చేసే నాయకులకు బుద్ధి వస్తుందని వారు మంత్రిని కలువడానికి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే జాబితాల్లో పేర్లు వచ్చి ఉన్న వారిని నాయకులు నిత్యం డబ్బులు ఇవ్వాలని అడుగుతున్నారని డబ్బులు ఇవ్వకుంటే జాబితాలో పేర్లు ఉండవని బెదిరిస్తున్నారని బాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రభుత్వ పథకాలు పేదలకు చేరాలంటే డబ్బులు ఇవాల్సిందేనా?

ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేరవేర్చే విధంగా పేదలకు పథకాలను అమలు చేస్తుంటే క్షేత్ర స్థాయిలో అవి పేదలకు ఎంత వరకు అందుతున్నాయి అనేది ప్రశ్నార్ధకం. ప్రభుత్వ ఫలాలు అందాలంటే డబ్బులు చెల్లించాల్సిందేనా ఇది పై నాయకులకు తెలియదా అంటే అదీ ప్రశ్నార్ధకమే ఎన్నికల సమయంలో కాళ్ళా ఎల్లా పడి గ్రామాల్లో తిరిగి మాపార్టీకి ఓట్లు వేయండని మా నాయకులను గెలిపించాలని ప్రాధేయ పడిన నాయకులు నేడు డబ్బులు డిమాండ్ చేస్తుంటే ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు. నేరుగా మంత్రిని కలవాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ప్రభుత్వ పథకాలకు డబ్బులు వసూళ్ళు చేసే వాళ్ళపై మంత్రి సీతక్క చర్యలు తీసుకుంటుందా లేక వేసి చూసే ధోరని అవలంభిస్తుందో చూడాలి. ఇప్పటికే మంగపేట మండలంలో పార్టీలో చాపక్రింద నీరులా వ్యతిరేకత మొదలైంది. అధికారంలో ఉండి సంవత్సరానికే వ్యతిరేకత మొదలైందంటే ఇక్కడి నాయకుల పరిస్థితి ఎలా ఉందో అర్ధమవుతుంది. ఇప్పటికైనా మంత్రి సీతక్క మంగపేట మండలంపై దృష్టి సారించాలని పార్టీ కార్యకర్తలు, నాయకులు కోరుతున్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్

# నేడే బక్రీద్ పండుగ

**పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త:** ముస్లింల ప్రధాన పండగలు రెండు ఒకటి రంజాన్ రెండవది బక్రీద్. ఈ పండుగకు ఈద్‌ఉల్‌అజహా, ఈదుజ్జుహా, లేక బక్రీద్ అని కూడా అంటారు. ఇస్లామ్ క్యాలెండర్ ప్రకారం 12వ నెల జిల్ హాజ్ 10వ తేదీన బక్రీద్ పండుగను ముస్లింలు జరుపుకుంటారు. ఇస్లాం మతంలోని ఐదు ప్రధాన సూత్రాలలో ఒకటైన హాజ్ తీర్థయాత్రను ఈనెలలో ముస్లింలు చేయవలసి ఉంటుంది. ఈ మాసం ప్రారంభంలోనే ముస్లిం ప్రజలు భక్తి ప్రవత్తులతో హాజ్ తీర్థయాత్రకు బయలుదేరతారు... బక్రీద్ పండగను ఎందుకు జరుపుకుంటారు..?హాజ్ యాత్ర కొరకు అరబ్ దేశమైన సౌదీ అరేబియాలోని మక్కా నగరానికి చేరుకుని మసీద్ లో ఉన్న కాబా చుట్టూ ఏడు ప్రదక్షిణలు చేసి అక్కడ ప్రార్థనలు చేస్తారు. ఈ మసీద్ కాబా గృహం చుట్టూ ఉంది. ప్రపంచంలోని ముస్లింలందరూ కాబా వైపు తిరిగి నమాజ్ ( ప్రార్థనలు ) చేస్తారు. దీనినే ఖిబ్లా అని కూడా అంటారు. హాజ్ తీర్థయాత్రకు వెళ్ళినవారు మక్కా నుండి మదీనా (ముహమ్మద్ ప్రవక్త గోరీ ఉన్ననగరం) ను సందర్శిస్తారు. అల్లాహ్ ఆదేశానుసారం ఇబ్రహీం తన ఏకైక పుత్రుడైన ఇస్మాయిల్‌ను బలి ఇవ్వడానికి సిద్ధమోతాడు. ఆ సంప్రదాయాన్ని స్మరిస్తూ ముస్లింలు ఈ బక్రీద్ పండుగను జరుపుకుంటారు.హిజ్రీ అంటే ఏమిటి..?బక్రీద్ అంటే బకర్ ఈద్ అని అర్థం. బకర్ అంటే జంతువని, ఈద్ అంటే పండుగని అర్థాలు ఉన్నాయి. జంతువును ఖుర్బాని ( దానం ) ఇచ్చే పండుగ కాబట్టి దీనిని ఈదుల్ ఖుర్బాని అని కూడా అంటారు. మహ్మదీయులు సంవత్సరాన్ని హిజ్రీ అనే పేరుతో పిలుసుకుంటారు. హిజ్రీ అంటే వలసపోవడం అని అర్థం. మహ్మద్ ప్రవక్త మక్కా నుండి మదీనాకు తరలివెళ్లడాన్ని హిజ్రీగా పేర్కొంటారు. ప్రతి ముస్లిం తన జీవిత కాలంలో ఒక్కసారైనా హాజ్ యాత్ర చేయాలన్నది ఇస్లాం మత సూత్రాలలో ఇదొకటి. త్యాగనిరతితోపాటు మనోవాంఛ, స్వార్థం, అసూయ, రాగద్వేషాలను కూడా విడిచిపెట్టి మానవతను వెదజల్లాలన్నదే బక్రీద్ పండుగలోని ప్రధాన పరమార్థం దాగిఉంది.ఖురాన్ ఏం చెబుతోంది..?ఖురాన్ ప్రకారం.. భూమిపైకి అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఇబ్రహీం ఒకరు. ఆయన మక్కా పట్టణాన్ని నిర్మించి నివాస యోగ్యంగా మార్చారు. అల్లా ఆరాధన కోసం కాబా అనే ప్రార్థనా మందిరాన్ని కూడా నిర్మించి దైవ ప్రవక్తగా ఆయన పేరుపొందాడు. ఇబ్రహీం తనకు లేకలేక పుట్టిన బిడ్డకు ఇస్మాయిల్ అని పేరు పెట్టాడు. ఓ రోజు ఇస్మాయిల్ మెడపై కత్తిపెట్టి కోస్తున్నట్టు ఇబ్రహీం కలగన్నాడు. అల్లాహ్ ఖుర్భాని కోరుతున్నాడమోనని ఓ ఒంటెను బలిస్తాడు. అయినా, మళ్లీ అదే కల రావడంతో తన కుమారుడినే బలిదానం కోరుకుంటున్నారని భావించిన ఇస్మాయిల్ సిద్ధపడ్డాడు. ఇస్మాయిల్ మెడపై కత్తి పెట్టి జుబాహ్‌కు ఇబ్రహీం ఉద్యుక్తుడవుతుండగా అతని త్యాగానికి మెచ్చిన అల్లాహ్ దీనికి బదులుగా ఓ జీవాన్ని బలివ్వాలని జిబ్రాయిల్ అనే దూత ద్వారా కోరతాడు. అప్పటి నుంచే బక్రీద్ రోజున ఖుర్బాని ఇవ్వడం ఆనవాయితీగా వస్తుందని ముస్లిం భావిస్తున్నారు. ఖుర్బాని పరమార్థం ఏమిటి..?ఖుర్బాని అంటే పేదలకు మాంసాన్ని దానం ఇవ్వడం, త్యాగం అనే అర్థాలు ఉన్నాయి. ఖుర్బాని అంటే సాన్నిధ్యం, సామీప్యం, సమర్పణ, త్యాగం అని కూడా అర్థం. అంటే దైవ సాన్నిధ్యాన్ని పొందడం. దైవానికి సమర్పించడం. దైవం కోసం త్యాగం చేయడం అని భావం. అయితే, ఖుర్బాని ద్వారా రక్త మాంసాలు సమర్పించడం కాదని, రక్తం, ఇవి అల్లాకు చేరవని, భక్తి, పారాయణత హృదయంలో జనించే త్యాగభావం, భయభక్తులు మాత్రమే ఆయనకు చేరుతాయని ముస్లింల భావన. అంతే కాదు.. ప్రాణత్యాగానికైనా వెనుకాడ డని ఇదే ఖుర్బాని పరమార్థమని ముస్లిం పెద్దలు కొందరు అంటారు. మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగం పేదల ప్రజలకు, రెండో భాగం తమ బంధువులకు, మరో భాగం తన కుటుంబం కోసం వినియోగిస్తారు. ఖుర్బానిగా కోడిపుంజును ఇవ్వరాదు ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సోదరులు బక్రీద్ రోజున ఖుర్బాని ఇస్తారు. జిల్ హాజ్ నెల 11, 12 రోజుల్లో కూడా కొన్ని చోట్ల ఖుర్భాని ఇస్తూనే ఉంటారని తెలుస్తుంది. ఖుర్బానిగా సమర్పించే జంతువులకు అవయవలోపంలేని, ఆరోగ్యకర మైనవిగా ఉండాలి. ఒంటె, మేక లేదా గొర్రెను దైవమార్గంలో సమర్పించా లి. స్థోమత కలిగిన ప్రతి ముస్లిం దీనిని విధిగా ఆచరించాలి. అల్లా నియమ నిబంధనల ప్రకారం ఖుర్బానిగా కోడిపుంజును ఇవ్వరాదు. ఐదేళ్ల వయసు పై బడిన ఒంటె, రెండేళ్ల పై బడిన ఎద్దు, కనీసం ఏడాది వయసున్న మేక, గొర్రెలను బలి ఇవ్వాలి. ఖుర్భాని చేసే వ్యక్తీ వడ్డీతో కూడిన అప్పులు ఇవ్వడం, తీసుకోవడం చేయరాదు. ఈ నియమాలను తప్పక పాటిస్తారు.బక్రీద్ పండగ రోజున మటన్ మాత్రమే...బక్రీద్ పండుగ సందర్భంగా మటన్ బిర్యానీ, మటన్ కుర్మా, మటన్ కీమా, షీర్ కుర్మా, కీర్ లాంటి వంటకాలను తయారు చేస్తారు. ఇతరత్రా వంటకాలు చేస్తారు. మృతి చెందిన వారి సమాధులను దర్శిస్తారు. అన్ని గుణాల్లోనూ దానగుణమే ఉత్తమోత్తమమైనది. ఆకలి అనేది అందరి సమానమైనది కాబట్టి ఈ పండగకు నిరుపేద కుటుంబాలకు శక్త్యనుసారంగా దానధర్మాలు చేస్తూ కొంత కొంత మందికైన ఆకలి తీర్చగాలిగాం అని సంతృప్తి చెందుతారు. ధర్మం అంటే దానగుణం ముడిపడి ఉన్నదే మానవ ధర్మం. మతం ఏదైనా మానవత్వం గొప్పది.

# బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో.. ఆడెల్లు హతం..

## మొయిలారపు అడేళ్లు ఆలియాస్ భాస్కర్ మృతి

## నిన్న కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్..

## నేడు రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆడెల్లు..

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త :** చత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ నేషనల్ పార్క్ దండకారణ్యంలో బుదవారం రాత్రి నుండి మావోయిస్టులకు, పోలీసులకు మధ్య వరుసగా ఎదురుకాల్పులు జరుగుతూనే ఉన్నాయి. గురువారం మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు టెంటు లక్ష్మినర్సింహాచలం అలియాస్ సుధాకర్ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందగా, 24గంటలు గడవకముందే నేషనల్ అటవి ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొమురం భీం జిల్లా మంచిర్యాల ఏరియా కమిటీ కార్యదర్శి మైలారపు ఆడెల్లు అలియాస్ భాస్కర్ మరణించినట్లుగా పోలీస్ వర్గాలు శుక్రవారం వెల్లడించాయి. బీజాపూర్ దండకారణ్యంలో ఏం జరుగుతుందో..? ఏం జరగబోతుందో నన్న భయంతో ఆదివాసీ ప్రజలు చిగురుటాకుల్లా వణికిపోతున్నారు. పోలీస్ స్పెషల్ పార్టీ బలగాలు వందల సంఖ్యలో దండాకరణ్యాన్ని జల్లెడ పడుతునే ఉన్నాయి. ఆదిలాబాద్ జిల్లా బోద్ మండలం కోచ్చర్లకు చెందిన ఆడెల్లు 1995 ప్రాంతంలో పిపుల్స్ వార్ పార్టీకి ఆకర్షితుడై అటువైపుగా అడుగులు వేసారు. ఉత్తర తెలంగాణ ప్రాంతంలోని ఆడెల్లు మైలరాపు భాస్కర్ చాలా కాలంగా పనిచేసారు. పోలీసులు చుట్టుముట్టిన



ప్రతి సారి అనేకమార్లు ఆడెల్లు ఎదురుకాల్పుల నుండి తప్పించుకున్నారు. ప్రాణహిత నది పరివాహక ప్రాంతం మీదుగా పాత ఆదిలాబాద్ జిల్లా తూర్ప అటవి ప్రాంతంలో మావోయిస్టు పార్టీని బలోపేతం చేసారు. పార్టీ పున:నిర్మాణం కోసం ఆడెల్లు ఆ ప్రాంతం నుండి సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియా, పెద్దపల్లి, హుజురాబాద్, హుస్నాబాద్, కరీంనగర్, ఎటూర్ నాగారం ప్రాంతాలలో పార్టీ బలోపేతానికి ఆడెల్లు విస్తృతంగా పర్యటించారు. ఉత్తర తెలంగాణ ప్రాంతంలో మావోయిస్టు పార్టీకి రోజు రోజుకు ఉనికి కష్టసాధ్యం కావడంతో, రిక్రూట్‌మెంట్ చాలా మేరకు తగ్గిపోయింది. ఈ ప్రాంతంలో సంచరించి, పలు సమస్యలపై దృష్టి సారించి, పార్టీని బలోపేతం చేయడానికి ఆడెల్లు కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్, బడె దామోదర్ అలియాస్ చొక్కారావు ఈ ప్రాంతంపై ఒక దశలో దృష్టి సారించారు. ఇటీవల ఆరు మాసాలుగా తెలంగాణ ప్రాంత ఇంటలిజెన్స్ అధికారుల సూచనల మేరకు రాష్ట్ర పోలీస్ యంత్రాంగం రాష్ట్ర సరిహద్దులపై గట్టినిఘా పెట్టడంతో ఈ ప్రాంతంలో పార్టీ మనుగడకు ఆదిలోనే హంసపాదు ఎదురైంది. ఆడెల్లును కదలికలపై గట్టి నిఘా పెట్టడంతో తూర్పు జిల్లాలలో పార్టీ కనుమరుగవుతుందని పోలీసులు గమనించి, ప్రాణహిత నది ప్రాంతం దాటితే పక్కా సమాచారంతో ఆ వెంటనే పోలీస్ బలగాలు కుంబింగ్ నిర్వహించేవారు. పలుమార్లు ప్రాణాలతో తప్పించుకుని బయటపడ్డ ఆడెల్లు చత్తీస్‌ఘడ్ దండకారణ్యంలోకి వెళ్లిపోయి, అక్కడ కార్యకలాపాలు జరుపుతున్నట్లు పోలీస్ వర్గాలు పేర్కొంటున్నాయి. 2020 ప్రాంతంలో ఆదిలాబాద్ జిల్లా తిర్యానీ అటవి ప్రాంతంలో ఆడెల్లుతో పాటు మావోయిస్టు పార్టీ కొందరు ముఖ్య నాయకులు అక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పోలీస్ ఇంటలిజెన్స్ వర్గాలకు సమాచారం అందడంతో భద్రత బలగాలు తిర్యానీ అటవీ ప్రాంతాన్ని చుట్టుముట్టడంతో ఆ సారి తప్పించుకున్న ఆడెల్లు. తెలంగాణలోకి అడుగు పెట్టడానికి వెనుకడుగు వేసినట్లు తెలిసింది. మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా ప్రాణహిత పరివాహక ప్రాంతంలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టుల ఏరివేత కోసం ప్రత్యేకంగా పోలీస్ కోబ్రా బలగాలు సరిహద్దు అడవుల్లో జల్లెడ పడుతున్న ఈ క్రమంలో ఎన్‌కౌంటర్ జరిగింది. అప్పటి వరకు మైలారాపు ఆడెల్లు మహారాష్ట్ర, తెలంగాణ, చత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లోని ఇందిరావతి నది తీరంలోనే అనేక సంఘటనలు జరిగాయి. ఆనాడు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆడెల్లు మృతి చెందినట్లు పోలీసులు భావించిన మృతదేహాల గుర్తింపులు ఆడెల్లు మృతుల్లో లేరన్న విషయం తెలుసుకున్న పోలీస్ యంత్రాంగం ఆనాటి నుండి ఆడెల్లుపై పోలీస్ బలగాలు ప్రత్యేక దృష్టి సారించాయి. తెలంగాణ ప్రాంత సరిహద్దులు మహారాష్ట్ర గడ్చిరోలి, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి, ఎటూర్ నాగారం సరిహద్దు ప్రాంతాలలో తెలంగాణ మావోయిస్టు రాష్ట్ర కమిటీ కొన్ని ప్రాంతాలను కార్యకలాపాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. అప్పటి నుండి కర్రగుట్టల సమీపంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడెదామోదర్ అలియాస్ చొక్కారావు ఒక రహస్య ప్రాంతంలో షెల్టర్ తీసుకున్న సమాచారం అందుకున్న పోలీస్ బలగాలు భారీ ఎత్తున చుట్టుముట్టడంతో అక్కడి నుండి తప్పించుకున్న మైలారపు ఆడెల్లు ఇంత వరకు పోలీసుల కంటపడలేదు. నేషనల్ పార్క్ అటవి ప్రాంతంలో సంచరిస్తున్నారన్న సమాచారంతో పోలీస్ బలగాలు వెంటాడి మట్టుపెట్టినట్లు తెలుస్తుంది. ఏదిఏమైనప్పటికి చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని వేలాది కిలోమీటర్ల దండకారణ్యంలో సంవత్సర కాలంగా మావోయిస్టులకు దెబ్బమీద దెబ్బ కోలుకోలేని విధంగా ఇప్పటికే కేంద్ర కమిటీ నాయకులు, రాష్ట్ర కమిటీ నాయకులతో పాటు జోనల్ నాయకులు, వందమందికిపైగా మావోయిస్టు నాయకులు ఆపరేషన్ కగార్‌లో అసువులు భాయడంతో పార్టీ మనుగడ ప్రాశ్నార్థకంగా మిగిలిపోతుంది.

# సర్కారు సన్న బియ్యం ఇబ్బందులు


**రేషన్ షాపుల వద్ద బారులు తీరిన తెల్ల రేషన్ కార్డ్ హోల్డర్స్**

**మూడు నెలల రేషన్ ఒకేసారి ఇవ్వడంతో రేషన్ డీలర్ల అవస్థలు**

*జూన్ 6, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

గత రెండు నెలల క్రితం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం తెల్ల రేషన్ కార్డు హోల్డర్స్ కి సంతోషాన్ని కలిగిస్తున్న విషయం తెలిసిందే. అయితే రాబోయే ప్రకృతి వైపరీత్యాలు, వర్షాలు కారణంగా ప్రభుత్వం ఇదే నెలలో మూడు నెలల రేషన్ ఒకేసారి ఇస్తామని ప్రకటించింది. దానికి అనుగుణంగా సన్న బియ్యం ప్రతి తెల్ల రేషన్ కార్డు హోల్డర్ కి ఒక్కొక్క వ్యక్తికి మూడు నెలలకు 18 కిలోల చొప్పున కుటుంబంలో ఎంత మంది ఉంటే అంతమందికి రేషన్ అందించడం జరుగుతుంది. కానీ విషయం ఏమిటంటే అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు కేంద్ర ప్రభుత్వం కి సంబంధించిన రేషన్ డేటాను ఎంట్రీ చేయడం కోసం ఒక్కొక్క రేషన్ కార్డు ను మూడు నెలల కు సంబంధించిన డాటాను కంప్యూటర్లో ఎంట్రీ చేయడం కోసం 10 నుండి 15 నిమిషాలు సమయం తీసుకోవడం తో ఒక రోజుకి ఒక డీలర్ షాపులో సమయం సరిపోక 30 నుండి 40 మంది వరకే రేషన్ ఇచ్చే పరిస్థితి ఏర్పడింది. దీంతో అనేకమంది తెల్ల రేషన్ కార్డు హోల్డర్లు లైన్లో నిలబడలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఒక రోజుకి ఒక్కొక్క డీలర్ షాపులో సుమారు 100 రేషన్ కార్డుల వరకు రేషన్ ఇచ్చేవారు. అయితే మూడు నెలల రేషన్ ఒకేసారి ఇవ్వడంతో కంప్యూటర్ లో ఎంట్రీ చేయడం కోసం ఒక్కొక్క రేషన్ కార్డు నెంబర్ను ఆరుసార్లు ఎంట్రీ చేయడం వలన రేషన్ డీలర్లు అనేక ఇబ్బందుల కు గురవుతున్నారు. గతంలో ఒక కార్డుకి రెండు నుంచి మూడు నిమిషాలు అయ్యేది. కానీ ఇప్పుడు 10 నుంచి 15 నిమిషాల వరకు పట్టడంతో డీలర్ల ఇబ్బందులు చెప్పలేని విధంగా మారింది. అటు డీలర్లు ఇటు తెల్ల రేషన్ కార్డు హోల్డర్లకి చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కంప్యూటర్ ఇబ్బందులు ఇదేవిధంగా ఉంటే తెల్ల రేషన్ కార్డు హోల్డర్స్ అందరికీ రేషన్ ఇచ్చేటప్పటికి వచ్చే నెల వరకు కొనసాగి రేషన్ డీలర్లకు అనేక ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉంది. కాబట్టి ప్రభుత్వం గతంలో లాగే ఒక కార్డుకి ఒకసారి ఎంట్రీ చేసే విధంగా సాఫ్ట్వేర్ అందుబాటులోకి తేవాలని అటు డీలర్లు, ఇటు తెల్ల రేషన్ కార్డు హోల్డర్లు కోరుతున్నారు.






# బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ ఎంపీ డా.కడియం

**కాత్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ..**

**అల్లా దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి..**

*ప్రభాతవార్త సుబేదారి:*



వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముస్లిం సోదర, సోదరీమణులకు ఈద్ ఉల్ అధా (బక్రీద్ )పండుగ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలన్నారు. "దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ.. ఈ పండుగ జరుపుకొంటారన్నారు. భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ పండుగ సోదర భావం, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుంది" అని అన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలషించారు. అల్లా దయతో ప్రజలు సుబిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పేర్కొన్నారు.

# పరకాలలో కాషాయ జండా ఎగరవేస్తాం

**ప్రజల పక్షాన నిలపడేది బిజెపి పార్టీ**

**స్థానిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా బిజెపి కార్యకర్తలు పని చేయాలి.**

**బీజేపి నేతలు కాళీ ప్రసాద్ రావు,సంతోష్ కుమార్.**

*పరకాల జూన్ 6( ప్రభాత వార్త)*

స్థానిక ఎన్నికలలో పరకాలలో కాషాయ జెండా ఎగురవేస్తామని బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ లు పిలుపునిచ్చారు. పరకాల పట్టణ బిజెపి కార్యాలయంలో శుక్రవారం పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పరకాల పట్టణ తొలి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. తొలుత పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు జెండా ఆవిష్కరించగా డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, జిల్లా నాయకులు కూతురు రాజు జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని నిర్వహించారు. కార్యవర్గ సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో డాక్టర్ కాళి ప్రసాద్ రావు, డాక్టర్ సంతోష్ కుమార్ లు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బిజెపి పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి స్థానిక సంస్థలలో బిజెపి పార్టీ విజయం సాధించే దిశగా నూతన కార్యవర్గం పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇచ్చి నెరవేర్చలేదని పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణ సెంటిమెంట్ తో తెలంగాణలో పది సంవత్సరాలు బిఆర్ఎస్ తెలంగాణను ఆర్థికంగా దెబ్బతీసిందని అన్నారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వక్రీకరిస్తున్నారని నిజానికి కేంద్ర ప్రభుత్వం ప్రతి రాష్ట్రానికి జాతీయ రహదారులు, రైల్వేలు, ప్రజా సంక్షేమ పథకాలు ఎన్నో ఇచ్చి రాష్ట్ర అభివృద్ధి పరుస్తున్న విషయం ఒక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తెలుస్తలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఉచిత బస్ తప్ప ఏమి చేయలేదని ఎద్దేవా చేశారు. సరస్వతి పుష్కరాలను కాంగ్రెస్ ప్రభుత్వం అపహాస్యం చేశారని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం గెలవదనే భయంతో ఎన్నికలను దాటవేస్తున్నారని విమర్శించారు. బిజెపి ప్రజల సమస్యలను బయటకు తీసుకువచ్చి ప్రజల పక్షాన నిలబడుతుందని దేశంలోని ప్రతి ఒక కుటుంబానికి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, దేశంలో టెర్రరిజాన్ని రూపుమాపిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ అని అభివర్ణించారు. పరకాలలో ఏమి సంబంధం లేని వ్యక్తి ఎమ్మెల్యేగా గెలిచి అభివృద్ధి పనులు చేయడం లేదని 100 పడకల హాస్పిటల్ నిర్మాణం నత్తనడక నడుస్తుందని అన్నారు. పాత ఎమ్మెల్యే చుట్టూ ఉండి పరకాలకు అన్యాయం చేసిన వ్యక్తులే నేడు ఎమ్మెల్యే చుట్టు ఉన్నారని పరకాల అభివృద్ధి చెందాలంటే ఒక బీజేపీతోనే సాధ్యమని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థలలో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్,పిఎసిఎస్ వైస్ చైర్మన్చందుపట్ల రాజేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు దేవనూరి మేఘనాథ్, మాజీ ప్రజాప్రతినిధులు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంత్ లాల్ ,మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి,బండి రవి, దార్న నారాయణ దాసు,బిజెపి నాయకులు ఎర్ర రామన్న,మారేడుగొండ భాస్కరాచారి, దంచనాల సత్యనారాయణ, బాసని సోమరాజు, కుక్కల విజయ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, నాగేల్లి రంజిత్, పాలకుర్తి తిరుపతి, మిడిదొడ్డి నరేష్,మహిళా నాయకురాలు కుక్కల సునంద,పావుశెట్టి సునీత, పావుశెట్టి శ్రీనివాస్,బాసాని హేమలత , పచ్చిక శాంతన్ రెడ్డి, పైండ్ల రంజిత్, కానుగుల గోపీనాథ్, కోడెల లింగమూర్తి, కక్కు రాజు, ఆర్ పి సంగీత, కొక్కిరాల సంపత్ రావు, జనగాం రాజు, వీర గంటి మహేందర్, సాదు మధుకర్, దుబాసి కృష్ణ ప్రసాద్, దర్నా సునీల్, పాలకుర్తి ప్రతాప్, బిజెపి పరకాల పట్టణ కమిటీ సభ్యులు, పరకాల పోలింగ్ బూత్ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ సర్పంచ్ గొర్రె కొమురయ్య మృతి..

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలములోని ధామెర గ్రామానికి చెందిన మాజీ సర్పంచి గొర్రె కొమురయ్య 65 మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు మృతుడు ఐదు ఎండ్లు ఉపసర్పంచ్ ఐదు సంవత్సరములు సర్పంచి పదవి లో ఉండి గ్రామ అభివృద్ధి కోసం పాటు పడ్డారని గ్రామస్తులు తెలిపారు అప్పటి సమైఖ్య ఆంధ్రలో తెలుగు దేశం పార్టీలో క్రియాశీలక సభ్యులుగా ఉండి అప్పటి మంత్రి ఈనుగాల పెద్దిరెడ్డి కి నమ్మిన బంటు గా ఉండి కొమ్మిడి సుధాకర్ రెడ్డి గొలి రాజేశ్వర్ రావు బోయినిపెల్లి రామారావు గూటం జోగిరెడ్డి. ఆనందం తో కలిసి తిరిగి వారి సహాయ సహారాలతో వారి శిష్యులుగా ఉండి గ్రామపంచాయతీ నీ మంత్రి నిధులతో కట్టించి ఇండ్లు లేని నిరుపేదలకు ప్లాట్లు ఏర్పాటు చేసిన చరిత్ర కొమురయ్య ది అని వారి మృతి బాధా కరమని గ్రామస్తులు తండోపతండాలుగా వచ్చి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుంటున్నారు.. మృతునికి ముగ్గురు కుమారులు భార్య అన్నారు..

# కిడ్నాప్ కేసును 24 గంటల్లో ఛేదించిన హన్మకొండ పోలీసులు

**హన్మకొండలో కిడ్నాప్ అయిన 3 సంవత్సరాల బాలుడిని తల్లి దండ్రులకు అప్పగించిన హన్మకొండ పోలీసులు**

*జూన్ 6, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

హనుమకొండ యాదవ నగర్ కు చెందిన దంపతులు అయిన రుద్రవేణి నరేష్, జ్యోతి యాదవ నగర్ లో నివాసం ఉంటున్నారు. వారి యొక్క బాబు మూడు సంవత్సరాలు వారి ఇంటి వద్ద ఆడుకుంటుండగా అబ్బాయి యొక్క మేనమామ అయినటువంటి తాండ్ర ప్రశాంత్ అనే వ్యక్తి మంథని ముత్తారంకు చెందిన వ్యక్తి బాబుని కిడ్నాప్ చేశాడు. ఇట్టి విషయంలో హనుమకొండ హెచ్ ఓ సతీష్ కేసు నమోదు చేసి బాలుని ఆచూకీ కనుక్కొని వారి యొక్క తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది.




# గృహలక్ష్మీ లబ్ధిదారులను తొలగించి కాంగ్రెస్ నేతలకు ఇందిరమ్మ ఇండ్లు

**పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

*పరకాల జూన్ 6 (ప్రభాత వార్త)*

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గృహలక్షి ్మ పథకంలో నియోజకవర్గంలో ఎంపికైన లబ్ధిదారులను తీసేసి కాంగ్రెస్ పార్టీ అనుచరులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం ఆ పార్టీ దుశ్చర్యలకు నిదర్శనమని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.అమెరికా పర్యటనలో ఉన్న అయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ..బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ సీఎం కేసీఆర్ చొరవతో పరకాల నియోజకవర్గంలో గృహలక్షి ్మ పథకానికి 3000మంది లబ్ధిదారులను ఎంపిక చేసి,నియోజకవర్గంలో గ్రామ గ్రామానికి అధికారులు తిరిగి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేశారన్నారు.జిల్లా కలెక్టర్ల చేతులమీదుగా పంపిణీ చేసిన మంజూరు పత్రాలు ఇప్పుడు చెల్లవా అని ప్రశ్నించారు. గృహలక్షి ్మ పథకానికి ఎంపికైన లబ్ధిదారులు సొంతింటి నిర్మాణాన్ని చేపట్టి పనులు పూర్తి చేసుకున్న అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అమలు కానీ హామీలను, మోసపూరిత మాటలను నమ్మి ప్రజలు మోసపోయి ఆ పార్టీకి ఓట్లు వేయడంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ గృహలక్షి ్మ నిధులు ఆపేసిందన్నారు.



తమకు న్యాయం చేయాలని ఎన్ని సార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్న పట్టించుకోకపోవడమే కాకుండ నిధులు ఇవ్వలేదనీ, లబ్ధిదారులతో కల్సి పలుమార్లు జిల్లా కలెక్టర్లకు, ప్రభుత్వానికి విన్నపం చేశామన్నారు. స్పందన లేకపోవడంతో కోర్టును ఆశ్రయించడంతో లబ్ధిదారులకు అనుకూలంగా స్పందించిన న్యాయస్థానం,గృహలక్షి ్మ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో చేర్చి ఆర్థిక సాయం అందజేయాలని ఆదేశాలను సైతం కోర్టు జారీ చేసిందనీ తెలిపారు.ప్రభుత్వాలు మారితే అర్హులు,లబ్ధిదారులు మారతారా అంటూ ప్రభుత్వంపై న్యాయస్థానం మొట్టికాయలు వేసి మరి లబ్ధిదారులకు న్యాయం చేయాలని హుకుం జారీ చేసిందన్నారు. కోర్టు తీర్పు తమకు వ్యతిరేకంగా రావడంతో ఎమ్మెల్యే అధికారంలో ఉన్నాము కదా అని బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గృహలక్షి ్మ పథకానికి ఎంపికైన అసలైన లబ్ధిదారులను పక్కన పెట్టి తమ పార్టీ కార్యకర్తలకు, అనుచరులను ఎంపిక చేశారన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పార్టీలు చూడలేదు, ప్రాంతం చూడలేదు, కులం మతం చూడలేదు. వాళ్లు అర్హులా కాదా అని మాత్రమే చూశామనీ,కానీ కాంగ్రెస్ మాత్రం అలా కాదన్నారు .ఇప్పటికైన కండ్లు తెరిచి అసలైన లబ్ధిదారులకు అండగా ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లాలోని లబ్ధిదారులందరితో కల్సి ధర్నాలు,రాస్తోరోకోలతో నిరసన తెలిపి లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకు పోరాడతామన్నారు.




# స్పోర్ట్స్ స్కూల్ ఎంపికకు ముమ్మర సాధన చేయాలి

-జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ చైర్మన్ పంతకాని సమ్మయ్య

-కాటారంలో వేసవి క్రీడా శిబిరం ముగింపు

కాటారం, జూన్ 6, ప్రభాతవార్త



గత నెల రోజులుగా కాటారం మండలకేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరం నేటితో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ చైర్మన్ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ..విద్యార్థిని, విద్యార్థులు శిక్షణ అనంతరం కూడా ప్రాక్టీస్ కొనసాగించాలని అన్నారు. కాటారంలో శిక్షణ పొంది రాష్ట్రస్థాయికి ఎంపికైన 14 మందిని అభినందించారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన లోచన్ విద్యార్థిని సత్కరించారు. ఆసక్తిగల క్రీడాకారులకు కాటారం 5 మండలాల కూడలిలో మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక అథ్లెటిక్ కోచ్‌ను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఈ నెలలో నిర్వహించు రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలలో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత శిక్షణ కల్పించినట్లు తెలిపారు. తల్లిదండ్రులు 4వ తరగతి విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇప్పించాలని తెలిపారు. క్రీడా శిక్షణ శిబిరం విజయవంతానికి సహకరించిన కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు అజ్మీరా శ్రీకాంత్ నాయక్, ప్రముఖ వ్యాపారి మద్ది సంపత్, క్రీడాభిమానులు రమేష్, గంట దేవదాస్, ఆత్మకూరి కుమార్, కోకో కోచ్ అశోక్, కుమారి తదితరులను అభినందించారు.

## భక్తాంజనేయ ఆలయానికి ఎల్ఈడి బల్బుల అందజేత

కాటారం, జూన్ 6, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రమైన గారెపల్లిలో గల భక్తాంజనేయ స్వామి ఆలయానికి వినాయక ఎలక్ట్రానిక్స్ యజమాని బాలసాని సతీష్ గౌడ్ రూ.10,000/- విలువ చేసే విద్యుత్ లైటింగ్ సీరిస్(ఎల్ఈడి లైట్స్)బల్బులను ఆలయ కమిటీకి శుక్రవారం అందజేశారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ వినాయక ఎలక్ట్రానిక్స్ యజమాని బాలసాని సతీష్ గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరితో పాటు తదితరులు ఉన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని విగ్రహం ధ్వంసం..!

కాటారం, జూన్ 6, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో విగ్రహం యొక్క గద్దె ధ్వంసం అయ్యింది. పద్మశాలి కులస్థులు ఐక్యంగా ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం యొక్క ధ్వంసం కావడంతో పద్మశాలీ కులస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే విగ్రహ గద్దె ధ్వంసంకు కారణమైన వాహనాన్ని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు పునరుద్ధరించాలని పద్మశాలీ కులుస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ ఎం.మౌనిక

కాటారం, జూన్ 6, ప్రభాతవార్త

సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక అన్నారు. శుక్రవారం మండలంలోని దామెరకుంట సబ్ సెంటర్ పరిధిలో గల గుండ్రాత్‌పల్లి గ్రామంలో వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక ఆదేశాల మేరకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు దోమ తెరలు, మస్కిటో కాయిల్స్ వాడాలని సూచించారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా గ్రామంలో డ్రై డే నిర్వహించారు. తప్పనిసరిగా ప్రజలందరు ప్రతి శుక్రవారం, మంగళవారం డ్రైడేను పాటించాలన్నారు. ప్రజలకు ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ సుమన్, హెల్త్ సూపర్ వైజర్ సరళ, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, ఏఎన్ఎం విజయలక్ష్మీ, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.




## నేటి నుండి ఇంటర్ ప్రవేశాలకు కౌన్సిలింగ్

కాటారం, జూన్ 6, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో మిగిలిన సీట్లలో ప్రవేశం కోసం నేటి నుండి ఈనెల 16వ తేదీ వరకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ హరిగొప్పుల రాజేందర్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. బిపిసి ప్రథమ సంవత్సరంలో 30సీట్లు, ఎంపిసి ప్రథమ సంవత్సరంలో 30సీట్లకు అర్హత గల గిరిజన(ఎస్టీ) విద్యార్థులు హాజరు కావాలని, ఆసక్తి గల గిరిజన విద్యార్థులు ఎస్ఎస్‌సి మెమో, కులం, ఆదాయం, టీసీ, ఆధార్, నాలుగు పాస్‌ఫోర్ట్ ఫోటోస్, నాలుగు సెట్ల జిరాక్స్ పత్రాలతో సంప్రదించాలని తెలిపారు. కావున ఇట్టి అవకాశాన్ని సంబంధిత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ రాజేందర్ కోరారు.

## నకిలి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

-కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి

కాటారం, జూన్ 6, ప్రభాతవార్త



నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాటారం మండలంలోని ప్రతాపగిరి గ్రామంలో కాటారం ఎస్సై మ్యాక అభినవ్, కాటారం మండల వ్యవసాయాధికారిణీ పూర్ణిమలతో కలిసి గ్రామస్తులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈసందర్భంగా డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..రైతులకు నకిలీ విత్తనాలు అమ్మినట్లు తేలితే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రైతులు విత్తనాలు విక్రయించేటప్పుడు ఒకటి రెండుసార్లు చూసుకోవాలని, ఏదైనా అనుమానం కలిగితే నివృత్తి చేసుకొని పంటలు వేసుకోవాలని సూచించారు. విత్తన విక్రయాల్లో నిర్లక్ష్యం చేయకుండా నాణ్యమైన విత్తనాలను రైతులకు విక్రయించాలని ఈవిషయంలో రైతులు ఖచ్చితంగా వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని అన్నారు. ఎవరైనా గ్రామాల్లో తిరుగుతూ విత్తనాలను తక్కువ ధరకు విక్రయిస్తాం కొనుగోలు చేయాలని చూస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, అట్టి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. అవగాహన కార్యక్రమంలో రైతులు, గ్రామస్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

దుగ్గొండి, జూన్ 6, ప్రభాతవార్త

దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన దండు వంశీతరుణ్(22) అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. తిమ్మంపేట గ్రామానికి చెందిన వంశీతరుణ్ శుక్రవారం వరంగల్‌లోని తిమ్మాపూర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో గ్రామంలో తీవ్ర విషాదచాయలు అలుముకున్నాయి. జీవన భృతి కోసం వరంగల్ నగరంలో ఉంటూ మామునూరు క్యాంపు సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగిందన్నారు. దీంతో కన్నీటి మున్నీరుగా విలపిస్తున్నారు. అంతరితో కలిసి మెలిసి ఉండే యువకుడి మరణంతో తోటి స్నేహితులు జీర్ణించుకోలేకపోతున్నారు. కుటుంబ సభ్యులను పలువురు పరామర్శించి సానుభూతి తెలిపారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

-కాటారం తహశీల్దార్ ఎ.నాగరాజు

-గ్రామాల్లో కొనసాగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సులు

కాటారం, జూన్ 6, ప్రభాతవార్త



భూ భారతి రెవెన్యూ దస్సులను సద్వినియోగం చేసుకోవాలని కాటారం తహశీల్దార్ ఎ.నాగరాజు అన్నారు. శుక్రవారం కాటారం మండలంలోని చింతకాని, ధర్మసాగర్ గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. చింతకానిలో నిర్వహించిన దస్సులో 196దరఖాస్తులు, ధర్మసాగర్‌లో 49దరఖాస్తులు మొత్తం 245దరఖాస్తులు వచ్చినట్లు తహశీల్దార్ తెలిపారు. 9వ తేదీ దేవరాంపల్లి, గూడూరు గ్రామాల్లోని సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ వెంకన్న, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు

పర్వతగిరి, జూన్ 6, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్థానిక జెడ్‌పిహెచ్‌ఎస్ పర్వతగిరి పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక భారంతో కృంగిపోయే కుటుంబాలు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తే వారి పిల్లలు వివిధ రంగాలలో స్థిరపడే విధంగా మా ఉపాధ్యాయ బృందం కృషి చేస్తుందని తెలిపారు.పిఎం శ్రీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ ఇంటర్మీడియట్లో చేరడానికి మా పాఠశాలలో సీట్లు అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని ఎస్ఎస్సీ పాసైన విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు.ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ మా పాఠశాలలో ఎల్కేజీ నుండి ఇంగ్లీష్ మీడియం బోధించే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం ఉందని తల్లిదండ్రులు వారి పిల్లలను మా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.తదనంతరం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి గ్రామంలో బడిబాట ర్యాలీని నిర్వహించారు.



# మడికొండలో బడిబాట కార్యక్రమం గ్రామసభ నిర్వాహన

ప్రభాతవార్త సుబేదారి:

బడిబాట కార్యక్రమం గ్రామసభ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం, పాఠశాల విద్యాశాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ రోజు బడిబాట కార్యక్రమం అధికారికంగా జిల్లాలోని పాఠశాల లు ఉన్న అన్ని గ్రామాలలో గ్రామసభ తో ప్రారంభం చేయడం జరిగింది. ఖాజీపేట మండలం మడికొండ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి అధ్యక్షతన జరిగిన గ్రామసభ కు ముఖ్య అతిథిగా పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు సత్యనారాయణ రెడ్డి గారు హాజరు కావడం జరిగింది. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, గ్రామపెద్దలు, అంగన్వాడి టీచర్స్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, మహిళా సంఘ సభ్యులు మరియూ యువకులు హాజరు అయినా ఈ సమావేశం లో శిరిదీ సత్యనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ " బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదివే ప్రభుత్వ బడులలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని కోరారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాల లో ప్రభుత్వం అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు తమ పరిధిలో గల ఆవాస ప్రాంతం లో ప్రతీ ఇంటికి తిరిగి ప్రభుత్వ పాఠశాల ప్రత్యేకతలను వివరించి, ప్రభుత్వ బడి పట్ల తల్లితండ్రులకు విశ్వాసం కల్పించాలని సూచించారు. ఈ విద్యాసంవత్సరం విద్యార్థుల కు కృత్రిమ మేధ (ఆర్టిఫిషల్ ఇంటెలేజెన్సీ ). విధానంలో తరగతి బోధన ఉంటుందని దానికి అనుగుణంగా పాఠాలా రూప కల్పన జరిగిందని వివరించారు. లక్షల రూపాయల వ్యయం తో డిజిటల్ తరగతి గదులను ఏర్పాటు చేయటం జరిగిందని చెప్పారు. ఆంగ్ల భాష నైపుణ్యం పెంచడానికి, ఐఐటీ, గురుకుల, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్, మెడిసిన్ వంటి పోటీ పరీక్షల తయారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు, కృత్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, రెండు జతల ఏకరూప దుస్తులు ఇవ్వడం గ్రంథాలయం, ప్రయోగశాల ఏర్పాటు చేయడం జరుగుతుంది అని చెప్పారు. నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం బడిబాట కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్య పెంచాలని కోరారు. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ మొబిలైజింగ్ అధికారి బద్దం సుదర్శన్ రెడ్డి, మండల విద్యాధికారి మనోజ్ కుమార్, రిటైర్డ్ ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, మాల కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# కార్మికవర్గంపై తీవ్రమవుతున్న దాడి

### ప్రతిఘటించేందుకే జులై 9న దేశవ్యాప్త సమ్మె

### మోడీ సర్కారు విధానాలతో సమాజంలో తీవ్ర ఆర్థిక అసమానతలు

### సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేష్

జూన్ 6, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలతో దేశంలో కార్మికవర్గంపై దాడి తీవ్రమైందనీ, దాని ప్రతిఘటించేందుకే జులై 9న దేశవ్యాప్త స్వార్వత్రిక సమ్మె చేపట్టబోతున్నట్టు సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేష్ తెలిపారు. ఆ సమ్మె జయప్రదం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. శుక్రవారం హనుమకొండ రామ్ నగర్ లోని సుందరయ్య భవన్ లో సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశం టి ఉప్పలయ్య అధ్యక్షతన జరిగింది. అందులో ఆయన మాట్లాడుతూ.. దేశంలో సామాన్య ప్రజల ఆర్థిక పరిస్థితులు దిగజారుతున్నాయనీ, సమాజంలో అసమానతలు పెరిగిపోతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరి చేతుల్లోనే సంపద కేంద్రీకరణ కావడమే దీనికి కారణమని విడమర్చి చెప్పారు. ఇది దేశంలో సంక్షోభానికి దారితీస్తున్నదని హెచ్చరించారు. ప్రస్తుతం అమెరికా అధ్యక్షులు ట్రంప్ ప్రేలాపనలు, టారిఫ్‌ల పెంపులు కూడా పెట్టుబడిదారీ విధాన సంక్షోభంలో భాగమేనని స్పష్టం చేశారు. ఇతర దేశాల సరుకులపై పన్నుల భారం మోపడం ద్వారా తన సంక్షోభాన్ని తప్పించుకునే పనిలో అమెరికా ఉందని తెలిపారు. 30,40 ఏండ్లుగా అమెరికా ఉత్పత్తి ప్రక్రియను ఆపేసి చౌకగా కార్మిక శక్తి దొరికే ప్రాంతాలకు మళ్లించిన తీరును వివరించారు. వివిధ దేశాల్లో తయారయ్యే సరుకులు అమెరికా దిగుమతి చేసుకుంటున్నదని చెప్పారు. కార్పొరేట్లకు మరిన్ని లాభాలు కట్టబెట్టేందుకే మోడీ సర్కారు లేబర్ కోడ్‌లను తీసుకురావడం కార్మికవర్గంపై దాడేనన్నారు. వాటిని ప్రతిఘటించకపోతే దేశ కార్మికోద్యమ ఉనికే ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. పహల్గాం ఉగ్రవాద ఘటన నేపథ్యంలోనే సార్వత్రిక సమ్మెను జులై 9కి వాయిదా వేయాలని అన్ని కార్మిక సంఘాలు సమిష్టి నిర్ణయం తీసుకున్నాయన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ గుజరాత్‌లో కార్మికవర్గంపై దాడి తీవ్రంగా ఉందని చెప్పారు. ఇటీవల జేకే పేపర్ మిల్లులో సమ్మె జరిగితే ఆ రాష్ట్ర కార్మిక శాఖ కమిషనరే గుజరాత్‌లో ఈ సమ్మె ఏంటని బహిరంగంగా ప్రశ్నించారనీ, తమ శాఖ జోక్యం చేసుకోబోదని చేతులెత్తేశారని వివరించారు. అయినా, కార్మికులు మొక్కవోని దీక్షతో 37 రోజులు సమ్మె చేసి తమ కోర్కెలను సాధించుకున్నారని కొనియాడారు. కర్నాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం చట్టాన్ని బేఖాతరు చేస్తూ రాత్రి షిఫ్టుల్లోనూ మహిళలు పనిచేయాలని ఆదేశాలు జారీ చేసిందని గుర్తుచేశారు. పాలకులెవరైనా కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ కార్మికవర్గానికి చేస్తున్న అన్యాయాన్ని కార్మికులకు అర్థమయ్యేలా చెప్పాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులను ఆయన కోరారు. సార్వత్రిక సమ్మె జయప్రదం కోసం క్యాంపెయిన్‌ను క్షేత్రస్థాయి వరకు తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో ఆఫీస్ బేరర్లు జి. ప్రభాకర్ రెడ్డి, బొట్ల చక్రపాణి, మెట్టు రవి, పుల్ల అశోక్, బి మహేష్, ఎన్ రజిత కే ఐలయ్య జిల్లా కమిటీ సభ్యులు ఏ యాకయ్య, కే కల్పన, కళావతి, యాస బాబు, మందుల శ్రీనివాస్ పాల్గొన్నారు.




# రాష్ట్రవ్యాప్తంగా గత భూ పోరాటాల ఫలితంగా సాగు చేసుకుంటున్న రైతులందరికీ పట్టాలు ఇవ్వాలి.

### ఖరీఫ్ లో రైతాంగ సమస్యలన్నింటినీ పరిష్కరించాలి

### తెలంగాణ రైతాంగ సమితి

జూన్ 6, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

శుక్రవారం హనుమకొండ జిల్లా కేంద్రంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షులు జక్కుల వెంకటయ్య అధ్యక్షతన విలేకరుల సమావేశం జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి జక్కుల వెంకటయ్య మాట్లాడుతూగతంలో జరిగిన రైతాంగ పోరాటాల ఫలితంగా భూమిలేని రైతులు బంజరు భూములను, దొరల, భూస్వాముల నుండి గత 50 సంవత్సరాలుగా భూములు దున్నుకొని సాగు చేసుకుంటున్నారు. కానీ నేటి వరకు ఈ భూములకు పట్టాలు లేవు 50 సంవత్సరాలు గడిచిన ఏ ప్రభుత్వం వచ్చిన ఈ భూముల రైతులకు పట్టాలు ఇవ్వలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అయినా చొరవ తీసుకొని సాగు చేసుకుంటున్నా భూములకు భూభారతి ద్వారా పట్టాలు చేసి పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ఖరీఫ్ సీజన్ ప్రారంభ మోతున్నది. గతంలో కంటే ఏటేటా రైతులకు ఉత్పత్తి ఖర్చులు పెరుగుతున్నాయి. కౌలు రైతులు రాష్ట్రంలో 20 లక్షల మందికి పైగా ఉన్నారు. వీరికి అందరి రైతుల సమస్యలతో పాటు భూమి కౌలు రైతులకు అధికంగా మీద పడుతుంది. రైతులకు పెట్టుబడి సహాయం లేక రైతు భరోసా కొరకు రైతులు ఎదురుచూస్తున్నారు. జూన్ నెల వస్తున్నప్పటికీ రైతు భరోసా కు సంబంధించిన మాటనే ప్రభుత్వం మాట్లాడడం లేదు. రైతులు దుక్కులు దున్ని సదును చేసుకోవడానికి రైతుల చేతుల్లో ఒక్క రూపాయి లేదు, బ్యాంకులలో పంట రుణాలు సకాలంలో తీసుకుందామంటే బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు, పెట్టుబడి ఖర్చుల కొరకు వ్యాపారస్తులతో అధిక వడ్డీలకు పెట్టుబడి తీసుకొచ్చి పంటలు సాగు చేసుకోవడం తప్ప మరో మార్గం లేదు. ప్రభుత్వం వరి, పత్తి తదితర అన్ని రకాల నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయవలసి ఉన్నది. కానీ ఒకవైపు వివిధ కంపెనీల పేరుతో నకిలీ విత్తనాలను సరఫరా చేసి రైతులను మోసం చేస్తున్నారు. రైతు భరోసా నిధులు ప్రభుత్వం వెంటనే రైతుల ఖాతాల్లోకి విడుదల చేయాలి. నకిలీ విత్తనాలను అరికట్టి నాణ్యమైన విత్తనాలను సరఫరా చేసి, నకిలీ విత్తనాలను సరఫరా చేసే వారిని కఠినంగా



శిక్షి ంచాలి. కౌలు రైతులను గుర్తించి పెట్టుబడి సహాయాన్ని అందించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి కొత్తూరు ఇంద్రసేన, జిల్లా నాయకులు కర్రెలు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# గుండెపోటుతో హనుమకొండ మండల తహసిల్దార్ శ్రీపాల్ రెడ్డి మృతి

### నివాళులర్పించిన కలెక్టర్ ప్రావీణ్య ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

ప్రభాతవార్త సుబేదారి:

ఈ రోజు ఉదయం గుండె పోటుతో పరమపదించిన



హనుమకొండమండల తహసీల్దార్ కర్ర శ్రీపాల్ రెడ్డి గారి భౌతిక ఖాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు, జిల్లా కలెక్టర్ శ్రీమతి పి ప్రవీణ్య గారు, అడిషనల్ కలెక్టర్, తహసీల్దార్ లు, అధికారులు. విధి నిర్వహణలో నిత్యం ప్రజల పక్షాన నిబద్ధతతో పనిచేసిన శ్రీపాల్ గారి మరణవార్త చాలా బాధాకరమని ఎమ్మెల్యే నాయిని విచారం వ్యక్తం చేశారు. శ్రీపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు.

# ఫర్టిలైజర్ నూతన కమిటీని సన్మానించిన వరికేల

పరకాల జూన్ 6 (ప్రభాత వార్త)

పరకాల మండల ఎరువులు పురుగు మందులు విత్తనముల డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు గండె వెంకటేశ్వర్లు, ఎర్ర లక్ష్మణ్




లను తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందే విధంగా రైతులకు న్యాయం జరిగే విధంగా నూతన కమిటీ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు అశోక్, రైతు నాయకులు మోహన్ రావు పాల్గొన్నారు.

# గడ్డివాము దగ్ధం

ఐనవోలు, ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన ఘటన మండలంలోని కక్కిరాలప ల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసు కుంది. స్థానికుల కథనం ప్రకారం కక్కిరాలపల్లికి చెందిన పొన్నం చిన్న గోపాల్ పాడి పశువులు ఉండడం తో ఊర చెరువు కట్ట కింద గడ్డివా మును ఏర్పాటు చేశాడు. ప్రమాద వశాత్తు గడ్డి వాము దగ్ధం కావడం తో వెంటనే గ్రామస్తులు మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. అగ్నిమా పక అధికారులకు సమాచారం ఇ వ్వడంతో అక్కడికి చేరుకున్న సి బ్బంది ఫైర్ ఇంజన్ తో మంటలు ఆర్పేశారు. అలాగే పోలీసులు ఘ టన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఈ ప్రమాదంలో దాదా పు రూ. 40వేల విలువైన పశుగ్రాసం దగ్ధమైందని, ప్రభుత్వం ఆదుకోవా లని బాధితుడు కోరాడు.

# ప్రణాళికబద్ధంగా వన మహోత్సవం: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.





ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రణాళికబద్దంగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావులతో కలిసి అటవీ, డి ఆర్ డి ఓ, నీటిపారుదల, వ్యవసాయం, హార్టికల్చర్, జిల్లా విద్య, మునిసిపల్ పట్టణ అభివృద్ధి అధికారులు, పోలీసులు, పశుసంవర్ధక, ఆరోగ్యం, వైద్య కుటుంబం, విద్యుత్తు,గిరిజన సంక్షేమం/ఐటిడిఏ అధికారులతో వన మహోత్సవం కార్యక్రమ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భావితరాలకు సహజ సిద్ధమైన వాయువు, సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా ప్రణాళికబద్ధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అటవీ, నీటిపారుదల శాఖల సమన్వయంతో గ్రామీణ ప్రాంతాలలో ఉపాధిహామీ పథకం ద్వారా, పట్టణ ప్రాంతాలలో మున్సిపల్ ద్వారా కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలలో దానిమ్మ, బొప్పాయి, నిమ్మ వంటి పండ్లు, ఇతర ఉపయోగకరమైన మొక్కలను నాటాలని తెలిపారు. అటవీ శాఖ సమన్వయంతో భూమి రకాన్ని నిర్ధారించి తదనుగుణంగా అవసరమైన మొక్కలను నాటాలని, ప్రహారీగోడ వెంబడి అలంకరణ మొక్కలు, లోతట్టు ప్రాంతాలలో పెరిగే మొక్కలను గుర్తించి నాటాలని తెలిపారు. జాతీయ రహదారుల వెంబడి అవెన్యూ ప్లాంటేషన్లో భాగంగా రావి, మర్రి, పూలు, పండ్ల మొక్కలకు ప్రాధాన్యతనిస్తూ భూముల సంబంధిత శాఖల సమన్వయంతో ప్రయోజకరమైన మొక్కలను నాటాలని, , అటవీ, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో గ్రామపంచాయతీల వారిగా మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, ప్రతి ఇంటికి 6 మొక్కల చొప్పున పంపిణీ చేసి పరిరక్షించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి సంవత్సరం ఉద్యానవన శాఖకు కేటాయించే లక్ష్యాలకు అనుగుణంగా పొలం గట్లపై ఉద్యానవన మొక్కలు నాటడంపై రైతులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంచర్లలో 12 ఎకరాల విస్తీర్ణంలో ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం

పారిశ్రామిక రంగ అభివృద్ధికి బాటలు వేస్తున్న సీతక్క

ములుగు సమగ్ర అభివృద్ధి సీతక్క వల్లనే సాధ్యం

కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్

కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్



**ములుగు జూన్ 6 ప్రభాతవార్త :** ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి మంత్రి సీతక్కతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ములుగు మండల అధ్యక్షులు ఎండి. చాంద్ పాషా ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్య నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ విచ్చేయగా, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్, ములుగు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి హాజరయ్యారు. వెనుకబడిన ములుగు జిల్లాలో 12 ఎకరాల విస్తీర్ణంలో ఫామ్ ఆయిల్ కర్మాగారాన్నీ మంజూరు చేస్తూ మంత్రి వర్గ సమావేశంలో మంత్రి సీతక్క చొరవతో నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి సీతక్కకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన సంవత్సరంన్నర కాలంలోనే ములుగు జిల్లా అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయించిన ఘనత మంత్రి సీతక్కదని అన్నారు. సీతక్క ములుగు జిల్లాలో ప్రత్యేక మల్లంపల్లి మండలం, ఏటూరునాగారం ప్రత్యేక డివిజన్, అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం వందల కోట్ల నిధులు విడుదల, ములుగు జిల్లా కేంద్రంలో అధునాతన బస్టాండ్, ఏటూరునాగారం డివిజన్ కేంద్రంలో బస్ డిపో ఏర్పాటు చేపిస్తూ ములుగు జిల్లా అభివృద్ధికి ప్రత్యేక బాటలు వేసింది సీతక్క ని అన్నారు. అలాగే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేని యువత కోసం హైదరాబాద్ కంపెనీలతో ఉద్యోగ మేళా పెట్టించి యువత ఉపాధి అవకాశాలు పెంపొందించింది. అలాగే నేడు మంత్రి వర్గ సమావేశంలో ములుగు జిల్లాకు 12 ఎకరాల్లో ఫామ్ ఆయిల్ కర్మాగారాన్నీ మంజూరు చేసినందుకు, దాని వల్ల వెనుకబడిన ములుగు జిల్లాలో నిరుపేద యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని, అందుకే పారిశ్రామికంగా ములుగు జిల్లాను అభివృద్ధి చేయాలనే కాంక్ష్యతో సీతక్క ఒక అడుగు ముందుకు వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ తో పాటుగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు అందరూ పాల్గొన్నారు.

# టిబి రహిత తెలంగాణకై కృషి

నాగుల.గోపాలరావు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి.

**ములుగు జిల్లా బ్యూరో,ప్రభాతవార్త,** టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లాలో గ్రామాలలో "వందరోజుల క్యాంపెయిన్ "ను జెండా ఊపి ప్రారంభించారు. తదనంతరం సిబ్బందిని ఉద్దేశించి డిఎంహెచ్వో మాట్లాడుతూ," ప్రతి ఒక్కరిపై దృష్టి!! టిబి రహిత తెలంగాణకై కృషి" అనే నినాదంతో గ్రామాలలో వైద్య సిబ్బంది ముందుకెళ్లాలని తెలియజేశారు.గ్రామాలలో మొదట పాత టిబి కేసులు, మద్యపానకు అలవాటైన వ్యక్తులు, మధుమేహము కలిగిన వ్యక్తులు, హెచ్ఐవి తో బాధపడుతున్న వ్యక్తుల వివరాలను సేకరించి వారిలో ప్రతి ఒక్కరికి తెమడ పరీక్షల నిర్వహణకు గ్రామాల వారిగా ప్రణాళికలను తయారు చేసుకొని షెడ్యూల్ ప్రకారము గ్రామాలలో తేమడ పరీక్షలు చేయించాలని సిబ్బందికి తెలిపారు.నిస్సహాయక స్థితిలో ఉన్న వ్యక్తుల వివరాలను సేకరించి వారిని కూడా 108 వాహనాల ద్వారా జిల్లా ప్రధాన ఆసుపత్రికి తీసుకువెళ్లి ఎక్రేలు, సిబి నాట్ పరీక్షల ద్వారా అత్యంత ఖచ్చితత్వంతో టిబి నిర్ధారణ చేసి వారికి మందులను పంపిణీ చేయాలని వివరించారు. టిబి నిర్ధారణమైన వ్యక్తులను వివరాలను" టిబి మిత్ర భాగస్వాములను" చేసి వారికి న్యూట్రీషియన్ కిట్స్, ఆర్థిక సహాయము అందేటట్లు చూడాలని సిబ్బందికి తెలిపారు. గ్రామాలలో టిబి పై ఉన్న అపోహలను తొలగించి నిజాలను తెలియజేసే అవగాహన కార్యక్రమాలను ఆరోగ్య సిబ్బంది నిర్వహించాలని తెలిపారు. జిల్లా టిబి నియంత్రణ ప్రోగ్రాం అధికారి డాక్టర్. చంద్రకాంత్ మాట్లాడుతూ, టిబి ని తొందరగా గుర్తించి వారికి మందులు పంపిణీ చేసి చికిత్సను అందించినట్లయితే టీబి వ్యాప్తిని అరికట్టవచ్చునని వివరించారు. గ్రామాలలో ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి గ్రామాలలోని పోషకాహార లోపము ఉన్న వ్యక్తులను, హెచ్ఐవి తో బాధపడుతున్న వ్యక్తులను ,వ్యాధి నిరోధకత తక్కువగా వ్యక్తులందరికీ తెమడ పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దుర్గారావు టిబి ప్రోగ్రాం కోఆర్డినేటర్ సమ్మయ్య , చంద్రమోళి, రాజు ల్యాబ్ టెక్నీషియన్ మరియు టీబీ ప్రోగ్రాం సూపర్వైజర్లు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## తొందరపడి రైతులు విత్తనాలు విత్తవద్దు

సురేష్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి.



**ములుగు జిల్లా బ్యూరో,ప్రభాత వార్త,** ములుగు జిల్లా రైతు సోదరులు వర్షపాతము 65 నుంచి 75 మిల్లీ మీటర్ల వర్షపాతం కురిసిన తర్వాత మాత్రమే విత్తనాలు విత్తుకోవాల్సిందిగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటన కోరారు.జిల్లాలో కొంత మంది రైతులు అకాల వర్షాలకు తొందరపడి వర్షపాతం సరిగా నమోదు కాకముందే ముందస్తుగా విత్తనాలు విత్తుతున్నట్టు తమ శాఖ దృష్టికి వచ్చినదని,దయచేసి రైతులు ఎవరు కూడా తొందరపడి విత్తనాలు విత్తి తదుపరి వర్షపాతం రాక, పొలంం విత్తనాలు విత్తనాలు బుక్కి పోయే అవకాశం ఉందన్నారు. సుమారు 65 నుంచి 75 ఎం ఎం వర్షపాతం నమోదైన తరువాత మాత్రమే రైతుకు విత్తనాలు విత్తుకోవాల్సిందిగా రైతులకు ఆయన ఓ ప్రకటనలో కోరారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రధానోపాధ్యాయులు వజ్జ తిరుపతి




**ములుగు, జూన్ 6, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ, ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్నటువంటి బడిబాట 202526 విద్యా సంవత్సరానికి గాను విద్యార్థుల నమోదు నమోదు ప్రక్రియను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లంపల్లి యందు నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా సమీప గ్రామాలు అనగా దేవ నగర్, మంచినీళ్లపల్లి ,కుమ్మరిపల్లి, సందర్శించి బడి ఈడు పిల్లలను గుర్తించి నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మరియు మండల విద్యాశాఖ అధికారి ములుగు వజ్జా తిరుపతి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. అంతేకాకుండా ముందుగా తల్లిదండ్రుల సమావేశం కూడా నిర్వహించటం జరిగింది .ఈ కార్యక్రమంలో విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచుటకు కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో, ప్రభాత వార్త,** శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ తో కలసి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ బోధనను క్షేత్రస్థాయిలో విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసి, అలాగే ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన తీరును క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తూ విద్యార్థుల నమోదును పెంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, గ్యాదరి రమాదేవి, గుళ్ళపెల్లి సాంబయ్య, వయోజన విద్య జిల్లా కోఆర్డినేటర్ వేణుగోపాల్, స్థానిక మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరుపతి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినోద్ కుమార్, ఝాన్సీ, ఉమాదేవి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యాన పంటల సాగు,రాయితీ పై అవగాహన సదస్సు



డి.సంజీవరావు,ఉద్యానపట్టు పరిశ్రమ అధికారి.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** శుక్రవారం రోజున అంకన్నగూడెం గ్రామం, ములుగు మండలంలో జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల ఉద్యాన పంటల సాగు,రాయితీ పథకాలపై గ్రామ రైతులకు అవగాహన సదస్సు కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉద్యాన అధికారి డి.సంజీవరావు మాట్లాడుతూ రైతులు వివిధ రకాల పండ్లు కూరగాయలు పంటలు సాగుచేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.అదేవిధంగా వివిధ పంటల సాగు విధానం చీడ పీడల యాజమాన్యం గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. అదేవిధంగా రైతులు ఇందిర సౌర గిరి జలవికాస పథకము క్రింద ఆయిల్ ఫామ్,వివిధ రకాల పండ్ల తోటలు రాయితీపై సాగు చేయొచ్చని వివరించారు.ఆయిల్ ఫామ్ సాగు రైతులకు లాభదాయకంగా ఉంటుందని వివరించారు. అదేవిధంగా సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ లో భాగంగా రైతులు రాయితీపై వివిధ రకాల పండ్ల తోటలు కూరగాయలు సాగు చేసుకోవచ్చని వివరించారు. 50!! రాయితీపై మల్చింగ్ రాయితీ ఉంటుందని,పందిరి కూరగాయల సాగు కూడా చేసుకోవచ్చని వివరించారు.అదేవిధంగా ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు ఒక్కొక్క మొక్కకు 20 రూపాయల చొప్పున, మొత్తం 57 మొక్కలకు గాను 1140/ రూపాయలు చెల్లిస్తే మొక్కలు అందజేస్తారు.నాలుగవ సంవత్సరం వరకు ఎకరానికి 4200/ రూపాయలు అంతర పంటల సాగు యాజమాన్యం క్రింద ఇవ్వడం జరుగుతుందని వివరించారు. అలాగే వివిధ రకాల పండ్లు,పూలు,కూరగాయలు,పత్తి సాగు చేసే రైతులకు బిందు,తుంపర సేద్య పరికరాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.బిందు సేద్య పరికరాలు చిన్న,సన్నకారు రైతులకు 5 ఎకరాలలోపు రైతులకు 90 శాతం రాయితీ 5 ఎకరాల పైన రైతులకు 80 శాతం రాయితీ,ఎస్సీ /ఎస్టీ రైతులకు 100 శాతం రాయితీ అని వివరించారు. రాయితీ పొందదలచిన రైతులు ఉద్యాన అధికారులను సంప్రదించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి డి సంజీవరావు,ములుగు డివిజన్ ఉద్యాన అధికారి శ్రీకాంత్ ఉద్యాన విస్తీర్ణ అధికారి రమేష్ , కే ఎన్ బయో సైన్స్ ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రతినిధులు హేమంత్ రెడ్డి,నవీన్ నాయక్, జగదీష్ నాయక్ ,పరీక్షిత్ డ్రిప్ కంపెనీ ప్రతినిధి దేవేందర్ రెడ్డి, రైతులు వీరయ్య, కనకయ్య, రామయ్య, రమేష్, సాంబాయమ్మ, మాణిక్యం,మంగ తదితరులు పాల్గొన్నారు.

# ఇవేం పనులో...?

**అవినీతికి అద్దం పడుతున్నవని ఆరోపణ**

**చెత్తతొ కూడి ఉన్న ఇసుక కుప్పలు ,**

**మసఖద్ సమీపంలో నాసిరకం మట్టి కుప్పలు,**

**ఇష్టారాజ్యంగా కాంట్రాక్టర్ పనులు**

**మండల కేంద్రమైన తాడ్వాయి లోనె అవినీతిబగోతం,**

**అంతా మా ఇష్టం మేం ఇలాగే చేస్తాం.**



**తాడ్వాయి ప్రభాతవార్త జూన్ 06** ఆవ్వ ఇవేం పనులో అవినీతికి అద్దం పడుతున్నవని రోడ్డువెంబటి వెళ్లెప్రయణికులు అంటున్నారు.ఎక్కడో మారుమూల గ్రామంలో అయితే ఎవరుపట్టింటుకోరు. కాని ప్రయణికులు నడిసే మండలకేంద్రం అయిన తాడ్వాయిలో చేస్తున్న రోడ్డుకు టైల్స్ పనుల్లో అంతా అవినీతి మయంగా మారింది మసీదు వద్దనుంచి ఇందిరానగర్ వెల్లె రోడ్డు క్రాస్ దాక రోడ్డుకు టైల్స్ పనులు చేస్తున్నారు, టైల్స్ వేసెముందు పునాదివలె గట్టిగ ఉండెందుకు ఇసుకపోస్తారు. నాణ్యతలేని ఇసుక ఎండినగడ్డిపోసలు, చెత్త చెదారం కలిసిన ఇసుక కుప్పలు కుప్పలుగా పోశారు. అంతేకాకుండా తెలంగాణా తల్లివిగ్రం పక్కనే మట్టి కుప్ప,దీనిలోరాళ్లు రప్పలు బొడిగరాల్లు కలసిన మట్టికుప్ప పోశారు, పర్లాంగు దూరంలో ఉన్నమసిదు సమీపంలో నాలుగైదు నాసిరకమైన నల్లమట్టి పోశారు, పునాదిని నింపడంకోసం నాసిరకమైన పనులు చేస్తున్నా అవినీతి పనులు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. నాణ్యమైన ఇసుకను అటవీనుంచి తరలించుటకు రుసుము చెల్లించి కొనుగోలు చేస్తెడబ్బు ఖర్చవుతాయని భావించిన గుమస్తా అడ్డదారుల్లో పనులు చేస్తున్నాడు. కాంట్రాక్టర్ పనులవద్దకు రాడు అంతాగుమస్తా చూసుకోవడమే ఏదైన విషయం ఉన్నట్లయితే పోన్ లోనే తెల్పుకుంటాడు. అధికారులు సంబంధితశాక అధికారులు పనులకు వాడుతున్న నాణ్యతలేని మట్టి,చెత్తతొ కూడిన ఇసుకను చూశారు బిల్లుమాత్రం ఇవ్వడం ఉండదని చివాట్లు పెట్టివెల్లారు. అయినప్పటికీ గుమస్తా అవేపనులు చేస్తున్నారు ఈపనులు అవినీతికి పసాక్షాత్తగా అవినీతి బాగోతం తాండవిస్తుంది లక్షలాది రేపాయలు రోడ్డుపనులొ అవినీతికి పాల్పడుతు నుధులు దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపనలు వస్తున్నాయి. రోడ్డుపనుల్లో నాలుగు విడాలుగా చేశారు రూ 7,50 కోట్లను కేటాయించారు కిలోమీటర్ దూరం, దీనికిమరోవిదంగా సైడుడ్రైనేజి రూ65 లక్షలు, ఒకబాగం, దీనికి రెండువైపులాటైల్స్ వేయడం ఇదొక టీ అంతేనిదులతొ, రోడ్డుపనులు నాసిరకంగా చేయగ ఇసుకలారీలు పోయి రోడ్డంతా గాడీలు పడ్డాయి అసంపూర్తిగా చేసి వదిలివేశారు, అయిదు ఏండ్లుగా కిలోమీటర్ దూరమే పనులు చేసుకాలయాపన చేస్తున్నాడు చేసిన మూడునాళ్లకె కూలి,,కొట్టుకు పోతున్నాయి. తాడ్వాయి రోడ్డ విస్తరణ పనులతోటే చెన్నబోయిన పెల్లిలో రోడ్డువిస్తరన పనులు వచ్చాయి మూడునెలలకిందటే పనులు అయిపోయాయి కానితాడ్వాయిలో మాత్రం కావడం లేదంటున్నారు. ..హైవే డి ఈ వివరణ;;!!!!!!!!!తాడ్వాయిలో చేస్తున్న టైయిల్స్ పనులపై హైవే డి ఈ ని ప్రభాతవార్త పోన్ లొ సంప్రదించగా మాట్లాడారు ఆరోడ్డుపనులకు అయిదు సంవత్సరాల వరకు కాలపరిమితి ఉంది. పనులు నాణ్యతా చేస్తేనె బిల్లు ఇస్తాం, పనులను టెస్టింగు క్వాలిటి కంట్రోల్ అదికారుల బృందం సందర్శించి పరశీలిస్తారు అనితెలిపారు. నాణ్యతలేకపోతె మళ్లీచేపిస్తమని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అక్రమాలు ?

**రీ సర్వే నిర్వహించి అర్హులైన పేదవారికి ఇళ్ల మంజూరు చేయాలి**

**ధర్మ సమాజ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మల్యాల మనోహర్**



**ములుగు, జూన్ 6, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వ్యాప్తంగా జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు విడుదల చేసిన ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉండటం పేదవారికి చోటు లేకపోవడం చాలా బాధాకరం అని ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మల్యాల మనోహర్ అరోపించారు. గత ప్రభుత్వం వాళ్ల పార్టీ కార్యకర్తలకే డబుల్ బెడ్ రూమ్ఇల్లు ఇవ్వగా, ఈ ప్రభుత్వం వాళ్ల కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం, ఇందిరమ్మ ఇండ్ల కమిటీలో ఉన్న వారి పేర్లు రావడం రెండు పార్టీలు చేసింది ఒకటే అని అర్థమవుతుంది కొంతమంది దగ్గర 50,000 వసూలు చేసి ఇల్లు ఇచ్చారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కానీ పేదలను పట్టించుకునే ప్రభుత్వాలు ఇప్పటివరకు రాలేదు. ఈ అగ్రవర్ణ ప్రభుత్వాలు పేదల వైపు చూడవు పేదలను పట్టించుకోవు ఈ తెలంగాణ రాష్ట్రంలో 90!! ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలంతా కలిసి బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీలో భాగమై మనమే ఒక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని అధికారంలో రాజ్యంలో మనం ఉన్నప్పుడే మన బాధలు తీరి మన పిల్లల భవిష్యత్తు మారే అవకాశం ఉదఅన్నారు. ఈ రకంగా చూస్తుంటే పేదవారికి సొంత ఇంటి కల కలగానే మిగిలిపోతుంది మరికొన్నిచోట్ల ఇందిరమ్మ ఇళ్ల కమిటీలో ఉన్న వారి పేర్లు మరియు రేషన్ కార్డు లేని వారికి కూడా ఇల్లు మంజూరవడం అసలు ఎలా ఎంపిక చేశారు అధికారులకే తెలియాలి ఎలా సర్వే చేశారు. పెసా గ్రామ సభలు ఎన్ని నిర్వహించారు. ఇండ్లున్నోలకే ఇల్లులు వచ్చాయా పూరి గుడిసెలు ఉన్న వాళ్లకి వచ్చాయా అనేది తెలుసుకోవాల్సిన బాధ్యత ఎమ్మార్వో కలెక్టర్ ఎమ్మెల్యేలకు ఉన్నదనీ, ఓట్ల కోసం మాత్రమే పేదల గడప తొక్కే రాజకీయ నాయకులకు ఈరోజు ఇల్లు లేని పేదలు శిథిలావస్థలో ఉన్న ఇల్లులు కిరాయి ఇండ్లలో నివసిస్తున్న వారు పూరి గుడిసెలు పరదాలు కట్టుకుని జీవనం సాగిస్తున్న నిరుపేదలు ఎందుకు కనిపించట్లే దా అని ఆయన ప్రశ్నించారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్ల కార్యకర్తలకు మాత్రమే ఇల్లు ఇస్తుంది . ఈ రాష్ట్రంలో ప్రతిపక్షం అనేది ఉందా లేదా లేక ఈ రెండు పార్టీలు ఒకటేనా అనే సంశయంలో పేద ప్రజలు పడ్డారనీ అన్నారు టిఆర్ఎస్ పార్టీ లీడర్ పేరు ఒక మండలానికి పెట్టడం రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇల్లు వచ్చిన కొంతమంది ప్రజల దగ్గర 50,000 తీసుకొని ఇల్లు ఇచ్చిన, అడిగే లీడర్ లేకపోవడం ఈ రెండు పార్టీలు ఒకటే అన్న అనుమానం ప్రజల్లో బలంగా పాతుకు పోతుంది గత పదివేలు మీ రాజ్యం ఈ పదేళ్ల మా రాజ్యం దొంగల దొంగలు ఊర్లు పంచుకున్నట్టు పేదల ముఖం చూసే నాయకుడే లేదు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రీ సర్వే నిర్వహించి అర్హులైన పేదవారిని శిథిలావస్థలో ఉన్న ఇల్లు, ఇల్లు లేకుండా కిరాయిల్లలో నివసిస్తున్న పేదవారిని గుర్తించి ఇల్లు ఇవ్వకుంటే మళ్ళీ టిఆర్ఎస్ కు పట్టిన గతే మీకు పడుతుందని ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మల్యాల మనోహర్ ఆరోపించారు.

# ఏటూరునాగారం వార్త



## మంత్రి సీతక్క ఆలోచన ఫలితమే

**ములుగు జిల్లా కి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మంజూరు.**

**సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్.**



**ఏటూరునాగారం రూరల్ జూన్ 06, ప్రభాత వార్త:** ములుగు జిల్లా కు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మంజూరు కావడం మన ములుగు జిల్లా ముద్దు బిడ్డ మంత్రి సీతక్క ఆలోచన ఫలితమే అని సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ అన్నారు. ములుగు జిల్లా ఇంచెర్ల గ్రామం లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు తో వెనకపడ్డ ములుగు జిల్లా పారిశ్రామికంగా ముందు కు పోవడానికి అవకాశం ఉందని వందలాది మంది నిరుద్యోగులకు ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశం ఏర్పడుతుంది అని, ములుగు జిల్లానే కాకుండా ఉమ్మడి వరంగల్ జిల్లా లో ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులందరికి ప్రయోజనం కలుగుతుంది అని, ములుగు జిల్లా లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మంజూరు చేయించిన మంత్రి సీతక్కకి ఈ ప్రాంతం రుణపడి ఉంటుందని తెలిపారు.

## ప్రతీ నెలా రీడింగ్ తీయాలి

*మంగపేట జూన్6, ప్రభాత వార్త,*



ప్రతి నెలా కరెంటు బిల్లు ఇంటింటికి రీడింగ్ కొట్టే విధానం తప్పనిసరిగా 30 రోజుల వ్యవధిలో రీడింగ్ తీయాలి. కానీ మీ యొక్క అధికారులు జాప్యము వలన 31 వ రోజు లేదా ఆపై రోజు తీయడం వల్ల వినియోగదారునికి గృహజ్యోతి పథకం 200 యూనిట్లు దాటిపోవడం వల్ల వినియోగదారులకు సద్వినియోగం కాకుండా పోతుంది. కాబట్టి విద్యుత్ అధికారులు దీనిని పరిగణలో తీసుకొని 30 రోజుల వ్యవధిలో మాత్రమే తప్పనిసరిగా రీడింగ్ తీసి వినియోగదారులకు సహకరించాలి. లేనిచో ఆ పై స్థాయి అధికారులను సంప్రదించి దీనిమీద చర్య తీసుకుంటామని బిజెపి పార్టీ నుండి డిమాండ్ చేయడం జరుగుతుంది దీనిని ప్రతి వినియోగదారుడు కూడా గమనించి అధికారిని నిలదీసి అడగాలని కోరుకుంటున్నాము.

## శ్రీనగర్ లో జయశంకర్ బడిబాట

**ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలి**

ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాస్

**ములుగు, జూన్ 6, ప్రభాతవార్త :** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు ఎంపిపిఎస్ శ్రీనగర్ పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు మరియు గ్రామస్థులు కలిసి గ్రామ పంచాయతీ ఆవరణంలో గ్రామ సభ నిర్వహించటం జరిగింది. ఈ గ్రామ సభను ఉద్దేశించి పాఠశాల ప్రధానో పాధ్యాయులు బి.శ్రీనివాస్ మాట్లాడుతూ "విద్యార్థుల పాఠశాల విద్యతో పాటు ,విద్యార్థి సమగ్ర అభివృద్ధికి పాటు పడుతున్న మన ఊరి ప్రాథమిక పాఠశాలలోనే మీ పిల్లలందరిని చేర్పించి ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దుటకు మాకు అవకాశం కల్పించగలరని" కోరినారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ కె అఖిల్ పాషా,అంగన్వాడీ టీచర్ బతోజు ఉమా, మరియు గ్రామ ప్రముఖులు నల్లలా రాముడు,కామ రమేష్ ,బిలవత్ రాజు,చందు,రాముడు, రాజేశం తదితరులు మరియు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# త్యాగానికి ప్రతీక బక్రీద్

## -నేడు ఘనంగా బక్రీద్ పండగ

**మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:**

త్యాగానికి ప్రతీకగా బ్రకీద్ పర్వదినాన్ని జరుపుకుంటారు. దైవ ప్రవక్త హ్రజత్ ఇబ్రహీం సల్లల్లాహు అలైహి వసల్లం తన ఏకైక కుమారుడైన ఇస్మాయిల్‌ను ఖుర్బానీ చేయాలని అల్లాహ్ కలలో ఇబ్రహీంను ఆదేశించడంతో దానికి ఇబ్రహీం సిద్ధం కాగా దాన్ని స్వీకరించి ఇస్మాయిల్‌కు బదులుగా స్వర్గం నుండి ఒక పొట్టేలును పంపి ఖుర్బాని చేయడమే బక్రీద్ పండుగ ప్రత్యేకత. ఇబ్రహీం త్యాగానికి ప్రతిఫలంగా ప్రాప్తించినదే 'ఈదుల్ అజ్ హ' బక్రీద్ పండుగ.

ముస్లింలు జరుపుకునే రెండు ప్రధానమైన పండుగల్లో మొదటిది రంజాన్ కాగా రెండవది బక్రీద్. బక్రీద్‌ను ఈద్ ఉల్ - అద్ హ అని కూడా పిలుస్తారు. ఈ పండుగను త్యాగానికి, విదేయతకు ప్రత్యేకతగా ముస్లింలు భావిస్తారు. ఈ పండుగను ప్రవక్త ఇబ్రహీం సల్లల్లాహు అలైహి వసల్లం, దేవుడైన అల్లాహ్ పట్ల చూపించిన విదేయతను, త్యాగాన్ని గుర్తుచేస్తుంది.

**-బక్రీద్ చరిత్ర:**ఇస్లాం క్యాలెండర్ ప్రకారం 12వ నెల జిల్ హాజ్ 10వ తేదీన బక్రీద్ పండుగను జరుపుకుంటారు. ఒకసారి హాజరత్ ఇబ్రహీం సల్లల్లాహు అలైహి వసల్లం తన ప్రాణానికి ప్రాణమైన ఎంతో కాలం వేచి ఉండగా కలిగిన ఏకైక కుమారుడు ఇస్మాయిల్ సల్లల్లాహు అలైహి వసల్లంను త్యాగం చేయాలని కలకంటాడు. ఈ కలను దేవుని సందేశంగా భావించడమే గాక ఈ కలయే అల్లాహ్ అదేశంగా అంగీకరించి తన పదేళ్ల కుమారుడైన ఇస్మాయిల్‌ను దైవమార్గంలో బలి ఇవ్వాలని నిర్ణయించుకుంటాడు. కుమారున్ని బలి ఇచ్చే సమయానికి కుమారునికి బదులుగా అల్లా స్వర్గం నుండి ఓ పొట్టేలును పంపి కుర్బాని చేయమని చెప్పడమే ఈ పండుగ ప్రత్యేకత.

**-హాజ్‌యాత్ర:** ఇస్లామిక్ క్యాలెండర్ జిల్ హాజ్ మాసం పదోవ తేదిన జరుపుకునే బ్రకీద్ పండుగ రోజునే పవిత్ర మక్కాలో హాజ్ కూడా ప్రారంభమవుతుంది. ఇస్లాం మతంలో ఐదు ప్రధాన సూత్రాలలో ఒకటైన హజ్ తీర్ధయాత్రను కూడా ముస్లింలు ఈ మాసంలోనే ఆచరిస్తారు. మహ్మద్ ప్రవక్త మక్కా నుండి మదీనాకు తరలివెళ్లడాన్ని హిజ్రిగా పెర్కొంటారు. ప్రతి ముస్లిం తన జీవితకాలంలో ఒక్కసారైనా హాజ్ యాత్ర చేయాలని కోరుకుంటారు. అరబ్ దేశమైన సౌది అరేబియాలోని మక్కా నగరంలో ఉన్న కాబా చుట్టూ ఏడు ప్రదక్షిణలు చేసి అక్కడ మసీదులో కిబ్లా వైపు ప్రార్ధనలు చేస్తారు. హాజ్‌యాత్రకు వెళ్లిన వారు మక్కా నుండి మదీనాకు వెళ్లి మహ్మద్ ప్రవక్క సమాధిని తప్పక సందర్శిస్తారు.

**-ఖుర్బాని:** బక్రీద్‌లో బకర్ అనగా జంతువు, ఈద్ అనగా పండుగనే అర్థాలు ఉన్నాయి. జంతువును ఖుర్బాని ఇచ్చే పండుగ కావున ఈద్ ఉల్-జహా అని కూడా అంటారు. దేవం కోసం త్యాగం చేయడం అనే భావం దీనిలో దాగి ఉంది. ప్రాణ వేనుకాడనిదే ఖుర్బాని పరమార్ధమని ముస్లింలో విశ్వాసం. అయితే ఖుర్బాని అంటే రక్తమాంసాలను సమర్పించడం కాదు హృదయంలో జనించే త్యాగం, సమర్పణ అనే భావాలకు ప్రతిరూపం. ఖుర్బానిలో మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగం పేద ప్రజలకు, రెండవ భాగం బంధువులకు, మూడవ భాగం తన కుటుంబం కోసం పూర్తి నిస్వార్ధంతో సమభావంతో వినియోగించాలి. ఖుర్బాని సమర్పించే జంతువులకు అవయవ లోపం ఉండరాదు అవి పూర్తి ఆరోగ్యంగా ఉండాలి. ఒంటె, మేక, గొర్రెను దైవమార్గంలో సమర్పించవచ్చును. ఐదేళ్ల వయస్సు పైబడిన ఒంటె, రెండేళ్ల పైబడిన ఎద్దు, కనీసం ఏడాది వయసున్న మేక, గొర్రెలు ఖుర్బానికి అర్హతగా పెర్కొంటారు. కుర్బాని చేసే వ్యక్తి వడ్డీతో కూడిన అప్పులు ఇవ్వడం, తీసుకోవడం చేయరాదు. స్తోమత కలిగిన ప్రతి ముస్లిం ఖుర్బానిని విధిగా ఆచరించాలి.

**-జమాతే ఇస్లామీ హింద్ సభ్యుడు: మహ్మద్ ఇమాముద్దీన్**



ఖుర్బాని అంటే జంతు బలి కాదు, మానవుడు దైవమార్గంలో తన సర్వస్వాన్ని త్యాజిస్తానని చేసే ప్రకటన. దైవాన్ని విశ్వసిం చడం, దైవమార్గంలో తన జీవితాన్ని గడపడం, మానవులందరూ సమానమని నమ్మడం, చెడును నిరోదించడం, మంచిని పెంచడం, కష్టాలలో సహనాన్ని వహించడం, త్యాగనిరతిని చూపడం, దాతృత్వాన్ని కలిగి ఉండమనే సందేశాన్ని బక్రీద్ పండుగ తెలియజేస్తుంది.

**-సమాజ సేవకులు: మహ్మద్ నయీం**



ఖుర్బానీ మాంసాన్ని పేదలకు పంచడం ద్వారా పేదల పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలనే సందేశాన్ని బక్రీద్ పండుగ అందజే స్తుంది. అంతేగాక ఈ పండుగ త్యాగం, గొప్పతనాన్ని తెలుపుతుంది.

# ఉప్పరపల్లి విద్యార్థులకు కలెక్టర్ ప్రశంస

**చెన్నారావుపేట, జూన్ 6, ప్రభాతవార్త**



మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ సత్యశారద ప్రశంసించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హన్మకొండ పబ్లిక్ గార్డెన్‌లో రాష్ట్ర కాలుష్యనియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కల్లెపు హరిప్రియ ద్వితీయ బహుమతి, మరో విద్యార్థి చిలపాక ద్రాక్షయని ప్రత్యేక బహుమతిని గెలుచుకున్నారు. కలెక్టర్ చేతుల మీదుగా వారు ప్రశంస పత్రాలను అందుకున్నారు. కాగా గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు ఇలా జిల్లా స్థాయిలో పాల్గొని సత్తాచాటడం పట్ల కలెక్టర్ సంతోషించి వారిని అభినందించారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులు రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ విద్యార్థులను తోటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులను సైతం కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి డా.సట్ల శ్రీనివాస్, జిల్లా నియంత్రణ మండలి అధికారులు పాల్గొన్నారు. అలాగే పాఠశాలలో హెచ్ఎం జయ, గైడ్ టీచర్లు గజవెల్లి సురేందర్, రాగి శశిధర్, పిన్నింటి బాలాజిరావు గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.

# మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

## -సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్

**నర్సంపేట, జూన్ 6, ప్రభాతవార్త**




మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ అన్నారు. శుక్రవారం సిపిఎం వరంగల్ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు నర్సంపేట పట్టణంలోని గ్రీన్ రిసార్ట్స్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. ఈ తరగతులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగుల భాస్కర్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత మతం పేర ప్రజల మధ్య చీలికలు తీసుకవచ్చి విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతూ తన అధికారాన్ని కాపాడుకుంటున్నాడని అన్నారు. ఒక వైపు దేశంలో ప్రజల నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల మోడీ ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించుటకు హిందూ ముస్లిం మతాల మధ్య చిచ్చు పెట్టే విధంగా విద్వేషాలు రెచ్చగొట్టి కేంద్రంలో మోడీ తన అధికారాన్ని నిలబెట్టడానికి ప్రయత్నిస్తున్నాడని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేసి పోరాటాల్లోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు, నలిగంటి రత్నమాల, భూక్య సమ్మయ్య, కొరబోయిన కుమారస్వామి, నమిండ్ల స్వామి, హన్మకొండ శ్రీధర్, ఆరూరి కుమార్, ముంజలా సాయిలు, బోల్ల సాంబయ్య, ఎండి బషీర్, వి.దుర్గన్న, యారా ప్రశాంత్, మండల, పట్టణ కమిటీ, ఏరియా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతిలో రైతుల సమస్యలు పరిష్కారం

**దుగ్గొండి, జూన్ 6, ప్రభాతవార్త**



భూభారతిలో రైతుల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని నర్సంపేట ఆర్డీవో ఉమారాణి అన్నారు. మండలంలోని నాచినపల్లి, పోనకల్ గ్రామంలో శుక్రవారం భూబారతి రెవిన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ సమస్యలు ఉన్నవారు భూభారతిలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. డీటి ఉమా, ఆర్ఐ రాంబాబు, రంజిత్, సునిత, సారంగం, రాజేందర్, మురళి, రాజ్‌కుమార్, నవ్య తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి కార్యక్రమంలో వెల్లువెత్తుతున్న దరఖాస్తులు

**నల్లబెల్లి, జూన్ 6, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కార్యక్రమంలో భాగంగా నాల్గవ రోజు మండలంలోని గోవిందాపూర్ రేలకుంట గ్రామాలలో శుక్రవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి రైతుల నుండి దరఖాస్తుల వెల్లువ భారీగా కొనసాగింది. గోవిందాపూర్ గ్రామంలో 136 దరఖాస్తులు రాగా, రేలకుంట గ్రామంలో 116 దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ ముప్పు కృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్య పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని ఇందులో అన్నదాతలు సాదాబైనామా వారసత్వం, డిజిటల్ సంతకాల పెండింగ్ లామని పట్ట గురించి, ముస్సింగ్ సర్వే నెంబర్లు విస్తరణ సవరణకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానంతో ఇద్దరి అందులకు చూపు నేత్ర వైద్య విద్యకు తోడ్పాటు

**నెక్కొండ, జూన్ 6, ప్రభాతవార్త**

నేత్రదానంతో ఇద్దరి అందులకు చూపు నేత్ర వైద్య విద్యకు తోడ్పాటవుతుందని అసోసియేషన్ ప్రతినిధి అన్నారు. మండలంలోని తోపనపల్లి గ్రామవాసి ఒంటెల యాకమ్మ(90) మరణించగా, దు:ఖంలో ఉండి కూడా కుటుంబ సభ్యులు కుమారులు పుల్లారెడ్డి, శ్రీనివాసరెడ్డి, మధుసూదనరెడ్డి, మనువడ కరుణాకర్ రెడ్డి, మనుమలు సమాజ హితం కోరి, నేత్రదానం చేయడానికి అంగీకరించగా తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ ఆధ్వర్యంలో వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల ఎల్వీ ప్రసాద్ నేత్ర సేకరణ టెక్నీషియన్ లక్ష్మన్ ద్వారా నేత్రదానం కార్నియా సేకరణ చేయనైనది. మృతురాలు యాకమ్మ నేత్రదానంతో ఇద్దరి అందులకు చూపునివ్వడంతో పాటు భావి వైద్యుల నేత్ర వైద్య విద్యకు ఉపయోగ పడినవారయ్యారన్నారు. కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలిపి నేత్రదాన సర్టిఫికెట్ ఇవ్వనైనది. మరణానంతరం నేత్రదానం చేస్తే ఇద్దరి అందులకు చూపునిద్దాం మరియు నేత్ర విద్యకు తోడ్పడుదాం సామాజిక బాధ్యత నెరవేర్చుకుందాం అని అసోసియేషన్ ప్రతినిధి అన్నారు. వివరాలకు 8790548706, 9908088011 సెల్ నెంబర్‌లలో సంప్రదించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పెండ్లీ ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మునిగాల పద్మ, వరంగల్ జిల్లా అధ్యక్షులు కోన్‌రెడ్డి మల్లారెడ్డి పాల్గొన్నారు.




# ఐకేపి మహిళలకు ఉపాధి కల్పన

**నల్లబెల్లి, జూన్ 6, ప్రభాతవార్త**



నల్లబెల్లి మండల విద్యా వనరుల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు గవర్నమెంట్ ఏటా రెండు జతల ఉచిత యూనిఫామ్‌లను అందిస్తుంది ఇందులో భాగంగా ఐకెపి మహిళా సంఘాలకు యూనిఫామ్ కుట్టే బాధ్యత అప్పగించారు. వారు పాఠశాల వారిగా విద్యార్థుల కొలతలను తీసుకొని మొదటి దఫా యూనిఫాం అందించారు. విద్యాశాఖ అధికారిని ఎం.అనురాధ, ఐకెపి ఏపిఎం సునీత, ఐకెపి సీఏలు రేలకుంట ప్రధానోపాధ్యాయులు శారద, ఆసరవెల్లి హెచ్ఎం బిక్షపతి, ఎంఆర్‌సి సిబ్బంది, ఎం.రాజేశ్వరి, జి.విజయ్‌కుమార్, ఎస్.ఆనందం, సిఆర్పి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మెగా ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**నగర మేయర్ గుండు సుధారాణికమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే కలసి ప్రారభించిన మేయర్...**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

మెగా ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి పేర్కొన్నారు. శుక్రవారం బల్దియాలోని ఇండోర్ స్టేడియంలో 100 రోజుల కార్యక్రమాల్లో భాగంగా జిడబ్ల్యుఎంసి, మెడి కవర్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో పారిశుధ్య, మెప్మా సిబ్బందికి ఏర్పాటుచేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే తో కలసి మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు మున్సిపాలిటీలలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతోపాటు కార్యక్రమాల అమలు చేయాలని ఉద్దేశంతో తెలంగాణ రైజింగ్ 2047 పేరుతో పట్టణ స్థానిక సంస్థల్లో జూన్ రెండవ తేదీ నుండి సెప్టెంబర్ 10వ తేదీ వరకు 100 రోజుల ప్రణాళిక అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన ఎలాంటి విపత్తులను ఎదుర్కొనే విధంగా వరంగల్ మహా నగర పాలక సంస్థ ను నిర్మించే దిశగా చేస్తున్న కృషి లో ప్రతిరోజు ఖిఒక చర్చ ఒక మార్పుఖి అనే నినాదంతో ముందుకెళుతున్నామన్నారు. బల్దియాలో మౌలిక సదుపాయాలు ప్రజల భాగస్వామ్యాన్ని పెంచి ప్రజలే ముందు అనే నినాదంతో స్థిరమైన పట్టణాభివృద్ధి సాధించడమే లక్ష యంగా పనిచేస్తున్నట్లు మేయర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం తద్వారా సమాజం ఆరోగ్యంగా ఉంటుందనే ఉద్దేశంతో ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ వంద రోజుల కార్యక్రమాల భాగంగా ఈరోజు పారిశుద్ధ్య, మెప్మా సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ లక్ష యంగా మెడికవర్ ఆసుపత్రి సహకారంతో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మెగా హెల్త్ క్యాంప్ లో డయాబెటిక్ ఆర్థో కార్డియో జనరల్ ఆరోగ్య చెకప్ లతోపాటు దానికి సంబంధించిన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా స్వయంగా డాక్టర్ ఆయిన కమిషనర్ మేయర్ కు ఆరోగ్య పరీక్షలు చేశారు. కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మెగా వైద్య శిబిరాన్ని పారిశుద్ధ్య కార్మికులు మెప్మా సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రేటర్ వరంగల్ నగరాభివృద్ధిలో నగర ప్రజలు భాగస్వాములైతమ వంతు సహకారం అందించాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ డైరెక్టర్ వినోద్, స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి ్మ సురేందర్, కమిషనర్ అదనపు కమిషనర్ జోన, డాక్టర్ రాజిరెడ్డి, ఎం హెచ్ ఓ రాజేష్, ఇంచార్జ్ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఆర్టికల్చర్ ఆఫీసర్లు రమేష్, లక్ష్మారెడ్డి, బిడాక్టర్లు సూపర్వైజర్లు, బల్దియా సిబ్బంది, మెప్మా సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు,



## బడికి వస్తే బహుమతి ఇస్తా కరపత్రం ఆవిష్కరణ

నడికూడ, జూన్ 6,ప్రభాతవార్త:

నడికూడ మండల కేంద్రంలో రైతు వేదికలో శుక్రవారం రోజున బడిబాట సమన్వయ సమావేశమును మండల విద్యాశాఖ అధికారి కున్సోతు హనుమంతరావు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ రూపొందించిన బడిబాట కరపత్రాన్ని మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ గజ్జల విమల మరియు మండల విద్యాశాఖ అధికారి కున్సోతు హనుమంతు రావు గారు ఆవిష్కరించారు. బడికొస్తే బహుమతి ఇస్తా..... అవును మీరు చదివింది చూసింది విన్నది నిజమే అంటూ చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఈ విద్యా సంవత్సరం నూతనంగా పాఠశాలలో ప్రవేశం పొందినటువంటి విద్యార్థిని విద్యార్థులకు బహుమతిస్తా అంటూ వినూత్న రూపకంగా కరపత్రాన్ని తయారుచేసి, బడిబాట కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులను కలుస్తూ బడిడు పిల్లలను బడిలో నమోదు చేయాలని ప్రచారం చేస్తున్నారు. ఈ కరపత్రం రూపొందించిన ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ను మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ గజ్జల విమల, మండల విద్యాశాఖ అధికారి కున్సోతు హనుమంతరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, వివోలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లు పాల్గొన్నారు.



## గోమాతల చెంతన విష్ణు సహస్రనామ పఠనం అభినందనీయం!

**సభ్యులకు మేయర్ చేతుల మీదుగా ఐడీ కార్డులు పంపిణీ**

**గోవులకు గోగ్రాసం అందచేసిన మేయర్ సుధారాణి**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త


ఏకాదశి పర్వదినాన గోశాలలో గోమాతల చెంతన విష్ణు సహస్రనామ స్తోత్రం పఠించడం అభినందనీయమని వరంగల్ మహానగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన ప్రారంభించి ప్రతీ ఏకాదశికి గిర్మాజిపేటలోని గోవిందాద్రి గోశాలలో విష్ణుసహస్ర నామం పఠనం చేస్తున్న గ్రూపు సభ్యులకు ఐడెంటిటీ కార్డులు నగర మేయర్ సుధారాణి చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా మేయర్ గోశాలలోని గోవులకు పచ్చి గ్రాసం, దాణా అందచేశారు. అనంతరం మేయర్ సుధారాణి మాట్లాడుతూ భగవంతుడిని భక్తుడికి దగ్గర చేసే ఏకైక మార్గం విష్ణు సహస్రనామ స్తోత్రం పఠించడం అనే సూక్తిని నమ్ముతూ సభ్యులు ఆధ్యాత్మిక వాతావరణంలో గోమాతల చెంతన గడపడం ముదావహమన్నారు. స్ఫూర్తినిచ్చేలా కార్యక్రమాలు నిర్వహిస్తూ సభ్యుల గుర్తింపు కోసం సుమారు 100 మందికి ఐడెంటిటీ కార్డులు పంపిణీ చేసిన నిర్వాహకులను మేయర్ అభినందించారు. చివరగా మేయర్ సుధారాణిని విష్ణు సహస్రనామ పారాయణం గ్రూపు సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వరయోగుల లక్ష ్మణస్వామి, పరాశరం శ్రీనివాసాచార్య, శివరామకృష్ణ, నిర్వాహకుడు గర్నెపెల్లి సుధాకర్, సభ్యులు దివ్వెల పూర్ణ, ఆకుల రజనీ ప్రవీణ్, ఎ.రవీందర్, బుచ్చన్న, జి.ప్రవీణ్, హరి, సంతోష్, నర్సయ్య, వెంకన్న, రామేశ్వర్, ప్రకాష్, సురేష్, శంకర్, జి.మాధవి, శార్వాణి, లక్ష్మీ ్మ, లావణ్య, రాధిక పెద్ద ఎత్తున సభ్యులు పాల్గొన్నారు.



## గౌరవెల్లి కుడి కాలువ భూసేకరణ

భీమదేవరపల్లి జూన్ 6 ప్రభాతవార్త:

ముస్తఫాపూర్ లో గౌరవెల్లి కుడి కాలువ భూసేకరణ పై సమీక్షా సమావేశం జరిగింది. శుక్రవారం రోజున ముస్తాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గౌరవెల్లి కుడికాలువ భూసేకరణ పై బాధితుల నుండి ఫిర్యాదుల కోసం సమావేశంలో హనుమకొండ ఆర్డిఓ రమేష్ రాథోడ్ ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డి ఈ చైతన్య ఎమ్మార్వో రాజేష్ ఏఈ సుధీర్ డిటి జయ చందర్ ఇరిగేషన్ ఏఈ మహేందర్, ఆర్ ఐ బత్తిని సురేష్, అసిస్టెంట్ ఆర్ ఐ రాజు రైతులు ఫిర్యాదుదారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు






## డ్రగ్స్ వల్ల మానవా జాతికి మనుగడ లేదు.

**మాన ప్రాణ ఆస్తి నష్టం తప్పా.....**

**హుస్నాబాద్ నియోజకవర్గం జేపీసీ కోఆర్డినేటర్ డ్యాగాల సారయ్య**

ప్రభాత వార్త ఎల్క తుర్తి

మండలములో డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర రెండవ రోజు గోపాల పూర్, జిలుగుల, పెంచికలపేట, జగన్నాథపూర్ గ్రామాలలో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు హుస్నాబాద్ నియోజకవర్గ జేపీసీ కోఆర్డినేటర్ డ్యాగల



సారయ్య అన్నారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర హుస్నాబాద్ జేపీసీ మరియు మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది అని అదేవిధంగా గ్రామాలలో నున్న మహిళ సంఘాలు పాలుగొనడం ఆనంద దాయకమనీ అన్నారు యువత డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలను వినియోగిస్తూ వాటికి బానిస లవుతూ వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు నేటి యువత దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించ వలసిన పిల్లలు డ్రగ్స్ తీసుకోవడం వల్ల వారి మానసిక, శారీరక, సామాజిక బాధ్యతలు పూర్తిగా విస్మ రియించి తల్లిదండ్రుల ఆశలను నీరుగారిస్తున్నారు ఈ సందర్భంగా అన్నారు .ఈ కార్యక్రమంలో డ్యా గల సారయ్య తో పాటు అంబేద్కర్ సంఘం నాయకులు చెప్యాల ప్రకాశ్ సాతూరి చంద్రమోళి ,సీసీ లు అంబాల శ్రీనివాస్, హైమావతి, పెట్టెం కుమార్ స్వామి, తాళ్ల పెల్లి జగన్ ,చుంచు ఐలయ్య, తాళ్లపెల్లి ప్రభాకర్, తాళ్లపెల్లి సాగర్ తాళ్ల పెల్లి కోటి, కర్రె సమ్మయ్య .....

## ప్రభుత్వ పాఠశాలలో నే చదివిద్దాం బంగారు భవిష్యత్తుకు పునాదులు వేద్దాం

**మండల విద్యాధికారి**

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల పరిధిలోని ఎంపీపీఎస్ దామెర ఎస్సీ కాలనీ పాఠశాలలో జరిగిన బడిబాట కార్యక్ర మానికి ముఖ్య అధితులుగా మండల విద్యాశాఖ అధికారి చదువుల. సత్యనారాయణ హాజరయ్యి విద్యార్థుల తల్లిదండ్రులతో గ్రామ పెద్దల తో మాట్లాడారు ఈ సందర్భంగా మాటా ్లడుతూ పిల్లలను అంగన్ వాడీ మరియు ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తే బంగారు భవిషత్ తో పాట్ ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు అనంతరం బడిబాట ప్రచారంలో భాగంగా కరపత్రములు ఆవిష్క రించి, తల్లిదండ్రులకు గ్రామాస్తులకు పంపిణీ చేయడం జరిగింద నీ అన్నారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్ర తిరు పతి, దామెర పాఠశాల చైర్మన్ రాజేశ్వరి. ఏం ఆర్ పి ఎస్ జాతీయ నాయ కులు వెంకన్న మాదిగ తాజా మాజీ ఎంపీటీసీ గొర్రె ఆదాం మాజీ ఎస్ఎంసి చైర్మన్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ మహిళా సమాఖ్య సభ్యులు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు అంగన్వాడీ టీచర్లు తది తరులు పాల్గొన్నారు.



# జనగామ వార్త

## మహిళలు ఆర్థికస్వావలంబన సాధించాలి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

శుక్రవారం కలెక్టర్ ఆధ్వర్యంలో సెర్ప్ సంస్థ భారత ప్రభుత్వం పారిశ్రామిక మంత్రిత్వ శాఖ తెలంగాణ పారిశ్రామిక శాఖలు సంయుక్తంగా ఆలిప్ స్వచ్ఛంద సంస్థ ద్వారా మహిళా సంఘాల సభ్యులకు వివిధ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో వ్యాపారవేత్తలుగా రాణించేందుకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత మాట్లాడుతూ మహిళలు పొందిన రుణాలను వ్యాపారవేత్తలుగా రాణించేందుకు పెట్టుబడులు పెట్టేందుకు ఆయా కార్యక్రమాలపై శిక్షణ పొందాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమాలను ఇచ్చేందుకు ఆలీప్ స్వచ్ఛంద సంస్థ సిద్ధంగా ఉన్నదని టైలరింగ్ పేపర్ ప్లేట్స్ ఆహార ఉత్పత్తులు తయారీ వంటి వాటిల్లో శిక్షణ ఇవ్వనున్నది అన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని సాధికారిత సాధించాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పరిశ్రమల అధికారి శివరామకృష్ణ, డి.పి.ఎం.రాజేంద్రప్రసాద్, ఏపీఎం జ్యోతి, మండల సిసిలు, మహిళాసంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక వైద్యశిబిరం

**జనగామ టౌన్, జూన్ 6 ప్రభాతవార్త :**

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ, మున్సిపల్, మెప్మా వారి సంయుక్త ఆధ్వర్యంలో జనగామ మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక వైద్య




శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగాజిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్. కే.మల్లికార్జునరావు, మున్సిపల్ కమిషనర్ పి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు, స్వయం సహాయక గ్రూపు సభ్యులకు, మున్సిపల్ సిబ్బందికి వైద్య చికిత్సలు నిర్వహించారు. ఈసందర్భంగాతెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ సిబ్బంది ద్వారా రక్త, మలమూత్ర నమూనాలను సేకరించి పరీక్షల అనంతరం వైద్యం అందిస్తామన్నారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులు సిబ్బంది తరచూ దుమ్ము, ధూళీ ఇతర కాలుష్యబారిన పడుతు ంటారని, వారి ఆరోగ్యం కొరకు ఈ ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ వైద్యులు గైనకాలజిస్ట్, డెర్మటాలజిస్ట్, పల్మనలజిస్ట్, జనరల్ ఫిజీషియన్లు పాల్గొన్నారు.

## రైతులు ఆయిల్‌ఫామ్ సాగుపై దృష్టిపెట్టాలి

**- జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా**

**బచ్చన్నపేట, జూన్ 6 ప్రభాతవార్త :**

ఆయిల్ ఫాం సాగు స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుందని, రైతులు నష్టపోవడం జరగదని అందుచేత రైతులు ఆయిల్‌ఫామ్ సాగుపై దృష్టి పెట్టాలని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. శుక్రవారం కలెక్టర్ బచ్చన్నపేట మండలకేంద్రంలోని పి.ఇందిర సాగు చేస్తున్న మూడు ఎకరాల ఆయిల్‌ఫామ్ తోటను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్‌ఫాం సాగు స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుందని, రైతులు నష్టపోవడం జరగదని అందుచేత రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి పెట్టాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 2వేల మంది రైతులు సుమారు 7వేల ఎకరాలలో సాగు చేస్తున్నారని ఈ ఆర్థిక సంవత్సరంలో 2025-26కు గాను 3,500 ఎకరాలు లక్ష్యంగా పెట్టుకొని 45మంది రైతుల 1716ఎకరాలను గుర్తించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫాం సాగు రైతులతో మాట్లాడారు కోతుల బెడద ఉండదని వడగండ్ల వానలు వచ్చిన ఆయిల్‌ఫామ్‌కు నష్టం ఉండదని తెలియచేశారు. కలెక్టర్ వెంట ఆయిల్ ఫామ్ ఉద్యాన అధికారి రవికాంత్, ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ అధికారి శశి తదితరులు పాల్గొన్నారు.



## సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**నర్మెట, జూన్ 6 ప్రభాతవార్త:**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులను రైతుల సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



తెలిపారు. శుక్రవారం నిర్వహించిన సదస్సును కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేయడంతో పాటు రైతులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కలకుంట్ల వెంకటరామాను జాచార్యను గత మూడు రోజుల సదస్సు వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్డిఓ గోపిరామ్, డిటి కురికాల వేణు, కళాటి యాదయ్య, ఎంఆర్ఐ సింగారం సాయిబాబా, జూనియర్ అసిస్టెంట్లు కవిత, రాజశ్రీ, స్వాతి, వెంకట సాయి, బాలకృష్ణ, వీఆర్ఏలు రాజు, అబ్బయ్య, ఐలయ్య, పిసి రాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే భారత్ నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దిన ఘనత మోడీదే

**రఘునాథపల్లి, జూన్ 6 ప్రభాతవార్త:**

రఘునాథపల్లి మండలకేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు పుప్పాల వేణుకుమార్ అధ్యక్షతన "11ఏళ్ళ నరేంద్ర మోడీ అమృత కాలంసంకల్పంతో సాకారం " మండల కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ నరేంద్రమోదీ పరిపాలనలో భారత్ బలమైన ఆర్థికశక్తిగా అవతరించిందని, ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచాన్ని శాసించేస్థాయికి భారత్ ఎదిగిందని నిరూపితం అయ్యిందన్నారు. 11ఏళ్ళ పాలనలో అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందాయని, ఇటీవల బిసి కులగణనకి కేంద్రం ఆమోదించడం హర్షనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కల్పగూరి ప్రభాకర్, కావటి ముత్యాలు, వల్లాల ఉపేందర్, వల్లపు తిరుమల్ ప్రసాద్, ఆకుల రామచంద్రం, మండల ప్రధానకార్యదర్శి ఉడుత రంజిత్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు గాదె ఉపేందర్, దైతల రంజిత్, నీలారపు వనేష్, మండల కార్యదర్శులు చందర్ నాయక్, దైద వసంత్, బీజేవైఎం మండల అధ్యక్షులు బొల్ల రాజకుమార్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి బొల్ల అఖిల్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు చెవ్వ రాజు ముదిరాజ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తోట మహేష్ యాదవ్, బూత్ అధ్యక్షులు ద్యాగల రాజన్న, పిట్టల రజినీకాంత్, వల్లాల శ్రీనివాస్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## భూ భారతి చట్టంతో ప్రజల భూసమస్యలు దూరం

**- జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్**

**రఘునాథపల్లి, జూన్ 6 ప్రభాతవార్త:**

నూతన భూ భారతి చట్టం అమలుతో ప్రజల భూసమస్యలు దూరమవుతాయని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ పేర్కొన్నారు. శుక్రవారం రఘునాథపల్లి మండలంలోని మాదారం గ్రామంలోని గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన భూ భారతి (ఆర్ఓఆర్‌చట్టం) రెండో దశ గ్రామ



రెవెన్యూ సదస్సులో జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా చేపట్టిన గ్రామ రెవెన్యూ సదస్సుకు హాజరైన రైతులు, ప్రజల భూ సమస్యల వివరాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రజల భూ సమస్యల దరఖాస్తులను తీసుకొని, వారికి రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. భూ భారతి చట్టాన్ని అనుసరించి ప్రజల భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి స్వీకరించిన భూ సమస్యలకు సంబంధించిన వివరాలను రిజిస్టర్లలో అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. సహాయ కేంద్రం (హెల్ప్‌డెస్క్)ను పర్యవేక్షించి, పలు వివరాలపై ఆరాతీశారు. రెండో విడత భూభారతి రెవెన్యూ సదస్సులు జూన్ 20వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ప్రజలందరూ ఈ సదస్సులను సద్వినియోగించుకొని తమ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించవచ్చుని వెల్లడించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్లు మోసిన్, హుస్సేన్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ఫిల్టర్ బహూకరణకు ఎన్‌ఆర్‌ఐ శ్రీకాంత్‌రెడ్డి హామీ

**బచ్చన్నపేట, జూన్ 6 ప్రభాతవార్త:**

గ్రామంలోని పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాల, గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆలీంపూర్ వాసి, ఎన్‌ఆర్ఐ వంగాల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామంలో బడిబాట సందర్భంగా గ్రామ పంచాయితీలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన తాగునీరు అందించేందుకు గాను వాటర్ ఫిల్టర్ అందించడం జరుగుతుందని, అదే విధంగా అంగన్వాడీ కేంద్రాలకు ఫ్యాన్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. అంతే కాకుండా గ్రామాభివృద్ధిలో తనవంతుగా భాగస్వామ్యం అవుతానని అన్నారు. మాజీ సర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మసూద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతంకు ప్రతీ ఒక్కరూ సహకారం అందించాలన్నారు. బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలన్నారు. అదే విధంగా ఇంటర్ చదివే బాలికల కోసం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఆడ్మిషన్లు ఉన్నాయని, సకల వసతులు, నాణ్యమైన బోధన ఉంటుందన్నారు. ఉచితంగా యూనీ ఫారాలు, పుస్తకాలు, మధ్యాహ్నభోజనం, మరుగుదొడ్ల వసతి, ఆట స్థలం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన ఉంటుందన్నారు. ముఖ్యంగా ప్రైవేటుకు ధీటుగా ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం ఎన్నారై శ్రీకాంత్ రెడ్డిని గ్రామ పంచాయతీ ఆద్వర్యంలో శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రేవతిగౌడ్, కారోబార్ మురళి, హెడ్మాస్టర్ స్వర్ణతార, ఉపాధ్యాయులు నర్సమ్మ, బాలకిషన్, ఉమ, అంగన్వాడీలు వినోద, విజయ, రమాదేవి, ఆశ వర్కర్లు ప్రమీల, స్వప్న, కాంగ్రేస్ నాయకులు జ్యోతి భైరయ్య, జ్యోతి భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పేద కుటుంబానికి పెద్ద పండుగ ఇందిరమ్మ ఇండ్లు

**-కాంగ్రెస్‌తోనే పేదలకు సొంతింటి కల సాకారం**

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

*నర్సంపేట, జూన్ 6, ప్రభాతవార్త*

పేద కుటుంబానికి పెద్ద పండుగ ఇందిరమ్మ ఇండ్లు,కాంగ్రెస్‌తోనే పేదలకు సొంతింటి కల సాకారం అవుతుందని పేద ప్రజల జీవితాల్లో నేడు అసలైన పండుగ వాతావరణం కనిపిస్తుందని నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా శుక్రవారం నర్సంపేట



పట్టణానికి చెందిన 1, 4, 14, 15, 17,18వార్డుల్లో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఇండ్లకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముగ్గులు పోయించి కొబ్బరికాయలు కొట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు లేని ఊరు ఒక్క గ్రామం కూడా లేదని పదేళ్లలో పరిపాలించిన బిఆర్ఎస్ పాలకులు ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు.పేద ప్రజల సంక్షేమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యమన్నారు.అర్హులకు మాత్రమే ఇళ్లు ఇచ్చేలా ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ప్రజా ప్రభుత్వంలో అర్హులకు న్యాయం చేయాలనేదే నా ఆకాంక్షాన్ని,ప్రతిపక్షాల మోసపూరిత మాటలలో పడద్దని అన్నారు.ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

**-వరంగల్ ఉమ్మడి వరంగల్**

**జిల్లా అధ్యక్షులు గొలనకొండ వేణు పిలుపు**

*నర్సంపేట, జూన్ 6, ప్రభాతవార్త*



ఈనెల జూన్ 24 మంగళవారం రోజున హైదరాబాద్‌లో జరుగు ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం 8వ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయావలసిందిగా ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గొలనకొండ వేణు బీసీ ఉద్యోగులకు శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనున్న అధిక సంఖ్యలో ఉన్న ఆర్టీసీ బీసీ ఉద్యోగులు దైనందిన ఉద్యోగ జీవితంలో విధి నిర్వహణలో నిరంతరం ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు.28ఏళ్ల స్వాతంత్ర భారతదేశంలో ఆర్టీసీ బీసీ ఉద్యోగుల స్థానం రోజు రోజుకు బలోపేతం కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రతి ఒక్కరూ ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమమే ప్రధాన ఎజెండగా ముందుకు సాగాలన్నారు.మహిళా,పురుష ఉద్యోగుల ప్రమోషన్ విషయంలో ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించి దారి చూపాలన్నారు.ప్రతి నెల న్యాయబద్దంగా ఆర్ఎం స్థాయి అధికారితో జరుగవలసిన జాయింట్ మీటింగ్‌లో బీసీ ఉద్యోగుల వ్యక్తిగత,తదితర సమస్యలను పరిష్కరించవలసిందిగా ఆయన కోరారు.ఈనెల జూన్ 24న బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మధ్యాహ్నం 2గంటలకు రాష్ట్ర అధ్యక్షులు తిరుపతయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిరంజన్ ఆధ్వర్యంలో జరుగుతుందని అన్నారు.కావున ఆర్టీసీ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర మహాసభను జయప్రదం చేయవలసిందిగా వేణు పిలుపునిచ్చారు.

## కారల్ మార్క్స్ కాలనీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**-ఎమ్మెల్యేకు ఎంసిపిఐ(యు) నేతల వినతి**

*నర్సంపేట, జూన్ 6, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణంలోని కారల్మార్క్స్ కాలనీలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి ఎంసిపిఐయు నేతలు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం కారల్ మార్క్స్ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎంసిపిఐయు రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న,వంగల రాగసుధ మాట్లాడుతూ కాలనీలో ముఖ్యంగా అంతర్గత రోడ్లు,డ్రైనేజీ సమస్య చాలా తీవ్రంగా ఉందన్నారు.వర్షాకాలం ప్రారంభమైతే వరద నీరు అంతా కూడా కాలనీలోకి చేరి ఇండ్లు బురద మయంగా మారుతున్నాయని దీంతో విష సర్పాలు ఇళ్లలోకి చేరి కాలనీవాసుల ప్రాణాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందన్నారు.అంతేకాకుండా ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారులకు కాలనీవాసులు అందరు కూడా అర్హులేనని,వారందరికీ వెంటనే ఇల్లు మంజూరు చేయాలన్నారు.అదేవిధంగా రాజీవ్ యువ వికాస పథకాన్ని అనర్హులకు కాకుండా అర్హులకు వర్తించేలా చూడాలన్నారు.ఈ సమస్యల పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, స్థానిక నాయకులు గజవెల్లి జగపతి, గణిపాక బిందు, ఎండి ఆరిఫ్, జను జమున, చొప్పరి పద్మ, గుజ్జుల శివ, కొర్ర మాలమ్మ, బైరవైన నరసయ్య, ఎస్‌కె సద్దాం తదితరులు పాల్గొన్నారు.

# సంఘటిత సహకార శక్తి పెంపు కోసం స్వకృషి ఉద్యమం

**-విజయవంతమైన 13వ వార్షిక మహాసభ**

**-అధ్యక్షులుగా ఎన్నికైన దాసరి రమేష్**

*ఖానాపురం, జూన్ 6, ప్రభాతవార్త*

గ్రామీణ ప్రజల్లో సమిష్టిగా పొదుపు చేయు అలవాట్లు ప్రవేశపెట్టి సంఘటితంగగా సహకార శక్తిని పెంపొందించడం కోసం స్వకృషి ఉద్యమం పని చేస్తుందని నర్సంపేట పురుషుల పొదుపు సమితి అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ అన్నారు.సంఘంలో 2024 జనవరి నుండి 2025 మార్చి నెల వరకు జరిగిన లావాదేవీలు,ఆస్తుల వివరాల పట్ల నివేదిక రూపంలో మహాసభలో ప్రవేశపెట్టగా హాజరైన పాలకవర్గం,సభ్యులు ఆమోదం తెలిపారు.పొదుపు సంఘంలో నిర్వహిస్తున్న వివిధ ఖాతాల పట్ల మహాసభలో చర్చించ సంఘం అభివృద్ధి కోసం పలు సలహాలు సూచనలతో చర్చించుకున్నారు.2025 మార్చి నెల వరకు 508మంది సభ్యులతో రూ 1 కోటి 4లక్షల 89వేల రూపాయల నిధులతో సంఘం నడుస్తున్నట్లు గణకుడు కూరపాటి ఏకాంబరం తెలియజేశారు.ముఖ్య అతిథులుగా హాజరైన సహవికాస ధర్మకర్త ధర్మవతి,డిఏ స్రవంతి మాట్లాడుతూ సంఘం సమర్థవంతంగా సేవలు అందించడం ద్వారా సభ్యుల ఆర్థిక సాంఘిక స్థితిని మెరుగుపరుస్తామని



పేర్కొన్నారు.ఆర్థిక అవసరాలను తీర్చడం కోసం స్వకృషి ఉద్యమ పొదుపు సంఘాలు ఎంతగానో దోహదపడుతు న్నాయని పేర్కొన్నారు.సమితి అధ్యక్షుడు చలికంటి కొమురయ్య సంఘ సభ్యులు మరణించగా మౌనం పాటించారు.

**-నూతన అధ్యక్ష,ఉపాధ్యక్షుల ఎన్నిక**

2025-26 సంవత్సరానికి గాను నూతన అధ్యక్ష,ఉపాధ్యక్షుల ఎంపిక కోసం ఎన్నికలు నిర్వహించగా సంఘం అధ్యక్షులుగా దాసరి రమేష్, ఉపాధ్యక్షులుగా ఊరటి అనిల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని సంఘ ఎన్నికల అధికారులు నాగుల్ మీరా,గుంటి అశోక్ ప్రకటించారు.

**-సంఘ అధ్యక్షుడిగా ఎన్నికైన దాసరి రమేష్..**

ఖానాపురం మండల కేంద్రంలో సహవికాస సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖానాపురం పురుషుల పొదుపు సంఘం 13వ వార్షిక మహాసభలో అధ్యక్షులుగా దాసరి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు దాసరి రమేష్ మాట్లాడుతూ తన ఎన్నిక పట్ల మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు.అందరి సహకారంతో సంఘాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని అన్నారు. నర్సంపేట సమితిలోని సంఘాల అధ్యక్షులు,గణకులు ఉపాధ్యక్షులు ఊరటి అనిల్, పాలకవర్గం సభ్యులు గులాం నబీ, నెల్లూరి మనోహర్, గులాం మహ్మద్, ఇస్మాయిల్, ఉప్పు రాజు, చేరాల కనకచారి, సిరిపోతుల విక్రం, బోడ దేవా, గంద్రాతి మహేందర్ పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ఘనంగా జమాలే బహార్ దర్గా ఉర్సు ఉత్సవాలు

*నర్సంపేట, జూన్ 6, ప్రభాతవార్త*

నర్సంపేట పట్టణంలో మల్లంపల్లి రోడ్డు అంబేద్కర్ సెంటర్ వద్ద గల హాజ్రత్ సయ్యద్ జమాలే బహార్ బాబా దర్గా ఉర్సు ఉత్సవములు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడాను ఘనంగా నిర్వహించున్నామని దర్గా కమిటీ సభ్యులు తెలిపారు.జూన్ 7(శనివారం) రోజున గంధము నిర్వహించబడునన్నారు.జామే మజీద్ నర్సంపేట నుండి సందల్ గంధము ఊరేగింపు సాయంత్రం 7:00 గంటలకి ప్రారంభం అవుతుంది.నర్సంపేట పురవీధుల గుండా ఊరేగిస్తూ రాత్రి 11గంటలకి దర్గా ప్రాంగణం చేరుతుందన్నారు. సలాం,ఫాతిమా, దువా,కార్యక్రమాలు నిర్వహించి గంధము కార్యక్రమాన్ని ముగిస్తారు.జూన్ 8వ తేదీన ఆదివారం రోజున ఉర్సు కార్యక్రమం నిర్వహించబడునన్నారు .ఉర్సులో భాగంగా దర్గా ప్రాంగణం వద్ద రాత్రి 8గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడునన్నారు.రాత్రి 8:30 నిమిషాలు బయాన్ కార్యక్రమం నిర్వహించబడును.రాత్రి 9గంటలకు ఖవ్వాలి ప్రోగ్రాం నిర్వహించబడును.జామే మజీద్ నర్సంపేట నుండి ఖందిల్ ఊరేగింపు రాత్రి 9గంటలకు ప్రారంభమై పురవీధుల గుండా ఊరేగిస్తూ రాత్రి 12 గంటలకి దర్గా ప్రాంగణం చేరునన్నారు.తర్వాత ప్రజలందరూ సుఖ సంతోషాలకు ఆరోగ్యంగా ఉండాలని దువా,ఫాతిహా(పూజా) కార్యక్రమాలు నిర్వహిచంబడునన్నారు.ఈ ఉర్సు కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని దర్గా కమిటీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ అహ్మద్, ఖలీల్, రషీద్, మజ్జు, రబ్బాని, వజీర్, యాకూబ్, జలీల్ అఖిల్, జాహెద్, తాజ్, సోను, ఇమ్రాన్ పాషా, రియాజ్, ఖాదర్, బుడెన్, అన్వర్, సలీం, గౌస్ తదితరులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చదువును కొనకండి సర్కారు బడిలో చదివించండి

**ప్రయివేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు**

*నల్లబెల్లి, జూన్ 6, ప్రభాతవార్త*



ప్రైవేట్ పాఠశాలల్లో చదువులు కొనకండి ప్రభుత్వ బడులలో పిల్లలను చదివించండి అని నినాదంతో ఇంటింటికి బడిబాట కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల ఆవశ్యకత సదుపాయాలపై స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లడె రవీందర్ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అర్హత అనుభవం అంకితభావం గల ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే విద్యను బోధిస్తున్నారని ఆయన గుర్తు చేశారు.కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో అనేక సదుపాయాలు ఉండడంతో పాటు ఉచిత పుస్తకాలు రెండు జతల ఏకరూప దుస్తులు,నోటు పుస్తకాలు ప్రతి విద్యార్థికి అందజేయబడతాయని ఆయన తెలిపారు.ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ నిర్భంధ చదువును పక్కనపెట్టి ఆటపాటలతో విద్యను నేర్పించే అరుదైన అవకాశం ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉందని ఆయన గ్రామస్తులకు తెలియజేశారు.ఇన్ని సదుపాయాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదవకుండా ప్రైవేట్ పాఠశాలల్లో లక్షల కొద్దీ డబ్బులను వెచ్చించి విద్యను కొనుక్కోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ పాఠశాల మన అందరిదీ సర్కారు బడులను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది గడ్డం శోభారాణి, గటికె రాంబాబు, పురాం బద్రీనాథ్, కందుల గోవర్ధన్, పోకల మౌనిక, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు కనకం అనూష, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు సువర్ణ, భాగ్యమ్మ, ధనలక్ష్మి, సునీత, సిఆర్‌పి రవి, విద్యార్థుల తలిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో స్నేహ సంబంధాలు బలపడతాయి




## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సిరికొండ ప్రశాంత్

చిట్యాల, జూన్ 6 ప్రభాతవార్త: క్రీడలతో స్నేహ సంబంధాలు బలపడతాయని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు సిరికొండ ప్రశాంత్ అన్నారు. మండల కేంద్రంలో సిరికొండ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ క్రీడోత్సవాలను గత పది రోజులుగా నిర్వహించారు. అనంతరం బి ఆర్ ఎస్ మండల నాయకుడు జన్నె యుగంధర్ అధ్యక్షతన ముగింపు సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా సిరికొండ ప్రశాంత్ హాజరై మాట్లాడారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, నేటి ఓటమిని రేపటి గెలుపుకు పునాదులు వేసుకోవాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా క్రీడలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. భూపాలపల్లి జిల్లా ఏర్పాటు, అభివృద్ధి కోసం



నిరంతరం కృషి చేసిన మహా నేత తెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి అని గుర్తు చేశారు. ఆయన నాయకత్వాన్ని ప్రజలు నేటికీ కొనియాడుతున్నట్లు చెప్పారు. క్రీడోత్సవాలను దిగ్విజయంగా పూర్తి చేసిన నిర్వాహకులకు, పాల్గొన్న క్రీడాకారులకు సిరికొండ ప్రశాంత్ కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు సిరికొండ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ ఆధ్వర్యంలో నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం గెలుపొందిన కేకేఆర్ జట్టు క్రీడాకారులకు రూ 40 వేల నగదు, ట్రోఫీ, ద్వితీయ స్థానంలో నిలిచిన విక్టరీ లెవెన్ జట్టుకు రూ 20 వేల నగదు,మూడోవ విజేతగా చాలెంజర్ జట్టు ప్రోత్సాహక నగదు తో పాటు షీల్డ్ లను అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దాసారపు మహేష్ నిలిచారు. సమావేశంలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు చింతల రమేష్, శశికాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ రాములు, క్రీడా కమిటీ అధ్యక్షుడు వేల్పుల రాజ్ కుమార్, సభ్యులు గడ్డం నితిన్, లవన్ బాబు, రంజిత్ వెంకన్న, ప్రకాష్ కన్నా, పూర్ణ యాదవ్, గురుకుంట్ల కిరణ్, సంగా రాజేందర్, కోడెల రాజమల్లు, కోడెల నందకుమార్, గొల్లపల్లి రాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నేషనల్ కం మెరిట్ స్కాలర్ షిప్‌కు 21 మంది ఎంపిక

భూపాలపల్లి, జూన్ 06, ప్రభాతవార్త

నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ నందు జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యార్థులు మెరుగైన ప్రతిభను చాటుకున్నారు. గత సంవత్సరం నవంబర్లో జరిగిన అర్హత పరీక్ష నందు 55 పాఠశాలల నుండి 425 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 21 మంది అర్హత సాధించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ తెలియజేశారు. వీరికి 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అనగా నాలుగు సంవత్సరాలు ప్రతి సంవత్సరం రు. 12000/స్కాలర్షిప్ గా లభించనున్నది. జిల్లా విద్యాశాఖ అధికారి యం.రాజేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న ప్రతిభను సాన పెట్టి నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ సాధించేలా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను అభినందించారు. వచ్చే విద్యా సంవత్సరం ఇంకా ఎక్కువ సంఖ్యలో మన జిల్లా నుంచి స్కాలర్షిప్ కు అర్హత సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులను ఈ సందర్భంగా కోరారు.

## ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్య పెంచాలి

నెక్కొండ, జూన్ 6, ప్రభాతవార్త



ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్య పెంచాలని మండల విద్యాధికారి రత్నమాల అన్నారు.శుక్రవారం నెక్కొండ మండలంలోని నెక్కొండ ప్రాథమిక పాఠశాలలో మహిళా సంఘాలతో గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి మండల విద్యాధికారి రత్నమాల మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా మరియు ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం ప్రతి మహిళా సంఘం సభ్యులు తమ బాధ్యతగా తీసుకోవాలని కోరారు.ఆ తదుపరి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రంగారావు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో కంటే ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని,ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు అకింత భావంతో పని చేస్తారని ఆయన తెలిపారు.ఆ తర్వాత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.జాన్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్య పుస్తకములు,ఉచిత భోజనం,రెండు జతల యూనిఫాంలు,ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే లభిస్తుందని ఆయన తెలిపారు. మండల సమైక్య అధ్యక్షురాలు లావణ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వినోద, వివిధ మహిళా సంఘాల సభ్యులు, పెద్దలు, ఉపాధ్యాయులు భిక్షపతి, భారతి, మాలతి, కుమార్‌రెడ్డి, భద్రు, రాజేందర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

దుగ్గొండి, జూన్ 6, వ్రపభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిఈడు పిల్లలను బడిలో చేర్పించే విధంగా ప్రతి ఇంటికి వెళ్లి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య రవాణా సౌకర్యం, ఉపకార వేతనం, దుస్తులు, పాఠ్యపుస్తకాలు ప్రభుత్వం అందేవిధంగా చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, సతీష్, సుశీల, విజయలక్ష్మి, సునిత, సంధ్యారాణి, కిరణ్‌కుమార్, రజిని, పీడీ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



## శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో గజస్థంబ ప్రతిష్టాపన మహోత్సవం

దుగ్గొండి, జూన్ 6, ప్రభాతవార్త



మండలంలోని నాచినపల్లి శ్రీసీతరామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం గజస్థంబ ప్రతిష్టాపన మహోత్సవానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా గజస్థంబాన్ని ప్రతిష్టాపించారు. అనంతరం ఆలయంలో విశిష్ట పూజలు చేశారు. గ్రామస్తులంతా ఐక్యమత్యంగా ఉండి దైవకార్యాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామాభివృద్ధికి ఏకతాటిపై ఉండాలని సూచించారు. ఆలయ ప్రాంగణంలో సీసీ నిర్మాణం చేయడానికి తన వంతు కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్నజీయర్ స్వామి పిడంబి నరసింహ, దేశి కనకచార్యులు, ఆలయ చైర్మన్ చెన్నూరి కిరణ్‌రెడ్డి, జెంగ జనార్ధన్‌రెడ్డి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రాంరెడ్డి, రాంరెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, గుడిపెల్లి ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్షయరహిత సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరు సహకరించాలి

గార్ల, జూన్6 ప్రభాతవార్త:



టిబి, క్షయ వ్యాధి సోకకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటు క్షయరహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఎంపిడిఓ మంగమ్మ, మండల వైద్యనోడల్ అధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ అన్నారు. టీబి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈసందర్భంగా డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ టీబి ముక్త్ భారత్ కార్యక్రమ విశిష్టత వివరించారు. 60సంవత్సరాలు పైబడిన వారు దగ్గు, దమ్ము, ఏయిడ్స్, క్షయ, డయాబిటిక్, ఆల్కహాల్ తీసుకోవడం వంటి వారిని గుర్తించ పరీక్షలు చేయించుకోవడానికి వైద్యులతో సహకరించాలని సూచించారు. క్షయ, టిబి సోకకముందే తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో వైద్యులు డాక్టర్ శివకుమార్, డాక్టర్ హనుమంతరావు, హెచ్ఈఓ శ్రీహరి, సూపర్‌వైజర్లు ఇస్మాయిల్‌బేగ్, వైద్యసిబ్బంది జ్యోతి, విజయలక్ష్మీ, జయరాం, గ్రామపంచాయితీ కార్యదర్శి కిషన్, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, తదితరులున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

### వరంగల్ పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాదరావు

చిట్యాల, జూన్ 6 ప్రభాతవార్త:



త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లు కైవసం చేసుకుని బిజెపి పార్టీ సత్తా చాటాలని ఆ పార్టీ వరంగల్ పార్లమెంట్ జిల్లా కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు అన్నారు. మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అధ్యక్ష తన కార్యకర్తల సమావేశం శుక్రవారం జరిగింది ముఖ్యఅతిథిగా ప్రసాద్ రావు హాజరై మాట్లాడారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ సుపరిపాలనను అందించి, నేటికీ 11 సంవత్సరాలు పూర్తి చేసుకుందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందని స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ పై దాడి చేసి దాడి చేసి ఉగ్ర మూకలను ఏరీ వేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుందని పేర్కొన్నారు. కేంద్ర పథకాలను ప్రజలకు వివరించి, పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శులు మైదం శ్రీకాంత్, రావుల రాకేష్, సీనియర్ నాయకులు చెక్క నరసయ్య, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు తీగల జగ్గయ్య, మండల ఉపాధ్యక్షులు సుదగాని శ్రీనివాస్, నల్ల శ్రీనివాస్ రెడ్డి, చింతల రాజేందర్, మండల కార్యదర్శి చిన్నవేణి సంపత్, సీనియర్ నాయకులు మాచర్ల రఘు, కంచ కుమారస్వామి, బూత్ అధ్యక్షులు వల్లాల ప్రవీణ్, తీగల వంశీ, బుర్రి తిరుపతి, జైపాల్, చందు, వివే క్, తోట్ల మహేష్, గోపగాని రాజు, మాదారపు రాజు, శ్యామల, వెంకటేశ్వర్లు, శ్రీహరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తహసీల్దార్ గా భాద్యతలు చేపట్టిన లక్ష్మి రాజయ్య

రేగొండ, జూన్ 6 ప్రభాతవార్త :



గోరి కొత్తపల్లి మండల నూతన తహసీల్దార్ గా పి.లక్షీ ్మ రాజయ్య శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మండలంలోని జగ్గయ్యపేట గ్రామంలో భూభారతి రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ లక్షీ ్మ రాజయ్య ప్రజల నుండి 287 దరఖాస్తులను స్వీకరించారు. భూ భారతి ద్వారా ప్రజల సమస్యల పరిష్కార కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి నాయబ్ తహసీల్దార్ మహ్మద్ అబ్దుల్ రజాక్, సిబ్బంది శాలువాతో నూతన తహసీల్దార్ ను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్స్ పి. రాజయ్య, యన్. వెంకటేష్, జి.అరవింద్,వి.శ్వేత, యమ్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

# విద్య ప్రతి ఒక్కరి హక్కు

**-బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన**

**-జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ**



*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*
విద్య అనేది ప్రతి ఒక్కరి హక్కు అని జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొ అన్నారు. శుక్రవారం బడిబాట కార్యక్రమ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక మదర్ థెరిస్సా విగ్రహం వద్ద విద్యార్థులు, అధికారులు మానవహారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయులు, అధికారులు, తల్లిదండ్రులు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. -జిల్లా విద్యాధికారి ఏ.రవీందర్‌రెడ్డి: ప్రభుత్వ పాఠశాలలో ప్రాముఖ్యతను తెలుపుతూ బడిఈడు పిల్లలందరిని బడిలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థులు ఒత్తిడి లేకుండా స్వేచ్ఛ వాతావరణంలో విద్యను అభ్యసించి అన్ని రంగాల్లో ముందు ఉంటారని, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత మధ్యాహ్న భోజన పథకం, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలతో పాటు నాణ్యమైన విద్యాబోధన అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్, శ్రీరాములు, మెప్మాబృందం, సర్కిల్ ఇన్‌స్పెక్టర్, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, చంద్రశేకర్ అజాద్, పూర్ణచందర్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, అధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్ చదివే విద్యార్థినిలకు ఉచిత హాస్టల్ సౌకర్యం

*బయ్యారం,జూన్6,ప్రభాతవార్త:*
బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థినిలకు ప్రభుత్వ పోస్ట్‌మెట్రిక్ బాలికల వసతిగృహం నందు ఉచిత భోజన, వసతి సౌకర్యం కల్పించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్, హాస్టల్ వార్డెలు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ బయ్యారం జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థినిలకు వసతిగృహంలో ఎలాంటి సమస్యలు తలెత్తవన్నారు. ఇంటర్‌తో పాటు డిగ్రీ చదువుకునే విద్యార్థినిలు ప్రభుత్వ వసతిగృహాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పేదల సొంతిల్లు కల సాకారం

*మరిపెడ,జూన్6,ప్రభాతవార్త:*



అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరితో ఎన్నో ఏళ్ల నుండి వేచిచూస్తున్న పేదల కలను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి మండలంలోని అబ్బాయిపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసిడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.5లక్షల బిల్లు చెల్లిస్తుందన్నారు. సకాలంలో ఇళ్లు పూర్తిచేసుకొని ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ప్రభుత్వ ఎస్టిమేసన్ ప్రకారం ఇళ్లు నిర్మించుకోవాలని లేనియెడల బిల్లు నష్టపోవాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వ నియమ నిబందనలకు అనుగుణంగా ఇళ్లు నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బొమ్మరెడ్డి శ్రీలక్ష్మి, కారోబార్ యాదగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, నాయకులు షరీఫ్, వీరయ్య, మల్లయ్య, ఉపేందర్, బాబు, సోమ్లనాయక్, బాలు, లబ్ధిదారులు సౌజన్య, సంధ్య, మంగమ్మ, సోని, సావిత్రి, గంగ, ఉప్పలమ్మ, లక్ష్మి, జయమ్మ, చిలకమ్మ, రాధిక, ఉమ, రవణమ్మ, రజిని, మల్లమ్మ, నాగమ్మ, నాగలక్ష్మి, భద్రమ్మ, రాధ, తదితరులు పాల్గొన్నారు.

## సమతూల్య ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

*మరిపెడ,జూన్6,ప్రభాతవార్త:*



అంగన్వాడి కేంద్రంలో అందజేసే సమతూల్య ఆహారాన్ని గర్భిణిలు, బాలింతలు, చిన్నారులతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని అంగన్వాడి టీచర్ ముదిరెడ్డి శ్రీలత అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలోని ఓసి అంగన్వాడి సెంటర్‌లో బాలనాగు ఉపేందర్, శ్రావణిల కుమార్తె భవ్యశ్రీ అన్నప్రాసన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రానికి ప్రీస్కూల్ పిల్లలను పంపించాలని కేంద్రం ద్వారా అందించే పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అంగన్వాడిలో ఇచ్చే బలవర్ధక ఆహారంతో చిన్నారులు త్వరితగతిన ఎదుగుతారన్నారు. ఆరు నెలలు నిండిన ప్రతి చిన్నారికి అంగన్వాడి కేంద్రంలో బాలామృతం ఇస్తామన్నారు. పోషక విలువలు కలిగిన పాలు, గ్రుడ్లు, ఆకుకూరలు, పప్పు, చిరుధాన్యాలు తదితర ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా రక్తహీనత తదితర సమస్యలు తలెత్తకుండా ఉంటుందన్నారు. అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారం అందిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తామన్నారు. చిన్నారులను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని ఆమె కోరారు. శివమణికంఠ, ఆయా, గర్భిణిలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలికను పోలీసులకు అప్పగింత

*మహబూబాబాద్ టౌన్,జూన్6,ప్రభాతవార్త:*



బయ్యారం మండలకేంద్రానికి చెందిన మానస అనే బాలిక శుక్రవారం మహబూబాబాద్‌లో తప్పిపోయింది. తప్పిపోయిన బాలిక రైలుపట్టాలు దాటుతుండగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు శంతన్ రామరాజు కాపాడారు. వివరాల్లోకి వెళితె.. ఉదయం 8గంటలకు తండ్రితో పాటు మానుకోటకు వచ్చిన బాలిక స్థానిక కోర్టు సమీపంలో తప్పిపోయింది. ఆకలితో ఉన్న బాలికలను శంతన్‌రామరాజు ఇంటికి తీసుకెళ్లి భోజనం పెట్టి అనంతరం పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పెండ్యాల దేవేందర్ ద్వారా బాలిక బందువులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి సీఐ సమక్షంలో బాలికను తీసుకెళ్లిరు. ఈ సందర్భంగా బాలికను కాపాడిన శంతన్ రామరాజును టౌన్ సిఐ దేవేందర్ ప్రత్యేకంగా అభినందించారు.

## నూతనోత్సాహంతో జయశంకర్ బడిబాట

*బయ్యారం,జూన్6,ప్రభాతవార్త:*
మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు దేవేంద్రచారి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని అలాగే తెలుగు, ఇంగ్లీష్ మాద్యమాల్లో బోధన ఉంటుందన్నారు. ఉన్నతమైన విద్యా అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు ఉండడం, ఆహ్లాదకరమైన వాతావరణం, దుస్తుల పంపిణీతో పాటు నోట్‌పుస్తకాల పంపిణీ ఉంటుందన్నారు. అనంతరం జయశంకర్ బడిబాట కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రీధర్, వెంకటేశ్వర్‌రావు, బిక్షం, రామేశ్వరరావు, రవీందర్, దస్తగిరి, శ్రీనివాస్, లక్ష్మయ్య, హతిరాం విజయ, నజీమా, సైదాబీలు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాల్లో ఏడిఏ అకస్మిక తనిఖీలు

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్6,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని మన గ్రోమోర్ ఎరువుల దుకాణంతో పాటు పలు ఎరువుల దుకాణాల్లో శుక్రవారం ఏడిఏ అజ్మీర శ్రీనివాసరావు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఫిజికల్ స్టాక్ వివరాలు, ధరల పట్టికలు రైతులకు కనపడే విధంగా ప్రదర్శించాలన్నారు. రైతులు ఎక్కువ మోతాదులో రసాయనిక ఎరువులు వాడవద్దని వాటి స్థానంలో పచ్చిరొట్ట విత్తనాలను వినియోగించుకొని భూసారాన్ని కాపాడాలని రైతులకు సూచించారు. మహబూబాబాద్ డివిజన్ పరిధిలో పచ్చిరొట్ట విత్తనాలు, జీలుగులు, జనుములు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

## గంధంపల్లిలో ఘనంగా ఎంపి బలరాంనాయక్ జన్మదిన వేడుకలు

*బయ్యారం,జూన్6,ప్రభాతవార్త:*



బయ్యారం మండలం కొత్తపేట-గంధంపల్లి పంచాయతీ పరిధిలోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద మహబూబాబాద్ ఎంపి పొరిక బలరాంనాయక్ జన్మదిన వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జూలకంటి సీతారాంరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి ఎంపికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్, కడియాల వెంకటరామయ్య, కారుపోతుల రామ్మూర్తి, చల్లా సురేష్, కొలిపాక రవి, పుల్లూరి బాలరాజు, బుర్ర దుర్గారావు, భూక్య శ్రీను, బాలకృష్ణ, గట్టు శ్రీను, నిమ్మగడ్డ శివ, భూక్య సతీష్, జంపాల కుమార్, మాచర్ల చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి

*మరిపెడ,జూన్6,ప్రభాతవార్త:*
ప్రజలు సీజనల్ వ్యాదుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకున్నట్లైతే వ్యాదులు దరిచేరవని మరిపెడ ప్రాథమిక వైద్యాధికారి గుగులోతు రవి అన్నారు. 100రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం మరిపెడ మున్సిపాలిటి సిబ్బందికి, మెప్మాసిబ్బందికి ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేసి బిపి, షుగర్, రోమ్ము,గర్భాశయ క్యాన్సర్ తదితర వ్యాదులకు స్కీనింగ్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ భోజనం చేసే ముందు కాళ్లు, చేతులు సబ్బుతో పరిశుభ్రంగా కడుక్కోవాలన్నారు. మురుగునీరు నిల్వ ఉన్నచోట కిరోసిన్, ఆయిల్‌బాల్స్ వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన సిబ్బంది డాక్టర్ స్వామి, సాయిశ్రీ, సిరి, సరిత, ఏఎన్‌ఎం నర్సుబాయి, నాగమణి, హెల్త్ అసిస్టెంట్ వీరన్న, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేయూలో పీడీఎస్‌యు రౌండ్‌టేబుల్ సమావేశం అడ్డుకున్న పోలీసులు

**- మావోయిస్టులతో శాంతిచర్చలు జరపాలి**

**- పౌరహక్కులసంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొ.లక్ష్మణ్ డిమాండ్**

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 6 ప్రభాతవార్త :*




మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, ఆపరేషన్ కగార్‌ను ఆపివేయాలని కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించాలని కోరుతూ శుక్రవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ బిల్డింగు లో తలపెట్టిన రౌండ్ టేబుల్ సమావేశాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభం జరిగే రౌండర్ సమావేశానికి హాజరవడానికి వివిధ ప్రజా సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు హాజరయ్యారు. సమావేశం జరగకుండా ముందస్తుగా పోలీసులు ఫార్మసీ బిల్డింగ్ కువచ్చి కార్యక్రమం నిర్వహిస్తున్న పిడిఎస్‌యు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్‌ను పిలిచి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించవద్దని, సమావేశానికి అనుమతి లేదనిఅనడంతో ఆయన యూనివర్సిటీ రిజిస్టార్ ద్వారా అనుమతి పొందామని తెలిపినప్పటికీ సమావేశంను జరగనివ్వలేదు. దీంతో యూనివర్సిటీ ప్రిన్సిపల్ ఆఫీస్ నుండి ఫస్ట్ గేట్ వరకు నిరసన ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ లక్ష్మణ్ మాట్లాడుతూ మధ్య భారతంలో శాంతియుత వాతావరణం ఏర్పాటు చేయాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని పిడిఎస్‌యు ఆధ్వర్యంలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశం అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలు పౌర ప్రజాస్వామిక సంఘాలు అనేక కార్యక్రమాలు చేస్తున్నాయని రాష్ట్రంలో ఇటీవల జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు. ఇప్పుడు ఒక విద్యార్థి సంఘం నిర్వహించే ఈ సమావేశాన్ని ఎందుకు అడ్డుకున్నారని ఆయన ప్రశ్నించారు. సమావేశం నిర్వహించే గదికి పోలీసులే తాళాలు వేశారని ఇది ఎంతవరకు సమంజసమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వంద విధానాలు అమలు చేస్తున్నదని గత టిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వ విధానాలకు తేడాఏమీ లేదని ఇకముందు ఇలాంటి పద్ధతి అనుసరిస్తే గత ప్రభుత్వాలకుపట్టిన గతే పడుతుందని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, ఎన్కౌంటర్ హత్యలను ఆపేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాణి, నాయకులు జయంత్, టీపీఎఫ్ రాష్ట్ర నాయకులు బి.రమాదేవి, పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగరాజు, న్యూడెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు, పిడిఎస్‌యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బండి కోటేశ్వరరావు, భారత్ బచావో నాయకులు వెంగల్ రెడ్డి, ప్రవీణ్, పిడిఎస్యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అజయ్, డిఎస్‌ఏ నాయకులు శివ ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంగుల దయాకర్, ఎలకంటి రాజేందర్, ఉదయ్ సింగ్, చార్వాక బాసిరెడ్డి, జనగాం కుమార్‌స్వామి, హరిబాబుతోపాటు ఇతర విద్యార్థి సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## ఘనంగా ఎంపీ బలరాం నాయక్ జన్మదిన వేడుక

*ఇనుగుర్తి ప్రభాతవార్త జూన్ 6*



మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ జన్మదిన వేడుకలు శుక్రవారం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ జిల్లా నాయకులు బైరు అశోక్ గౌడ్, గుజ్జునూరి బాబురావు,చిన్నాల కట్టయ్య,మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము,మహిళా అధ్యక్షురాలు ఒర్రె కవిత,మామిడి జనార్ధన్,దేవులపల్లి వెంకన్న,వల్లంల మురళి,మహంకాళి రాము,రమేష్,కొంతం ప్రభాకర్,అల్లపు రాములు,కొట్టం చరణ్,గంజి తిరుపతిరెడ్డి,ఖలీల్ పాషా,శ్రీను తదితర నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

*ఇనుగుర్తి ప్రభాతవార్త జూన్ 6*

జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా జడ్.పి.హెచ్.ఎస్ ఇనుగుర్తి పాఠశాలలో ర్యాలీ మరియు గ్రామసభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో హరిప్రసాద్ పాల్గొన్నారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ శ్రీమతి రూపా రాణి మాట్లాడుతూ ఈ సంవత్సరం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు 100!! ఉత్తీర్ణత సాధించారని ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పుస్తకాలు ఉచిత నోట్ బుక్స్ మధ్యాహ్న భోజనం రాగిజావ డిజిటల్ విద్య క్రీడలు మొదలగు సౌకర్యాలు ఉంటాయి కావున ఈ సంవత్సరం ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా అందరూ గ్రామ పెద్దలు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు రాష్ట్ర బడ్జెట్లో 15!! కేటాయించడం శుభ పరిణామం అని ప్రభుత్వ పాఠశాలలను మౌలిక సదుపాయాలు త్రాగునీరు మూత్రశాలలు,విద్యుత్తు,ఫ్యాన్లు మరమ్మతులు,డిజిటల్, రంగులతో ప్రభుత్వ బడుల రూపురేఖలను పూర్తిగా మార్చివేసే దిశగా అడుగులు వేస్తుందని ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యా ప్రభుత్వ పాఠశాలలో మాత్రం లభిస్తుందని ప్రైవేట్ పాఠశాలల్లో కేవలం అంగు ఆర్భాటాలు తప్ప విద్యార్థిని సంపూర్ణ మానవునిగా తీర్చిదిద్దలేవని భారతదేశానికి శక్తివంతమైన యువకుల్ని అందించే శక్తి కేవలం ప్రభుత్వ పాఠశాలలకే ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్లు తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు




## వాస్తవ జీవిత సమస్యలను లోతుగా అర్థం చేసుకోవడమే నిజమైన పరిశీలన

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 6 ప్రభాతవార్త :*




కాకతీయ యూనివర్సిటీ రాజనీతిశాస్త్ర విభాగంలో విభాగ అధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన పరిశోధకుల అవగాహన తరగతులలో భాగంగా ప్రధాన వక్తగా పాల్గొన్న డాక్టర్ ఎం.స్వర్ణలత అసోసియేట్ ప్రొఫెసర్ పరిశీలనలో నమూనా పద్ధతుల మీద చర్చిస్తూ పరిశోధకునికి ఈ పద్ధతి చాలా అవసరమని ఎక్కువ జనాభా నుండి తన కావలసిన కొద్దిమందిని తీసుకొని పరిశీలన చేయాలని, ఈ క్రమంలో కొద్దిమంది అభిప్రాయమే మొత్తం మంది అభిప్రాయంగా తీసుకోవచ్చు దీని ప్రధానమైన ఉద్దేశం ప్రతినిధిగా చూపగల శాంపిల్‌ని ఎన్నుకోవడం, పక్షపాతం లేకుండా ఫలితాలు రాబట్టడం, నమూనా పద్ధతి ప్రకారం సమగ్ర జనాభా అంచనాలు వేయటం ఈ రకంగా పరిశోధకుడు ముఖ్యంగా ఈ నమూనాను రెండు రకాలుగా తీసుకోవచ్చునన్నారు. ఈ నమూనాలో ప్రతి ఒక్కరిని ఎంపిక చేసుకోవచ్చు లేదా తన పరిస్థితిని బట్టి కొంతమందిని ఎంపిక చేసి ఫలితాలు రాబట్ట వచ్చునన్నారు. కేస్ స్టడీ అనేది పరిశోధనలో చాలా ప్రాముఖ్యత కలిగినదని తెలియజేశారు. ఈ అవగాహన క్లాసులలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులైన డాక్టర్ కృష్ణయ్య బిఓ ఎస్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ నాగరాజు, రాజనీతి శాస్త్ర రీసెర్చ్ స్కాలర్స్ వివిధ సామాజిక శాస్త్రాలకు సంబంధించిన పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన మ్యూజిక్ డైరెక్టర్ తేజ ప్రస్థానం

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 6 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రంలో మరో నూతన మ్యూజిక్ డైరెక్టర్ తేజ కునూరు తన తొలి సినిమా "బద్మాషులు" తో మ్యూజిక్ డైరెక్టర్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. బద్మాషులు సినిమా తెలంగాణ, ఆంధ్రప్రాంతాలలో విడుదలై మంచి టాక్ ను పొందుతుందని వారు తెలిపారు. ఈ ఈవెంట్ ప్రీ రిలీజ్‌కు హనుమకొండ వాస్తవ్యులు దర్శకులు తరుణ్ భాస్కర్ విచ్చేసి మాట్లాడుతూ తేజకు మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు. హనుమకొండ ప్రాంతానికి చెందిన తేజ ప్రాథమిక విద్యాభ్యాసం మొత్తం హనుమకొండలో జరిగింది. తన తొలి సినిమాలో మ్యూజిక్ అద్భుతంగా ఉందని ప్రేక్షకులు తెలుపుతున్నారు. తేజను పలువురు కుటుంబ సభ్యులు బంధువులు స్నేహితులు అభినందనలు తెలిపి మునుముందు చాలా సినిమాలకు మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేసి మంచి పేరు సంపాదించుకొని ఉన్నత శిఖరాలు ఎదగాలని వారు కోరారు.

## గోవులను తరళిస్తున్న వ్యక్తిని పట్టుకున్న బిజెపి నాయకులు

**-పోలిస్టేషన్‌లో గోవులను అప్పగింత**

*నల్లబెల్లి, జూన్ 6, ప్రభాతవార్త*



బక్రీద్ పండుగను పురస్కరించుకొని గోవధ కోసం తరళిస్తుండగా గోవులను బిజెపి నాయకులు పట్టుకొని పోలీస్ స్టేషన్‌లో అప్పగించిన సంఘటన శుక్రవారం రాత్రి వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో చోటు చేసుకుంది. స్థానిక పోలిసులు, బిజెపి నాయకుల కథనం ప్రకారం మండలంలోని మూడు చెక్కలపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గోవద కోసం రెండు లేగ దూడలను మండల కేంద్రానికి చెందిన గోవు మాంసం విక్రయించే వ్యక్తులకు విక్రయించాడు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం, భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు గోవదలను నిషేధించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ కొందరు ఇలా గోవులను గోవదకు తరలించి గోవులను అమానుషంగా చంపి ఆ మాంసాన్ని విక్రయంచడం బాధాకరమని బిజెపి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినప్పటికీ ఇలా చాటు మాటుగా గోవులను వదరకు తీసుకువెళ్లడం పట్ల పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో రెండు గోవులను అక్రమంగా తరళిస్తున్నట్లు సమాచారం. గోవులను విక్రయించిన వ్యక్తితో పాటు కొనుగోలుకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులతో పాటు జంతు ప్రేమికులు పోలీసులను కోరారు. స్థానిక పోలీసులు పట్టుకున్న గోవులను గోశాలకు తరళించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది.

## స్వంతింటి కల నెరవేరుస్తున్న ప్రభుత్వం

### ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్

*గూడూరు, జూన్ 6, ప్రభాతవార్త*

రాష్ట్రంలో పేదవాడి స్వంతింటి కలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అంకితభావంతో పని చేస్తున్నదని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మండలంలోని బొల్లెపెల్లి,



గుండెంగ, భూపతిపేట, బొద్దుగొండ గ్రామాలలో శుక్రవారం ఆయన పర్యటించి పరిసర వివిధ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేసారు. ఇందిరమ్మ గృహనిర్మాణాలకు లాంఛనంగా భూమిపూజ చేసారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సకాలంలో గృహాల నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు సూచించారు. ఇదిలా ఉండగా తన పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే శుక్రవారం బొల్లెపెల్లి గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో కూడా పాల్గొని ధరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ధరఖాస్తులు ఇచ్చేందుకొచ్చిన రైతులతో మాట్లాడి భూభారతి ప్రయోజనాల గురించి వివరించారు. గత ప్రభుత్వం అమలు చేసిన ధరణి పోర్టల్ ద్వారా నష్టపోయిన రైతులందరికీ భూభారతి ద్వారా లబ్ది చేకూరుతుందన్నారు. భూభారతి ద్వారా పేదల భూములకు రక్షణ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిడిఓ వీరస్వామి, తహసిల్దార్ నాగభవాని, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను పరిశీలించిన ఆర్డీఓ

*గూడూరు, జూన్ 6, ప్రభాతవార్త*

మండలంలోని బొల్లెపెల్లి, దామరవంచ గ్రామాలలో శుక్రవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులను మహబూబాబాద్ ఆర్డీఓ కృష్ణవేణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రైతుల నుండి ధరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. దీనికి సంబంధించి ఆర్డీఓ పలు సూచనలు చేసారు. రెవెన్యూ సదస్సులకు రైతుల నుండి వస్తున్న స్పందన గురించి అడిగి తెలుసుకున్నారు. నాల్గవరోజు నిర్వహించిన సదస్సులో బొల్లెపెల్లి గ్రామంలో 223, దామరవంచ గ్రామంలో 242 ధరఖాస్తులు అందినట్లు తహసిల్దార్ నాగభవాని, డిప్యూటీ తహసిల్దార్ కోమల తెలిపారు. సాదాబైనామాకు సంబంధించి రెండు గ్రామాల నుండి 229 ధరఖాస్తులు అందగా ఎల్‌టిఆర్ కేసులకు సంబంధించి 218 ధరఖాస్తులు అందినట్లు తెలిపారు. బొల్లెపెల్లి గ్రామంలో నిర్వహించిన ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్ కూడా పరిశీలించారు.



## ప్రతి గిరిజన పాఠశాలలో అడ్మిషన్లు చేయాలి

*గూడూరు, జూన్ 6, ప్రభాతవార్త*

మండలంలోని ప్రతి గిరిజన సంక్షేమశాఖ పాఠశాలలో పది నుండి ఇరవై



మంది విద్యార్థులను చేర్పించే విధంగా బడిబాట ద్వారా ఉపాధ్యాయులు కృషి చేయాలని టిడబ్ల్యుడిప్యూటీ డైరెక్టర్ దేశిరాంనాయక్ కోరారు. పట్టణంలోని చంద్రుగూడెం బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం ఆయన గిరిజన పాఠశాలల బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాలల్లో చేరిన విద్యార్థులందరికీ ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎసిఎంఓ బి రాములు, ఎస్‌సిఆర్పీ వాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిని సందర్శించిన జిల్లా అధికారులు

*గూడూరు, జూన్ 6, ప్రభాతవార్త*

మండలంలోని తీగలవేణి పిహెచ్‌సిని జిల్లా మెటర్నల్ అండ్ చైల్డ్‌హెల్త్



అధికారి సారంగం, ఇమ్యూనైజేషన్ అధికారి లక్ష్మీనారాయణలు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వర్షాకాలం సీజన్‌కు సంబంధించి సీజనల్ వ్యాధుల గురించి వైద్యాధికారి రాంబాబు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేసారు. హైరిస్క్ గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. పిహెచ్‌సి భవనాన్ని, పరిసరాలను, ఇక్విప్‌మెంట్‌ను పరిశీలించారు. అన్ని రకాల నిర్వహణ రిజిష్టర్లను తనిఖీ చేసారు.

## గూడూరులో ఎంపి జన్మదిన వేడుక

*గూడూరు, జూన్ 6, ప్రభాతవార్త*

మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్ జన్మదిన వేడుకలను గూడూరులో మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం జరుపుకున్నారు. ఈమేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన కేక్ కట్ చేసి ఎంపికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి యాకుబ్‌పాషా, కన్నబోయిన వెంకన్న, యాదగిరి, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.






## బడిబాట..అమ్మ ఒడి లాంటిది

### బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించండి

*కొత్తగూడ జూన్ 06 ప్రభాత వార్త*

బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలంటూ శుక్రవారం ఎంపియుపిఎస్ కొత్తగూడ ప్రధానో పాధ్యాయురాలు, మరియు



ఉపాధ్యాయబృందం ఆధ్వర్యంలో గ్రామపంచాయితి ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్య క్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించి ప్రభుత్వబడిలో చేర్పించాలని, నాణ్యమైన విద్య అందించాలని ప్రతిజ్ఞ చేశారు.బడి ఈడు పిల్లలందరి ప్రధానో పాధ్యాయురాలు గుమ్మడి లలిత అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి గుమ్మడి లక్ష్మి ్మనారాయణ, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి పాల్గొని బడి బాట నుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటి అధ్యక్షులు శ్రీమతి ఎంపెల్లి లక్ష్మి ్మ, ఉపాధ్యాయులు సరస్వతి, మోహన్, రమేష్, రాధిక, భారతి, శంకరయ్య, భరత్ రమ, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ ను కలిసిన బిఎల్వోలు

*కొత్తగూడ జూన్ 6 ప్రభతవార్త*

ఇటీవల బదిలీపై విధుల్లో చేరిన తాసిల్దార్ రాజును శుక్రవారం



మండలంలోని బి ఎల్ వోలు తాసిల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పరిచయ కార్యక్రమం చేసుకొని శాలువ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహేందర్, రాజు, కృష్ణ ప్రసాద్, రవి, దేవ్ సింగ్, రవీందర్ సుధాకర్, మల్లికార్జున్ , శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగించాలి

*గూడూరు, జూన్ 6, ప్రభాతవార్త*

విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం కలిగించే విధంగా ఉపాధ్యాయులు వ్యవహరించాలని, బడి బయట ఉన్న బడిఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించే భాధ్యతను తీసుకోవాలని ఎంపిడిఓ వీరస్వామి కోరారు. గూడూరులో బాలుర, బాలికల ఉన్నతపాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని స్థానిక గ్రామపంచాయతి కార్యాలయం వద్ద ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గిపోతున్నదని, ఒకప్పుడు ఒకో తరగతికి ఒకో గదిని ఉపయోగించిన పరిస్థితి ఉండగా ఈరోజుల్లో అన్ని తరగతులకు కలిపి ఒకే గదిలో విద్యాబోధన చేయాల్సిన పరిస్థితికి విద్యార్థుల సంఖ్య తగ్గిపోయిందన్నారు. ప్రభుత్వం విద్యాభివృద్ది కొరకు చేస్తున్న కృషిని తల్లిదండ్రులు గుర్తించాలని, ప్రభుత్వ పాఠశాలల ద్వారానే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు బడిబాట ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపిఓ సత్యనారాయణ, కార్యదర్శి అశోక్, సిఆర్‌పి సరిత, ఉపాధ్యాయులు హరిశంకర్, శరత్‌బాబు, శ్రీనివాస్, శ్రీధర్, రాజు, అనిల్‌కుమార్, యాకలక్ష్మి, సులోచన, ప్రమీల, సంధ్యారాణి, జయశ్రీ, అంగన్వాడీ టీచర్లు మంగమ్మ, రామక్క, ఉమ, మాజీ ప్రజాప్రతినిధులు కొమ్ములునాయక్, రసూల్, గంగయ్య, పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

అయోధ్యాపురంలో బడిబాట ర్యాలీ.....

మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో ఎమ్మీఓ రవికుమార్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో బడిబాట కరపత్రాలను ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రైతులు వ్యవసాయేతర రంగాలపై దృష్టి పెట్టాలి

## -జిల్లా కలెక్టర్ సత్యశారదదేవి



చెన్నారావుపేట, జూన్ 6, ప్రభాతవార్త

కేవలం వ్యవసాయ ఆధారిత పంటలే కాకుండా రైతులు ఇతర అనుబంధ రంగాలపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. మామునూరు కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ యాత్ర కార్యక్రమం మండలంలోని అమీనాబాద్ గ్రామంలో శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయమే కాకుండా రైతులు పశుపోషణ చేపల పెంపకం, కోళ్ల పెంపకం, కూరగాయల సాగు వంటి ఎన్నో రకాల అనుబంధ రంగాలు ఉన్నాయన్నారు.



అలాంటి వాటితో రైతులకు తగిన లాభాలు వస్తాయన్నారు. జిల్లాలోని నర్సంపేట డివిజన్‌లో రైతులు వరి పంట ఆలస్యం కాకుండా ముందుగానే వేయాలన్నారు. సేంద్రీయ వ్యవసాయ పద్దతులు పాటించడం ఎంతో మంచిదన్నారు. రైతులు ఆదాయాన్ని పెంచే మార్గాలను ఎంచుకోవాలన్నారు. కాగా ఈ ఏడాది రబిలో 1.8లక్షల క్వింటాళ్ల వరి ధాన్యం సేకరించడం జరిగిందన్నారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంతో రైతులకు పలు సలహాలు సూచనలు అందించారు. అలాగే నోడల్ ఆఫీసర్ రాజన్న ప్రోగ్రాం కోఆర్డినేటర్ కేవికే జిల్లా వ్యవసాయాధికారిని అనురాధ పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ బాలకృష్ణ, ఏడిఏ దామోదర్‌రెడ్డి, వ్యవసాయ శాస్త్రవేత్తలు రాజు, సతీష్‌చంద్ర, ఏవో గోపాల్‌రెడ్డిలు రైతులకు సలహాలు సూచనలు అందించారు.



### -రెవిన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలి....

కాగా భూభారతి రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. అమీనాబాద్‌లో కొనసాగుతున్న భూభారతి రెవిన్యూ సదస్సును కలెక్టర్ సందర్శించారు. సదస్సు నిర్వహణ ఎలా చేస్తున్నారు. దరఖాస్తుల ప్రక్రియ ఎలా జరుగుతుందో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల నుండి వచ్చే దరఖాస్తులను సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. గ్రామ మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. దరఖాస్తులు స్వీకరిస్తూ సమస్యలు నివృతి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఫణికుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గార్ల సిహెచ్‌సిలో మహిళా వైద్యురాలిని నియమించాలి

గార్ల, జూన్6 ప్రభాతవార్త:

గార్లమండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో శాశ్వత పద్దతిలో మహిళా వైద్యురాలు(గైనకాలజిస్ట్), చిన్నపిల్లల వైద్యులను నియమించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిని తెలంగాణ జనసమితి రాష్ట్రనాయకులు గినాన్నరపు మురళితారకరామారావు కోరారు. జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలోని జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళిధర్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆసుపత్రి సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం



అందించి కోరారు. ఈసందర్బంగా మురళి తారక రామారావు మాట్లాడుతు నూతనంగా నిర్మించిన 30పడకల స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో స్త్రీల సమస్యలతో బాధపడుతు మహిళలు, స్త్రీలు మహిళా వైద్యురాలు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రసవం, తదితర సమస్యల గూర్చి పట్టణ ప్రాంత ప్రవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తు ఆర్ధిక స్థోమత లేకపోయినా ప్రత్యామ్నాయంగా చేసేది లేకపోవడంతో పట్టణ ప్రాంతాలకు వెళ్ళాల్సిన దౌర్భాగ్యం ఏర్పడిందని ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమాలోచనలు చేసి స్త్రీల వైద్యనిపుణులు, పిల్లల వైద్యనిపుణులు నియమించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో టిజెఎస్ జిల్లా నాయకులు, తదితరులున్నారు.

# ప్రభుత్వ బడుల బలోపేతానికి ప్రతిఒక్కరు సహకరించాలి

గార్ల, జూన్6 ప్రభాతవార్త:

అనుభవం, అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు బోధిస్తున్న ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ప్రభుత్వ బడుల్లోనే మీపిల్లలను చేర్పించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఎంపిడిఓ మంగమ్మ, మండల విద్యాధికారి మంకిడి వీరభద్రరావు కోరారు. ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్పించాలని ర్యాలీ నిర్వహించి స్థానిక నెహ్రూసెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలో అనుభవం, అర్హత కలిగిన ఉపాధ్యాయులతో ఉచితంగా నాణ్యమైన విద్యను



అందించడమే కాక ఉచితంగా పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, టై,బెల్టు,లు, మధ్యాహ్న బోజన వసతి ప్రభుత్వం అందిస్తుందన్నారు. మండలంలో అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈవిద్యాసంవత్సరంలో నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు భవిష్యత్‌లో ఉన్నత విద్యకూడ ఉచితం పొందడానికి అవకాశం ఉందని, మీపిల్లలకు బంగారు భవిష్యత్ అందించుటకు ప్రభుత్వ బడులలో మీపిల్లలను చేర్పించి సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల, కస్తూరిబా, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్లు, గ్రామపంచాయితీ కార్యదర్శి కిషన్, తదితరులున్నారు.

# భూ భారతితో రైతుల సమస్యలు శాశ్వతంగా పరిష్కారం

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

బచ్చన్నపేట, జూన్ 6 ప్రభాతవార్త :



భూభారతి (ఆర్.వో.ఆర్) చట్టంతో రైతుల సమస్యలకు శాశ్వతంగా పరిష్కార మార్గాలు చూపుతాయని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. శుక్రవారం భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ తీరును పరిశీలించేందుకు కలెక్టర్ మండలంలోని కోన్నె గ్రామంలోని హైస్కూల్ ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులు పూర్తి చేసేటప్పుడు తమ సమస్యలను వివరించి చెప్పినప్పుడే పరిష్కారం లభిస్తుందన్నారు. దరఖాస్తు వ్రాసేటప్పుడు తగిన ఆధారపత్రాలను అధికారులకు చూపించాలని రైతులకు తెలియజేశారు. రెవెన్యూ అధికారులు కూడా రెవెన్యూ సదస్సులను సమర్థవంతంగా నిర్వహించాలని, రైతుల సమస్యలను పూర్తి వివరాలతో రికార్డులలో నమోదు చేయాలని తెలిపారు. సదస్సుకు వచ్చే ప్రతీఒక్కరి వద్ద దరఖాస్తు స్వీకరించాలన్నారు. ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు అధికారులు తప్పనిసరిగా విధులలో ఉండాలని అవసరమైతే సాయంత్రం 6గంటల వరకు ఉండి రైతు సమస్యలను పరిష్కరించాలన్నారు. దరఖాస్తు చేయడం కోసం వచ్చేవారికి హెల్ప్ డెస్క్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని రైతులకు తెలియజేశారు. రైతుల సమస్యలను పరిష్కరించాలన్నదే ప్రభుత్వ చేయమని అన్నారు. ఈ సదస్సులో ఆర్డిఓ గోపి రామ్, బచ్చన్నపేట తహసీల్దార్ ఫణికిశోర్, రెవెన్యూ సిబ్బంది, సెక్రటరీ రాజశేఖర్, గ్రామస్తులు కోడూరు శివకుమార్ గౌడ్, రామాంజనేయులు, పట్నం శెట్టి భద్రయ్య, అభినయ్, పిట్టల బాలరాజు, చెవిటి రామయ్య, రఘుపతి పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత నాది

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి రూరల్, జూన్ 06, ప్రభాతవార్త:

పేదవాడి సొంతింటి కల ను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష ్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.. శుక్రవారం భూపాలపల్లి మండలంలోని అడవి గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటించారు కమలాపూర్ నాగారం ఆజం నగర్ నందిగామ పంబాపూర్ దూదేకులపల్లి గొల్ల బుద్ధారం రాంపూర్ ఆముదాలపల్లి కొంపెల్లి గూడాడుపల్లి గొర్లవీడు వజినేపెల్లి నేరేడుపల్లి ఎస్ఎం కొత్తపెల్లి మొరంచపల్లి శ్యామ్ నగర్, గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా గ్రామాలలో ఇందిర లబ్ధిదారులకు మంజూరు పత్రాలను జిల్లా హౌసింగ్ పీడీ లోకి లాల్ ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా వేదికలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవాడి సొంత ఇంటికలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష ్యమని ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన బాగుంటుందన్నారు, గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇల్లు మంజూరు చేస్తుందని అన్నారు ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు జరుగా బోయే అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ వాయిదా

ప్రభాత వార్త ఏల్కతుర్తి



మండలములోని ధామెర గ్రామములో నేడు అనగా 7న జరుగబోయే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ వాయిదా వేస్తున్నట్లు కమిటీ అధ్యక్షులు గుర్రపు శ్రీనివాస్ (గంప) అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనివార్య కారణాల వల్ల విగ్రహ ఆవిష్కరణ వాయిదా వేస్తున్నామని శ్రీనివాస్ అన్నారు అంబేద్కర్ వాదులు కవులు, కళాకారులు, మేధావులు, జర్నలిస్టుల రాజకీయ నాయకులు యువకులు... గమణించగలరిని సంఘం తరపున వెడుకుంటున్నం తదుపరి తేది పత్రికల ద్వార మళ్ళీ ప్రచురిస్థామాని ఈ సందర్భంగా అన్నారు.....

# హనుమకొండ జిల్లాలో బడిబాట కార్యక్రమం గ్రామసభలు

ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం జూన్ 6 :..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం, పాఠశాల విద్యాశాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ రోజు బడిబాట కార్యక్రమం అధికారికంగా జిల్లాలోని పాఠశాలలు ఉన్న అన్ని గ్రామాలలో గ్రామసభ తో ప్రారంభం చేయడం జరిగింది. ఖాజీపేట మండలం మడికొండ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి అధ్యక్షతన జరిగిన గ్రామసభకు ముఖ్య అతిధిగా పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు సత్యనారాయణ రెడ్డి హజరయ్యారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, గ్రామపెద్దలు, అంగన్వాడి టీచర్స్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, మహిళా సంఘ సభ్యులు మరియూ యువకులు హజరైన ఈ సమావేశం లో ఆర్ జె డి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ " బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదివే ప్రభుత్వ బడులలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని కోరారు. గ్రామీణ, పట్టణ



ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు తమ పరిధిలో గల ఆవాస ప్రాంతం లో ప్రతీ ఇంటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలను వివరించి, ప్రభుత్వ బడి పట్ల తల్లితండ్రులకు విశ్వాసం కల్పించాలని సూచించారు. ఈ విద్యాసంవ త్స రంవిద్యార్థులకు కృత్రిమ మేధ (ఆర్టిఫిషల్ ఇంటెలేజెన్సీ ). విధానంలో తరగతి బోధన ఉంటుందని దానికి అనుగుణంగా పాఠాల రూపకల్పన జరిగిందని వివరించారు. లక్షల రూపాయల వ్యయంతో డిజిటల్ తరగతి గదులను ఏర్పాటు చేయటం జరిగిందని చెప్పారు. ఆంగ్ల భాష నైపుణ్యం పెంచడానికి, ఎన్ ఎం ఎం ఎస్, గురుకుల, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్, మెడిసిన్ వంటి పోటీ పరీక్షల తయారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు, కృత్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, రెండు జతల ఏకరూప దుస్తులు ఇవ్వడం గ్రంధాలయం, ప్రయోగశాల ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం బడిబాట కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్య పెంచాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ మొబిలైజింగ్ అధికారి బద్దం సుదర్శన్ రెడ్డి, మండల విద్యాధికారి మనోజ్ కుమార్, రిటైర్డ్ ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి, ప్రాధమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, మాల కొండారెడ్డి పాల్గొన్నారు.

# ఉప్పరపల్లిలో వాటర్‌ప్లాంటు ప్రారంభం

కేసముద్రం, జూన్ 6, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో స్ట్రీట్‌కాస్ సంస్థ సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసి మినరల్ వాటర్ ప్లాంటును ఆ సంస్థ ఛీఫ్ అడ్వైజర్ కటికనేని నిహాల్‌కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ గ్రామ మాజీ సర్పంచ్ మహేశ్వరచారి చొరవతో రూ.1.50లక్షల విలువగల మంచినీటి శుద్ధీకరణ పరికరాలను తమ సంస్థ ద్వారా అందజేయడం జరిగిందన్నారు. ఈ సంవత్స రమే ఏర్పాటు చేసుకున్న తమ సంస్థ ద్వారా సమాజానికి ఎంతో కొంత సహకరించాలని నిర్ణయించుకున్నామన్నారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా ఆదుకోవడానికి తమ సంస్థ సిద్దంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ధృవ్‌నారాయణ్, సుజిత, జయంత్, విష్ణులతో పాటు ప్లాంటు కమిటీ భాధ్యులు సంకు శ్రీనివాస్‌రెడ్డి, షాగంటి రాములు, కంది వెంకన్న, పబ్బతి నారాయణమ్మ, జోగు యాదమ్మ, మాజీ సర్పంచ్ మహేశ్వరచారి, మాజీ ఉపసర్పంచ్ ఏర్పుల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోడీ సుపరిపాలనతోనే దేశం అభివృద్ధి

తరిగొప్పుల, జూన్ 6 ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ 11సంవత్స రాల సంకల్పం, సాకారం, సుపరిపాలనలో భాగంగా మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు రమేష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ వికసిత్ భారత్ అమృతకాలం, సేవా సంపద, పేదల సంక్షేమం కోసం మోడీ చేసిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయంటే అవి 14, 15 ఫైనాన్స్ నిధులతోనే అని అన్నారు. అదేవిధంగా కరోనా కష్టకాలం నుండి ఇప్పటివరకు పేదలకు అందే ఉచిత రేషన్ బియ్యం, గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా అందుతున్నాయని అన్నారు. తదనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలునాటారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రాం బ్రహ్మాచారి, కొన్ని రాజు, తలకొక్కుల శ్రీనివాస్ యువమోర్చా నాయకులు చిలువేరి వెంకటేష్, బూత్ అధ్యక్షులు కనకరాజు, సాంబరాజు, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ఎంపి జన్మదిన వేడుకలో ఎమ్మెల్యే

కేసముద్రం, జూన్ 6, ప్రభాతవార్త

కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని బోడమంచ్యాతండాలో నిర్వహించిన మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్ జన్మదినవేడుకలో ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ పాల్గొని సందడి చేసారు. ఈ సందర్భంగా బర్త్‌డే కేక్‌ను ఎమ్మెల్యే కట్ చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన బలరాంనాయక్‌కు జన్మదిన శుభాకంక్షలు తెలిపి ఆయన భవిశ్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, దస్రునాయక్, బండారు వెంకన్న, కదిరె సురేందర్, అయూబ్‌ఖాన్, చందు, కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, మాలు, సాంబయ్య, గణేష్, ముజ్జు, సమీర్ తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మకుంట పనులు వేగవంతంగా చేపట్టాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

జనగామ టౌన్, జూన్ 6 ప్రభాతవార్త :

జనగామ పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ శుక్రవారం



మున్సిపల్ అధికారులతో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్నందున బతుకమ్మకుంట అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పనులను నాణ్యతతో చేపట్టాలన్నారు. చేపడుతున్న పనులను ఎప్పటికప్పుడు నివేదిక రూపంలో తెలియచేయాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గ్రామస్థులు సహకరించాలి

బచ్చన్నపేట, జూన్ 6 ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి గ్రామస్థులు సహకరించాలని ప్రభుత్వ ఉపాధ్యాయురాలు లావణ్య అన్నారు. శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా బచ్చన్నపేట మండలం గంగపూర్ ఎంపిపిఎస్ పాఠశాలలో



గ్రామస్తులతో బడిఈడు పిల్లలని బడిలో చేర్పించేందుకుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఉపాధ్యాయురాలు లావణ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు గ్రామస్తుల సహాకారం ఉండాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు మధ్యాన్నం భోజనం, పాఠ్య పుస్తకాలు ఎక్కరూప దుస్తులను అందిస్తుందని దీంతో తల్లిదండ్రులకు ఆర్థిక భారం కాకుండా ఉంటుందన్నారు. బడిఈడు పిల్లలు, బడిలోనే ఉండాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అన్నారు. ఈ కార్యక్రమంలోఅంగవాడి టీచర్, పంచాయితీ కార్యదర్శి గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్ఎంఎంఎస్ ఉపకార వేతనాలకు విద్యార్థుల ఎంపిక

పాలకుర్తి, జూన్ 6 ప్రభాతవార్త:

2024-25 విద్యా సంవత్స రానికి ఎనిమిదవ తరగతి విద్యార్థులు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్)కు ఎంపికైనట్లు పాలకుర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి తెలిపారు. బానోత్ సంధ్య, లావుడియా బేబీ, గుగులోతు జగన్ లకు ప్రతి సంవత్స రం 12వేల రూపాయల చొప్పున నాలుగు సంవత్స రాలు పాటు అందించబడతాయని పాఠశాల ఎన్ఎంఎంఎస్ పరీక్షల ఇంచార్జి ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.





- పాలకుర్తి మండలం జడ్పీహెచ్ఎస్ ఈరవెన్ను..:

పాలకుర్తి మండలం ఈరవెన్ను జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన గాదరి చరణ్, దామెర గీతిక, కాసోజు ప్రశాంతి, కూస సాత్వికలు ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్‌కు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేందర్ తెలియచేశారు. ఈసందర్భంగా విద్యార్థులను అభినందించారు.

# దోపిడీకి గురవుతున్న అన్నదాత !!

## విత్తనాల నుంచి ధాన్యం అమ్మేవరకూ..

(పరకాల ప్రభాత వార్త)

ఏ వ్యక్తి అయినా మనుగడ సాగించాలంటే తప్పనిసరిగా జీవించాలి. అందుకు తప్పకుండా ఆహారం తీసుకోవాలి. ఆ ఆహారాన్ని అందిస్తున్న అన్నదాతలను మరి మానవుడు ఎలా చూసుకోవాలి.. కానీ నేడు ఎలా చూసుకుంటున్నాడు. ఎక్కడికక్కడ, ఎవరికివారు, అందిన కాడల్లా అన్నదాతను ముంచడానికే ప్రయత్నిస్తున్నారు. సాయం చేసినట్టు ఎక్కడా కనిపించడం లేదు. తనతో పాటు జీవిస్తున్న ఇతరులకు ఆహారం అందించడానికి ఉదయం నుండి సాయంత్రం వరకు కష్టపడుతూ, ఎండకు, వానకు, చలికి ఓర్చుకొని ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తున్నారు రైతన్న. అలాంటి రైతన్నకు అన్నం తినే ప్రతీ ఒక్కరు సహాయం చేయాల్సింది పోయి.. అందిన కాడల్లా దోచుకుంటున్నారు. విత్తనాలు అమ్మేవారి నుండి మొదలుకొని చేతికొచ్చిన పంటను అమ్మే వరకు ప్రతీస్థాయిలో ప్రతి ఒక్కరు దోచుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. సాంకేతికత పెరిగిన కొద్ది రైతులకు మేలు జరగాల్సింది పోయి, ఆ సాంకేతికతను ఆధారంగా చేసుకుని రైతన్నల ఉసురు తీస్తున్నారు. నకిలీ విత్తనాల నుండి.. ధాన్యం తూకం వరకుపంట పండడానికి విత్తనాలే ముఖ్యం. విత్తనాల నుండి పంట చేతుకొచ్చి అమ్మే వరకు, అమ్మిన డబ్బులు తీసుకునే వరకు ఆయా దశలలో రైతన్నలను దోచుకుంటున్నారు. సమాజానికి మంచి ఆహారం అందించాలని, ప్రజల అవసరాల కోసం వాణిజ్య పంటలు అందించడానికి సిద్ధమైన రైతన్నలకు నకిలీ విత్తనాలను అంటగడుతూ, పంటలు పండకుండా మోసగిస్తున్నారు. నకిలీ విత్తనాలు అమ్ముతున్న వారిపై కేసులు అవుతున్నప్పటికీ, కొంతమంది వ్యాపారుల తీరులో మార్పు రావడం లేదు. నకిలీ విత్తనాలనే అంటగట్టడం వల్ల, పంటలు సరిగా పెరగక, పెరిగిన దిగుబడి రాక రైతులు నష్టపోతున్నారు. రసాయనక ఎరువుల అమ్మకాల్లో కూడా నకిలీ రసాయనాలను కొంత మంది వ్యాపారులు అంటగడుతున్నారు. దాని మూలంగా పంటలకున్న చీడపీడలు మరణించాల్సింది పోయి, పంటలే దెబ్బతింటున్నాయి. అకాల వర్షాలకు, నీటి కొరతతో ఇబ్బందులు తట్టుకొని పంటను పండించిన రైతన్నలు, ఆ పంటలు అమ్ముకుందామంటే తూకంలో మోసం చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు రైతులను మోసగిస్తూ దొరికిపోయారు. హమాలీ వారు నిర్ణయించిన ధరల కంటే ఎక్కువ ధరలను రైతుల నుండి వసూలు చేస్తున్నారు. ధాన్యం ఎత్తే వారు చాట పేరిట ధాన్యం తీసుకుంటున్నారు. తూకంలో 40 కిలోలు ఉండాల్సింది పోయి 42 కిలోల వరకు తూకం వేస్తున్నారు. లారీలో ఎక్కించాలంటే మామూలు, లారీ రైస్ మిల్లుకు పోవాలన్న మామూలు ఇవ్వాల్సిందే. తీరా రైస్ మిల్లుకు చేరిన తర్వాత తూకం తక్కువైందని, ధాన్యంలో పొల్లు ఉందని, ధాన్యం తడిచిందని కొంతమంది రైస్ మిల్లు యజమానులు పంపించిన ధాన్యాన్ని తక్కువ క్వింటాలుగా చూపుతున్నారు. మద్దతు ధర విషయంలో కూడా రైతు పండించిన ధరకు దక్కడం లేదు. ఇలా ప్రతి విషయంలో రైతులను మోసగిస్తున్నారు. ప్రభుత్వం కూడా రైతు పండించిన పంటను మొత్తం కొనకుండా ఇబ్బందులకు గురిచేస్తుంది. దేశానికి అన్నం పెట్టే రైతన్నను మోసగిస్తే, అదే రైతన్న వ్యవసాయాన్ని బందు చేస్తే ఊహించడమే కష్టం. ఇప్పటికైనా వ్యాపారులు, ధాన్యం తూకం వేసేవారు, ప్రభుత్వం, ఎరువులు అమ్మే వ్యాపారులు రైతన్నల పక్షాన ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఇందిరమ్మ లబ్ధిదారులు పనులు ప్రారంభించాలి

## ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు

పరకాల జూన్ 6 (ప్రభాత వార్త)

ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు 15 రోజులలోపు నిర్మాణం ప్రారంభం చేసుకోవాలనీ పరకాల ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం పరకాల మండలంలోని కామారెడ్డి పల్లి లో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన లబ్దిదారుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ,నిర్మాణంలో ఏలాంటి అవకతవకలు జరుగకుండా ప్రభుత్వం జారీ చేసిన నియమ నిబంధనల మేరకే నిర్మించాలని అన్నారు. ఇంటిని 400 నుండి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో మాత్రమే నిర్మించాలని ఎక్కడ జియో కోఆర్డినేట్స్ తో ముగ్గు పోస్తే అక్కడే నిర్మాణం చేయాలని అన్నారు. ఇంటి నిర్మాణం ప్రారంభం కాగానే పంచాయతీ కార్యదర్శులు యంపీడీఓ కు ఇసుక, మట్టి కొరకు లేఖ ఇస్తే తహసీల్దారు నుండి ఉచిత టోకెన్ లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. రవాణా ఖర్చులు లబ్ధి దారులే భరించాలని చెప్పారు. మంజూరు , చెల్లింపు విషయంలో కానీ మధ్యవర్థుల ఎవ్వరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వకూడదని ఎప్పటి కప్పుడు పంచాయతీ కార్యదర్శికి సమాచారం ఇస్తే సంబందిత అధికారుల వచ్చి రికార్డు చేసి వెంటనే బిల్లు చెల్లించడం జరుగుతుందని అన్నారు .ఇందిరమ్మ కమిటీ సభ్యులు కూడా లబ్దిదారులకు సహకరించాలని సంవత్సరం లోపు అందరూ గృహ ప్రవేశం చేయాలని సూచించారు. అనంతరం నాగారం గ్రామంలో 38 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా అందులో 11 ఇండ్లకు ముగ్గు పోసి పనులు ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ శ్రీలత, మాజీ సర్పంచ్ కట్కూరి స్రవంతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్, పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

హసన్ పర్తి, జూన్ 6, ప్రభాతవార్త.

రానున్న వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండే జాగ్రత్తలు వహించాలని ఎఫ్ ఎం ఎం సాంఘిక సేవా సమితి మండల కోఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్ తెలిపాడు. హసన్ పర్తి మండలంలోని వంగపహాడ్ గ్రామంలో శుక్రవారం ఎఫ్ ఎమ్ సాంఘిక సేవ సమితి, వంగపహాడ్ హెల్త్ అసిస్టెంట్ సంపూర్ణ అధ్యక్షతన ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు మానవ , బాల అక్రమ రవాణా నిర్మూలన పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి వంగపహాడ్ హెల్త్ సబ్ సెంటర్ ఎం పి హెచ్ ఎ సంపూర్ణ మాట్లాడుతూ వంగపహాడ్ గ్రామంలో పరిశుభ్రతతో పాటుగా పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచుకొని దోమలు చేరకుండా నీళ్ల మీద ఇంటి లోపల ఉన్న కూలర్లు, ఫ్రిజ్లులో అలాగే డ్రమ్ముల మీద నీళ్లు ఉన్న ప్రదేశాన్ని నీట్ గా ఉంచుకోవాలని చేతులను ఎప్పటికీ శుభ్రం చేసుకోవాలని ప్రస్తుత కాలంలో కోవిడ్ 19 కరోనా వైరస్ మళ్ళీ వ్యాప్తి చెందుతుందని దేశవ్యాప్తంగా వార్తాపత్రికల ద్వారా తెలుసుకుంటున్నాం. కాబట్టి ఇంటి నుంచి బయటకు వెళ్లి వచ్చినప్పుడు చేతులను కాళ్ళను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివరించారు. ఈసంపల్లి సుదర్శన్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా వివిధ రూపాలలో వివిధ మార్గాలలో జరుగుతున్నందున ప్రతి విషయంలో తగు జాగ్రత్తలు పిల్లలకు నేర్పించడం కాకుండా సమాజాన్ని మేల్కొల్పి అక్రమ వలస దారుల వలలో చిక్కు కోకుండా చూసుకోవాలని ఎప్పటికప్పుడు పిల్లల ప్రవర్తన మీద తల్లిదండ్రుల పాత్ర ఎంతో ఉంటుందని తెలియజేశారు. మానవక్రమ రవాణా ఎక్కువగా జరుగుతుందని దీని రూపుమాపి బాల్య వివాహాలు, భ్రూన హత్యలు జరగకుండా ఇతరులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సుధాకర్ ,హెల్త్ అసిస్టెంట్ కోమల గారు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్ జ్యోతి, తదితరులు, మహిళలు, పాల్గొన్నారు.




# ఖాళీ స్థలాలే దోమలకు,పాములకు ఆవాసాలు!!

### ఖాళీ స్థలాలు నిలుస్తున్న వర్షపు నీరు!!

### పేరుకుపోతున్న చెత్తా చెదారం!!

### వెదజల్లుతున్న దుర్గంధం!!

### గ్రామీణ ప్రాంతాలలో సైతం దోమల ఫాగ్, చర్యలు కరువు

( పరకాల ప్రభాత వార్త)

పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని జనవాసాల మధ్య ఉన్న ఖాళీ స్థలాలు వర్షపు నీరు నిలిచి చెత్తా చెదారం పేరుకుపోయి దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయి. ఫలితంగా ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. పిచ్చి మొక్కలు పెరిగి ఇండ్లలోకి విష కీటకాలు, పాములు వస్తున్నాయి. దోమల నివారణపై జిల్లా యంత్రాంగం సమావేశాలు నిర్వహిస్తూ కిందిస్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తున్న ఆచరణలో విఫలమవుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో సైతం దోమల పాగ్, తదితర చర్యలు చేపడితే తాము వ్యాధుల బారిన పడకుండా ఉంటామని ప్రజలు చెబుతున్నారు. ప్రజా ప్రతినిధులకు అనుకూలంగా ఉన్న విధుల్లో రోడ్లు, డ్రయినేజీల పనులు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. కానీ మున్సిపల్ పరిధిలో పలుచోట్ల సమస్యలపై అధికారులు దృష్టి సారించడం లేదని, దీంతో తమ బాధలు ఎవరికి చెప్పాలో తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆవాసాల మధ్యలో వర్షపు నీరు నిలిచి రోజుల తరబడి నీరు అలాగే ఉండడంతో దోమలు, క్రీమీ కీటకాలు వ్యాప్తి చెందుతున్నాయి. వీటి బారిన పడి ఈ విష జ్వరాలు ప్రబలుతున్నాయని స్థానికులు స్థానికులు అంటున్నారు. పాములు సైతం ఇండ్లలోకి వస్తున్నాయని వారు ఆందోళన చెందుతున్నారు. నీళ్ల నిలవడం, పిచ్చి మొక్కలు ఉండడం వాటి పక్కనే ఇండ్లు ఉండడంతో దుర్వాసన వస్తోంది. కష్టపడి సంపాదించిందంతా వైద్య ఖర్చులకు వెచ్చించాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని దోమల బారిన నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.




# డి.ఎడ్ కోర్సు 2025 27 అడ్మిషన్స్ కొరకు ధ్రువ పత్రాల పరిశీలనా ప్రకటన

విద్యా విభాగం హనుమకొండ జూన్ 6 :

డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ సెట్ (డి ఈ ఈ సెట్ 2025) లో ఉతీర్ణత సాదించిన ఉమ్మడి వరంగల్ జిల్లా అభ్యర్ధులకు తెలియజేయునది ఏమనగా డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ 2025 27 మొదటి సంవత్సరం తెలుగు / ఇంగ్లీష్ మరియు ఉర్దూ మీడియంలో అడ్మిషన్ కొరకు వారి ధ్రువపత్రములు పరిశీలన చేసుకొనుటకు గాను జూన్ 9 నుండి నుండి జూన్ 13 వరకు వరకు గల విద్యార్థులందరూ వారివారి ఒరిజినల్ ధ్రువపత్రములు అనగా (ర్యాంక్ కార్డు, హాల్ టికెట్, ఎస్ఎస్సి మెమో, ఇంటర్మీడియట్ మెమో) 4వ నుండి 12 వ తరగతి వరకు స్టడీసర్టిఫికేట్లు మరియు కుల/ ఆదాయ/ టీసీ/ఎన్సిసీ / స్పోర్ట్స్ మరియు పీహెచ్ సీ ధ్రువపత్రము) ల జిరాక్స్ పత్రులతో రాగలరని, ధ్రువపత్రములు పరిశీలన అనంతరం తేది14వ జూన్ నుండి 17వ జూన్ వరకు వెబ్ ఆప్షన్ లు ఇచుకోవొచ్చు అని జిల్లా విద్యా శిక్షణ సంస్థ, వరంగల్, హనుమకొండ, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎండీ అబ్దుల్ హై, తెలిపారు. పూర్తి వివరాల కోసం టీ జి డీ సెట్ వెబ్సైట్. https://deecet.cdse.telangana.gov.in/TSDEECET/TSDEECET!!HomePage.aspx పరిశీలిచండి.

# కేజీబీవీ హసన్పర్తిలో వంట సిబ్బందికి ఒకరోజు శిక్ష

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూన్ 6:

జిల్లాస్థాయిలో కొత్త మెను ప్రకారం నాణ్యమైన ఆహర పదార్థాలను వండి వడ్డించాలని కేజీబీవీ గురుకుల ట్రీస్, యు ఆర్ ఎస్, గర్ల్స్ హాస్టల్ వంట సిబ్బందికి కేజీబీవీ హసన్పర్తి లో ఒకరోజు శిక్షణా కార్యక్రమము జరిగింది. హనుమకొండ జిల్లా ఇన్చార్జి డిఈ వో మధుసుదన్ ముఖ్యఅతిథిగాహాజరై మెనూలో మారిన వంటకాలను నేర్చుకున్న అంశాలను అమలు చేయలని, సరైన పోషకాలతో కూడిన రుచికరమైన ఆహారాన్ని విద్యార్థినులకు అందించాలని సూచించారు. ఇందులో 67 మంది వంట సిబ్బంది హాజరయ్యారరు. ఇంకా ఈ కార్యక్రమంలో జి ఈ సీ ఓ సునీత, స్పెషల్ ఆఫీసర్స్,డి ఆర్ పి సునిత, ఇతర కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

